


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు




ఎకోసిస్టమ్‌కు ఊతమిచ్చే
**ప్రాజెక్టు రావడం సంతోషం**
'క్యారియర్'పై సీఎం చంద్రబాబు ట్వీట్

- వివరాలు 5 లో..

## భారీ పెట్టుబడులకు
# ఎస్ఐపీబీ ఓకే

- విశాఖలో రూ.లక్షకోట్లతో రిలయన్స్ డేటాసెంటర్
- సత్యసాయి జిల్లాలో రూ.51 వేల కోట్లతో పవర్ ప్లాంట్
- కడపలో రూ.12 వేల కోట్లతో అదానీ హైడ్రో ఎనర్జీ పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టు
- తిరుపతిలో రూ.2.5వేల కోట్లతో 'రాయల్ ఎన్‌ఫీల్డ్' పరిశ్రమ
- రూ.2 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం
- సీఎం చంద్రబాబు అధ్యక్షతన 17వ పెట్టుబడుల బోర్డు సమావేశం



రాష్ట్రానికి మరో భారీ పెట్టుబడి వస్తోంది. విశాఖలో రిలయన్స్ సంస్థ రూ.1,08,010 కోట్లతో డేటా సెంటర్ ఏర్పాటుకు ముందుకొచ్చింది. అలాగే సత్యసాయి జిల్లాలో రూ.51 వేల కోట్లతో సోలార్ పవర్ ప్లాంట్‌ను, బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టంను కూడా రిలయన్స్ సంస్థ ఏర్పాటు చేయనుంది. కడపలో రూ.12 వేల కోట్లతో అదానీ హైడ్రో ఎనర్జీ పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టును, తిరుపతిలో రూ.2,500 కోట్లతో రాయల్ ఎన్‌ఫీల్డ్ మోటర్ సైకిల్ తయారీ పరిశ్రమను ఏర్పాటు చేయనుంది. వీటితోపాటు పలు పెట్టుబడులకు బోర్డు ఆమోదం తెలిపింది.

- వివరాలు 2 లో..

## ప్రజావసరాలే
# ప్రభుత్వ ప్రాధాన్యతలు

- కలెక్టర్లకు దిశానిర్దేశం చేయనున్న ముఖ్యమంత్రి
- గురు, శుక్రవారాల్లో 7వ కలెక్టర్ల కాన్ఫరెన్స్
- బెస్ట్ ప్రాక్టిసెస్‌ను ప్రజెంట్ చేయనున్న కలెక్టర్లు, ఎస్పీలు

- వివరాలు 2 లో..

# వేగంగా విత్తన సరఫరా



- పంటలకు ట్రేసబిలిటీ, సర్టిఫికేషన్ ద్వారా అధిక ఆదాయం
- మదనపల్లెలో ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్
- వ్యవసాయ, ఉద్యాన పంటల కొనుగోలుపై సీఎం సమీక్ష

ఈ ఏడాది మే 15నుంచే రైతులకు సాగునీరు అందించనున్న దృష్ట్యా రాష్ట్రంలో వేగంగా విత్తన సరఫరా చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యవసాయ శాఖకు దిశానిర్దేశం చేశారు. విత్తనాల సరఫరా కోసం రూ.200 కోట్లు కేటాయించాలని ఆదేశాలు జారీ చేశారు.

- వివరాలు 3 లో..

## డేటా సెంటర్ల నుంచి.. మాన్యుఫ్యాక్చరింగ్ హబ్స్ వరకు..
# ఎకోసిస్టమే మన లక్ష్యం!

- డేటా సెంటర్ పరికరాల తయారీలో అగ్రగామిగా నిలవాలి
- గ్లోబల్ మాన్యుఫ్యాక్చరింగ్ హబ్‌గా శ్రీసిటీ ఎదగాలి
- క్యారియర్ రాక చంద్రబాబు విజన్‌పై నమ్మకానికి నిదర్శనం
- ఇండియాస్ కూల్ క్యాపిటల్‌గా ఏపీ గుర్తింపు పొందింది
- 2027నాటికి ఏసీల ఉత్పత్తిలో 60 శాతం రాష్ట్రంనుంచే
- 2047నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఏపీ
- ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే ధ్యేయం
- క్యారియర్ ఏసీ పరిశ్రమ శంకుస్థాపనలో మంత్రి లోకేష్

డేటా సెంటర్ల ఏర్పాటు కేవలం ప్రారంభం మాత్రమే.. డేటా సెంటర్ పరికరాల తయారీలో దేశం అగ్రగామిగా నిలవాల్సిన అవసరం ఉందని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం శ్రీసిటీ పారిశ్రామిక పార్క్‌లో క్యారియర్స్ ఎయిర్ కండిషనింగ్ అండ్ రిఫ్రిజిరేషన్ యూనిట్‌కు శంకుస్థాపన చేశారు. క్యారియర్ అనేది కేవలం ఒక కంపెనీ మాత్రమే కాదు..ప్రపంచంలో కూలింగ్ రంగంలో విప్లవాత్మక మార్పును తీసుకువచ్చిన సంస్థ. ఆధునిక ఎయిర్ కండిషనింగ్‌ను ఆవిష్కరించడం నుంచి.. 50 బిలియన్ డాలర్లకు పైగా విలువ కలిగిన గ్లోబల్ శక్తిగా ఎదగడం వరకు క్యారియర్ ఎప్పుడూ ఆవిష్కరణలో ముందువరుసలో నిలిచింది. ఈ రోజు ఆ ఆవిష్కరణ ఏపీకి వస్తోందని వెల్లడించారు. డేటా సెంటర్ల నుంచి మాన్యుఫ్యాక్చరింగ్ హబ్‌గా వరకు ఎకో సిస్టమే మన లక్ష్యమని వెల్లడించారు.




4

# సీవీడ్ ఆదాయంపై ఎకనామిక్ మోడల్



రాష్ట్రంలోని సముద్ర నాచు ఉత్పత్తులు, విలువ జోడింపు తదితర అంశాల్లో మహిళలు ఆదాయాన్ని ఆర్జించేందుకు వీలుగా ఎకనామిక్ మోడల్‌ను సిద్ధం చేయాలని సీఎం చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. సముద్ర తీర ప్రాంతాల్లో సీవీడ్ ఫార్మింగ్‌తో స్వయం సహాయ సంఘాల మహిళలు, మత్స్యకారులకు అదనపు ఆదాయాల కల్పనపై సీఎం సమీక్ష నిర్వహించారు. సీవీడ్ కల్టివేషన్ ద్వారా ఎస్‌హెచ్‌జీ మహిళల ఆదాయ మార్గాలు పెరిగేలా చర్యలు చేపట్టాలని సూచనలు చేశారు.

3

# మహానాడు పనులకు భూమిపూజ

**సమన్వయంతో విజయవంతం చేస్తాం - మంత్రులు ఆనం, పొంగూరు నారాయణ**

జిల్లాలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న పసుపు పండుగ మహానాడు పనులకు బుధవారం కోవూరు నియోజక వర్గం కొడవలూరు మండలం రేగడి చెలిక ఇఫ్కో కిసాన్ సెజ్‌లో భూమిపూజ జరిగింది. మంత్రు ఆనం రామనారాయణరెడ్డి, పొంగూరు నారాయణ, జిల్లా పార్టీ అధ్యక్షుడు బీదా రవిచంద్ర, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

11



## ఆప్కో నుంచి పట్టువస్త్రాల కొనుగోలు

- మాడవీధులు, కూడళ్లకు భక్తాగ్రేసుల పేర్లు
- టీటీడీ విద్యాసంస్థలలో మౌలికవసతులు
- ఖమ్మంలో శ్రీవారి ఆలయ నిర్మాణం
- టీటీడీ సమావేశంలో కీలక నిర్ణయాలు

10

టీటీడీ చైర్మన్ అధ్యక్షతన పాలక మండలి సమావేశం బుధవారం జరిగింది. 82 అంశాలపై చర్చించి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. శ్రీవారి ఆలయ మాడ వీధులు, రహదారులు, కూడళ్లకు 51 మంది భక్తాగ్రేసుల పేర్లు పెట్టాలని నిర్ణయించారు. రూ.44.2 కోట్లతో ఏపీకి చెందిన ఆప్కో, తమిళనాడుకు చెందిన కో ఆప్ టెక్స్ సంస్థల నుంచి పట్టు వస్త్రాలు కొనుగోలు చేయాలని నిర్ణయించారు.

చైతన్యరథం

# భారీ పెట్టుబడులకు ఎస్ఐపీబీ ఓకే

- విశాఖలో రూ.లక్ష కోట్లతో రిలయన్స్ డేటా సెంటర్‌కు గ్రీన్ సిగ్నల్
- సత్యసాయి జిల్లాలో రూ.51వేల కోట్లతో సోలార్ పవర్ ప్లాంట్
- కడపలో రూ.12 వేల కోట్లతో అదానీ హైడ్రో ఎనర్జీ పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టు
- తిరుపతిలో రూ.2.5వేల కోట్లతో 'రాయల్ ఎన్‌ఫీల్డ్' పరిశ్రమ
- రూ.2 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం... 39 వేలమందికి ఉద్యోగాలు
- నిర్దేశిత గడువుకు ముందే అనుమతులతో బ్రాండ్ సృష్టిద్దాం
- సీఎం చంద్రబాబు అధ్యక్షతన 17వ పెట్టుబడుల బోర్డు సమావేశం



అమరావతి (చైతన్య రథం): రాష్ట్రానికి మరో భారీ పెట్టుబడి వస్తోంది. విశాఖలో రిలయన్స్ సంస్థ రూ.1,08,010 కోట్లతో డేటా సెంటర్ ఏర్పాటుకు ముందుకొచ్చింది. అలాగే సత్యసాయి జిల్లాలో రూ.51 వేల కోట్లతో సోలార్ పవర్ ప్లాంట్‌ను, బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టంను కూడా రిలయన్స్ సంస్థ ఏర్పాటు చేయనుంది. కడపలో రూ.12 వేల కోట్లతో అదానీ హైడ్రో ఎనర్జీ పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టును, తిరుపతిలో రూ.2,500 కోట్లతో రాయల్ ఎన్‌ఫీల్డ్ మోటర్ సైకిల్ తయారీ పరిశ్రమను ఏర్పాటు చేయనుంది. వీటితోపాటు పలు పెట్టుబడులకు రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు బుధవారం ఆమోదం తెలిపింది.

## ప్రతీ ఒప్పందం గ్రౌండ్ కావాలి

రాష్ట్రంలో పెట్టుబడులకు సంబంధించి వచ్చిన ప్రతీ ప్రతిపాదనా ఒప్పందంగా మారాలని... కుదుర్చుకున్న ప్రతీ ఒప్పందం పెట్టుబడిగా రూపాంతరం చెందాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఒక పెట్టుబడి, పరిశ్రమ రాష్ట్రానికి వచ్చే విషయంలో అనుమతుల నుంచి శంకుస్థాపన, ప్రారంభోత్సవం వరకు నిర్దేశిత గడువులోగా జరిగేలా చూడాలన్నారు. ఒప్పందం చేసుకున్న కంపెనీల శంకుస్థాపన నుంచి ఉత్పత్తి వరకూ నిర్దుష్టమైన కాలపరిమితిలో జరిగేలా చూడాలని సీఎం దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వపరంగా ఇవ్వాల్సిన అనుమతుల విషయంలో ఒక్క రోజు కూడా జాప్యం జరగకూడదని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. అనుమతుల జారీ విషయంలో ఏపీ బ్రాండ్ సృష్టించాలని సూచించారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో పెట్టుబడులను ఆకర్షించాలంటే ఇతరులకంటే మనం ఎలా భిన్నమో ఏపీలో అనుమతులు ఎంత సులభతరమన్నది చాటి చెప్పాలని స్పష్టం చేశారు. ఏపీలో ప్రాజెక్టులు రావాలన్న తపన ఉన్న అధికారులను అనుమతులు ఇచ్చే స్థానాల్లో నియమించాలని సూచించారు.

## వన్ ఫ్యామిలీ- వన్ ఎంట్రప్రెన్యూర్‌లో ఎంఎస్ఎంఈలు కీలకం

సచివాలయంలో జరిగిన 17వ ఎస్ఐపిబి సమావేశంలో 25 ప్రాజెక్టులకు చెందిన రూ.2,01,023 కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపారు. ఈ ప్రాజెక్టుల ద్వారా 39,067 మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ... "పెట్టుబడుల విషయంలో భారీ పరిశ్రమలకు ఎంత ప్రాధాన్యం ఇస్తున్నామో... ఎంఎస్ఎంఈలకు అంతే ప్రాధాన్యమివ్వాలి. వన్ ఫ్యామిలీ, వన్ ఎంట్రప్రెన్యుర్ విషయంలో ఎంఎస్ఎంఈలు కీలక పాత్ర పోషిస్తాయి. అన్ని పారిశ్రామిక ప్రాంతాలకు గ్యాస్ పైప్‌లైన్ అందుబాటులో ఉండేలా మౌలిక సదుపాయాలు కల్పించాలి. ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో రాష్ట్రంలో అపార అవకాశాలున్నాయి. వాటిని సద్వినియోగం చేసుకుని పెట్టుబడులు గ్రౌండ్ అయ్యేలా చూడాలి. మన రాష్ట్రంలో ఉద్యాన, వాణిజ్య పంట ఉత్పత్తులకు విలువ జోడింపు జరగాలి. ఆయిల్ పాం, మామిడి, కొబ్బరి, కోకో సహా పలు పంటలకు వ్యాల్యూ అడిషన్ ఇస్తే రైతులకు ఎంతో మంచి జరుగుతుంది" అని సీఎం చంద్రబాబు అన్నారు. సమావేశంలో సీఎస్ సాయిప్రసాద్, మంత్రులు టీజీ భరత్, అచ్చెన్నాయుడు, సుభాష్, వివిధ శాఖల అధికారులు, వర్చువల్‌గా మంత్రి పయ్యావుల కేశవ్ పాల్గొన్నారు.

## 17వ ఎస్ఐపీబీలో ఆమోదం పొందిన ప్రతిపాదనలు

*ఇంధన రంగం:*

1. రిలయన్స్ ఇండస్ట్రీస్ -శ్రీసత్యసాయి జిల్లాలో సోలార్ పవర్ ప్రాజెక్టు. రూ.51,300 కోట్ల పెట్టుబడులు, 20 వేలమందికి ఉద్యోగాలు
2. క్లీన్ రెన్యూవబుల్ ఎనర్జీ హైబ్రీడ్ త్రీ లిమిటెడ్. నంద్యాలలో రూ.155 కోట్ల పెట్టుబడులు. 40మందికి ఉద్యోగాలు
3. క్లీన్ ఎనర్జీ హైబ్రీడ్ ట్వెల్వ్ లిమిటెడ్. అనంతపురం జిల్లాలో రూ.779 కోట్ల పెట్టుబడులు. 125 మందికి ఉద్యోగాలు.
4. క్లీన్ ఎనర్జీ హైబ్రీడ్ థర్టీన్ లిమిటెడ్. అనంతపురం జిల్లాలో రూ.779 కోట్ల పెట్టుబడులు. 125మందికి ఉద్యోగాలు.
5. అదాని హైడ్రో ఎనర్జీ ఎలెవెన్. కడప జిల్లాలో పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్ట్. రూ.12,297 కోట్ల పెట్టుబడులు. 3375 మందికి ఉద్యోగాలు
6. యమాన్కో ఇండియా ప్రైవేట్ లిమిటెడ్. తిరుపతి జిల్లాలో గ్రీన్ హైడ్రోజన్. రూ.9398 కోట్ల పెట్టుబడులు, 5820 మందికి ఉద్యోగాలు
7. అమృత శ్రీ బయో సీఎన్జీ లిమిటెడ్, విజయనగరం. రూ.89 కోట్ల పెట్టుబడులు, 402మందికి ఉద్యోగాలు
8. బాలాజీ బయోఎనర్జీ ఆర్గానిక్స్, నెల్లూరుజిల్లా రూ.59కోట్ల పెట్టుబడులు, 335మందికి ఉద్యోగాలు
9. హెచ్ పీసీఎల్ రెన్యూబుల్ గ్రీన్ ఎనర్జీ.. ఏలూరుజిల్లా రూ.100 కోట్ల పెట్టుబడులు.. 150మందికి ఉద్యోగాలు
10. ఎనర్జియా బయో ఫ్యూయల్స్.. తిరుపతి జిల్లాలో సీబీజీ ప్లాంట్.. రూ.59 కోట్ల పెట్టుబడులు.. 335మందికి ఉద్యోగాలు
11. విభా బయో ఫ్యూయల్స్.. తూర్పుగోదావరి జిల్లాలో రూ.67 కోట్ల పెట్టుబడులు.. 110మందికి ఉద్యోగాలు
12. ఐఓసీ జీపీఎస్ రెన్యూవబుల్స్.. ఎన్టీఆర్ జిల్లాలో సీబీజీ ప్లాంట్.. రూ.120 కోట్లు పెట్టుబడులు.. 200 మందికి ఉద్యోగాలు.
13. డెల్టా బయోగ్యాస్.. పలనాడుజిల్లాలో రూ.100 కోట్లు పెట్టుబడులు.. 750 మందికి ఉద్యోగాలు

*ఐటీ:*

14. రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్.. విశాఖలో డేటాసెంటర్ ఏర్పాటు.. రూ.1,08,010 కోట్ల పెట్టుబడి.. 1000 మందికి ఉద్యోగాలు
15. క్యారియర్ ఎయిర్ కండిషనింగ్.. తిరుపతి జిల్లాలో బల్క్ చిల్లర్స్ తయారీ.. రూ.863 కోట్ల పెట్టుబడులు.. 721మందికి ఉద్యోగాలు.
16. ఎన్ఎస్టీఎల్ డీఆర్డీఓ, అమరావతి క్వాంటం వ్యాలీ రూ.22.5 కోట్ల పెట్టుబడి, 20మందికి ఉద్యోగాలు

*ఫుడ్ ప్రాసెసింగ్:*

17. స్నేహా ఫార్మ్స్ లిమిటెడ్.. అనంతపురం, అన్నమయ్య జిల్లాలు.. రూ,277.94 కోట్ల పెట్టుబడులు.. 435 మందికి ఉద్యోగాలు

*పరిశ్రమలు:*

18. గ్రైడోన్ ఎనర్జీ లిమిటెడ్.. కర్నూలు జిల్లాలో రూ.3149 కోట్ల పెట్టుబడులు.. 320ఉద్యోగాలు
19. అపోలో టైర్స్. తిరుపతి జిల్లా శ్రీసిటీ.. రూ,6100 కోట్లు పెట్టుబడులు.. 1000మందికి ఉద్యోగాలు
20. ఇంటర్నేషనల్ ఫ్లేవర్స్, ఫ్రాగ్రెన్సెస్ ఇఫ్కో సెజ్ నెల్లూరు.. రూ.3153 కోట్ల పెట్టుబడులు.. 172మందికి ఉద్యోగాలు
21. రాయల్ ఎన్‌ఫీల్డ్, తిరుపతిజిల్లా.. రూ.2508 కోట్ల పెట్టుబడులు.. 3 వేలమందికి ఉద్యోగాలు.
22. చెట్టినాడ్ సిమెంట్స్, పలనాడు జిల్లా.. రూ.1340 కోట్లు పెట్టుబడులు.. 360మందికి ఉద్యోగాలు
23. ఏఏకె సౌత్ ఈస్ట్ ఇండియా కాకినాడ జిల్లా.. రూ.171.52 కోట్ల పెట్టుబడులు.. 102మందికి ఉద్యోగాలు
24. ఐటీసీ లిమిటెడ్, గుంటూరు జిల్లా.. రూ.51.65 కోట్ల పెట్టుబడులు.. 50మందికి ఉద్యోగాలు
25. హ్యాంగ్యో ఐస్ క్రీమ్స్, తిరుపతి జిల్లా.. రూ.74.49 కోట్ల పెట్టుబడులు.. 110మందికి ఉద్యోగాలు.

# ప్రజావసరాలే ప్రభుత్వ ప్రాధాన్యతలు

- కలెక్టర్లకు దిశానిర్దేశం చేయనున్న ముఖ్యమంత్రి
- గురు, శుక్రవారాల్లో 7వ కలెక్టర్ల కాన్ఫరెన్స్
- బెస్ట్ ప్రాక్టిసెస్‌ను ప్రజెంట్ చేయనున్న కలెక్టర్లు, ఎస్పీలు
- అభివృద్ధి-సంక్షేమం-గ్రోత్ ఇండికేటర్లపై సమీక్షించనున్న సీఎం

అమరావతి (చైతన్య రథం): ప్రజావసరాలే ప్రభుత్వ ప్రాధాన్యతలనే దిశగా ప్రజా ప్రభుత్వం పని చేస్తోంది. దీన్ని పక్కాగా అమలు చేయడానికి జిల్లా కలెక్టర్లతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎప్పటికప్పుడు సమావేశమవుతున్నారు. క్రమం తప్పకుండా కలెక్టర్ల కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నారు. దీంట్లో భాగంగా సీఎం చంద్రబాబు అధ్యక్షతన గురు, శుక్రవారాల్లో 7వ కలెక్టర్ల కాన్ఫరెన్స్ సమావేశం జరగనుంది. రెండు రోజులపాటు జరగనున్న సమావేశాల్లో జిల్లా కలెక్టర్లతోపాటు... వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరుకానున్నారు. ఇటీవల కాలంలో ప్రజా ప్రతినిధులతో ముఖ్యమంత్రి చంద్రబాబు జిల్లాల వారీగా సమీక్షా సమావేశాలు నిర్వహించిన క్రమంలో జరుగుతున్న 7వ కలెక్టర్ల కాన్ఫరెన్స్ ప్రాధాన్యత సంతరించుకుంది. పరిపాలనలో ప్రభుత్వ సమర్థతను మరింత మెరుగుపరిచేలా దిశానిర్దేశం చేయడం... అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు పురోగతిని సమీక్షించడమే లక్ష్యంగా రెండు రోజుల కలెక్టర్ల కాన్ఫరెన్సును సీఎం చంద్రబాబు నిర్వహించనున్నారు. ఈ రెండు రోజుల సమావేశాల్లో భాగంగా తొలిరోజున స్వర్ణాంధ్ర పది సూత్రాలు, జిల్లాలవారీగా జీఎస్‌డీపీ గ్రోత్, కేంద్ర ప్రాయోజిత పథకాలు, ఫిర్యాదుల పరిష్కారం, పెట్టుబడులు పెట్టిన కంపెనీల గ్రౌండింగ్, ఫైళ్ల క్లియరెన్స్, ఆర్టీజీఎస్‌వంటి అంశాలపై సమీక్షించనున్నారు. ఇక పలువురు కలెక్టర్లు తమ తమ జిల్లాల్లో వివిధ అంశాల్లో అవలంభిస్తున్న బెస్ట్ ప్రాక్టీసెస్‌ను... కలెక్టర్ల సదస్సులో ప్రజెంట్ చేస్తున్నారు. ఇలా ప్రజెంట్ చేసిన వాటిల్లో బాగున్నవి... రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలని సీఎం ఆదేశిస్తున్నారు. ఈ క్రమంలో 7వ కలెక్టర్ల కాన్ఫరెన్స్ సమావేశంలో నాలుగు జిల్లాలకు చెందిన కలెక్టర్లు... తాము ఆచరించిన బెస్ట్ ప్రాక్టీసెస్‌ను తొలి రోజు ప్రజెంట్ చేయనున్నారు. అలాగే 5, 6 జిల్లా కలెక్టర్ల సమావేశంలో ప్రజెంట్ చేసిన బెస్ట్ ప్రాక్టీసెస్ అమలు ఏమేరకు వచ్చిందనే అంశంపైనా సీఎం సమీక్షించనున్నారు. ఇక రెండో రోజు సమీక్షా సమావేశంలో సంజీవని, సమ్మర్ యాక్షన్ ప్లాన్, సూపర్ సిక్స్, సంక్షేమం, రెవెన్యూ, ఆదాయార్జన శాఖలు, విద్య, నైపుణ్యాభివృద్ధి, శాంతి భద్రతలపై ముఖ్యమంత్రి సమీక్ష చేస్తారు. రెండవ రోజు భోజన విరామం అనంతరం జిల్లా ఎస్పీలు సమావేశంలో పాల్గొంటారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 06.30 గంటల వరకూ రెండు రోజులపాటు కలెక్టర్ల సమావేశం జరగనుంది.

చైతన్యరథం

# వేగంగా విత్తన సరఫరా



- పంటలకు ట్రేసబిలిటీ, సర్టిఫికేషన్ ద్వారా అధిక ఆదాయం
- మదనపల్లెలో ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్
- వ్యవసాయ, ఉద్యాన పంటల కొనుగోలుపై సీఎం సమీక్ష

అమరావతి (చైతన్య రథం): ఈ ఏడాది మే 15నుంచే రైతులకు సాగునీరు అందించనున్న దృష్ట్యా రాష్ట్రంలో వేగంగా విత్తన సరఫరా చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యవసాయ శాఖకు దిశానిర్దేశం చేశారు. విత్తనాల సరఫరా కోసం రూ.200 కోట్లు కేటాయించాలని ఆదేశాలు జారీ చేశారు. సచివాలయంలో బుధవారం రాష్ట్రంలో ధాన్యం, అరటి, పొగాకు, ఆయిల్‌పామ్ తదితర పంటల కొనుగోలుపై సీఎం వ్యవసాయ, ఉద్యాన శాఖలతో సమీక్ష నిర్వహించారు. సమీక్షకు మంత్రి కె.అచ్చెన్నాయుడు, వ్యవసాయ, ఉద్యాన శాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు. మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా రైతులు పండించే పంటలకు ధరలు దక్కేలా చూడాలని సీఎం స్పష్టం చేశారు. ట్రేసబిలిటీ, సర్టిఫికేషన్ ద్వారా పంటలకు మెరుగైన ధర లభించే అవకాశం ఉంటుందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. రైతుకు లాభసాటిగా ఉండేలా నాణ్యమైన పంట దిగుబడులు వచ్చేందుకు కృషి చేయాలని సూచించారు. మరిన్ని పంటలను ప్రకృతి సేద్యం విధానంలో వివిధ పంటలను సాగు చేస్తే రైతులకు మరింత ప్రయోజనం కలుగుతుందన్నారు. సేంద్రీయ సాగుకు కంపోస్టు ఎరువును సరఫరా చేసేలా చూడాలన్నారు. ఈ ఏడాది 42.06 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న పంట ఉత్పత్తి వస్తుందని అధికారులు వివరించారు. మొక్క జొన్న సహా ఇతర పంటల ద్వారా ఇథనాల్ తయారీకి ఉన్న అవకాశాలను అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి సూచనలు చేశారు. మామిడిని ప్రాసెసింగ్ యూనిట్లు కొనుగోలు చేసేలా చూడాలన్నారు. అరటి, ఆయిల్ పామ్, మిర్చి, కోకోలాంటి పంటలకు సంబంధించి ధరల సమస్య లేదని, రైతులకు మంచి ధర లభిస్తోందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. సీజన్‌కంటే ముందే రాష్ట్రంలోని నీటి వనరుల్లో ఫిష్ సీడ్‌ను సరఫరా చేయాలని స్పష్టం చేశారు. వచ్చే పంట సీజన్‌కు 7.5 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని అధికారులు తెలిపారు. నాఫెడ్ నుంచి మినుములు ఇతర వాణిజ్య పంటల్ని కొనుగోలు చేస్తున్నామని మంత్రి అచ్చెన్నాయుడు ముఖ్యమంత్రికి వివరించారు. పీఎండీఎస్ పథకం ద్వారా తక్కువ యూరియా వినియోగానికి ఇచ్చే ప్రోత్సాహకంపై కేంద్రంతో మాట్లాడాలని సీఎం వారికి సూచించారు. మదనపల్లెలో ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ ఏర్పాటు కానుందని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

# సీవీడ్ ఆదాయంపై ఎకనామిక్ మోడల్



- తీరప్రాంతాల్లో సముద్ర నాచు పెంపకంపై అవకాశాలు
- న్యూట్రాసిటికల్ ఉత్పత్తుల తయారీలో సీవీడ్ కీలక ముడిసరుకు
- ఎస్‌హెచ్‌జీల సీవీడ్ ఫార్మింగ్‌పై ముఖ్యమంత్రి సమీక్ష

అమరావతి (చైతన్య రథం): రాష్ట్రంలోని సముద్ర నాచు ఉత్పత్తులు, విలువ జోడింపు తదితర అంశాల్లో మహిళలు ఆదాయాన్ని ఆర్జించేందుకు వీలుగా ఎకనామిక్ మోడల్‌ను సిద్ధం చేయాలని సీఎం చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. సముద్ర తీర ప్రాంతాల్లో సీవీడ్ ఫార్మింగ్‌తో స్వయం సహాయ సంఘాల మహిళలు, మత్స్యకారులకు అదనపు ఆదాయాల కల్పనపై సీఎం సమీక్ష నిర్వహించారు. సీవీడ్ కల్టివేషన్ ద్వారా ఎస్‌హెచ్‌జీ మహిళల ఆదాయ మార్గాలు పెరిగేలా చర్యలు చేపట్టాలని సీఎం సూచనలు చేశారు. ఏపీలోని సముద్ర తీరప్రాంతాల్లో సీవీడ్ కల్టివేషన్‌కు విస్తృతమైన అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు సెంట్రల్ సాల్ట్ మెరైన్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్, నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఓషన్ టెక్నాలజీ, సెంట్రల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ బ్రాకిష్ వాటర్ ఆక్వాకల్చర్, సెంట్రల్ మెరైన్ ఫిషరీస్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ తదితర సంస్థల ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి వర్చువల్‌గా మాట్లాడారు. అమృతా విశ్వ విద్యాపీఠంతో కలిసి మహిళలకు సీవీడ్ కల్చర్ సాగుకు సంబంధించిన అంశాలపై నివేదిక ఇవ్వాలని ముఖ్యమంత్రి సూచించారు. సీవీడ్ ద్వారా వచ్చే ఆదాయంపై ఓ ఎకనామిక్ మోడల్‌ను సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని సుదీర్ఘమైన తీరప్రాంతంలో సముద్ర నాచు సాగు ద్వారా మహిళలకు ఉపాధి కల్పించేలా వాణిజ్యస్థాయిలో ఉత్పత్తి వచ్చేలా ప్రణాళికలు చేయాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. సీవీడ్ ద్వారా వివిధ ఉత్పత్తులు తయారు చేసేందుకు విలువ జోడించేలా చర్యలు తీసుకోవాలన్నారు. వాణిజ్యస్థాయిలో ఉత్పత్తి కోసం జాతీయ, అంతర్జాతీయ సంస్థలను కూడా సంప్రదించాలన్నారు. మెరైన్ ఉత్పత్తిగా సంపద సృష్టికి సీవీడ్ ఓ కీలకమైన ప్రత్యామ్నాయం అవుతుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఫార్మా సహా, న్యూట్రాసిటికల్ ఉత్పత్తుల్లో ప్రధానమైన ముడిసరుకుగా ఈ సీవీడ్ అంతర్జాతీయ మార్కెట్‌ను అందుకోవాలని సీఎం ఆకాంక్షించారు.

## అతుకులు లేని జాతీయజెండా

# తయారుచేసిన చేనేత కళాకారుడు

### రామలింగ సత్యనారాయణను అభినందించిన మంత్రి లోకేష్



అమరావతి (చైతన్య రథం): అశోక చక్రం సహా ఎటువంటి అతుకులులేని జాతీయ జెండాను 8ఇంటూ12 సైజులో తయారుచేసి పలు అంతర్జాతీయ రికార్డులు సాధించిన పశ్చిమ గోదావరి జిల్లా ఆచంట వేమవరం గ్రామానికి చెందిన చేనేత కళాకారుడు రుద్రాక్షల రామలింగ సత్యనారాయణ.. రాష్ట్ర విద్య, ఐటి మంత్రి లోకేష్‌ను ఉండవల్లి నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్, ఇంటర్నేషనల్ టాలెండ్ అవార్డు, భారత్ టాలెంట్స్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం సాధించిన రామలింగ సత్యనారాయణ... తొలుత రాష్ట్ర ప్రభుత్వం ఎగురవేసే 6ఇంటూ12 జెండాను, తర్వాత ఎర్రకోటపై ఎగురవేసే 8ఇంటూ12 జాతీయ జెండాలను తయారుచేశారు. జాతీయ పతాక రూపశిల్పి పింగళి వెంకయ్య స్ఫూర్తితో తాను తయారు చేసిన జాతీయజెండా ఒక్కసారైనా ఎర్రకోటపై ఎగరాలి, భారతదేశంలోనే అత్యంత అరుదైన ఏకవస్త్ర చేనేత జాతీయ జెండాగా మన ఆంధ్రప్రదేశ్‌కి గుర్తింపు రావాలన్నదే తన ఆకాంక్షగా రామలింగ సత్యనారాయణ చెప్పారు. ఇది ప్రపంచంలోనే అత్యంత అరుదైన చేనేత జాతీయ జెండా (8ఇంటూ12). ఏకరీతిగా అశోక్ చక్రంలో దారాల అల్లిక చాలా కష్టమైనది. చిన్న పొరపాటు వచ్చినా మరలా మొదటి నుంచీ అల్లిక ప్రారంభించాలి. అందుకనే ఎక్కువ సమయం (సుమారు 6 నెలలు) తీసుకుంటుంది. అన్నీ సజావుగా సాగితే తొందరగా పూర్తి అవుతుందని అన్నారు. జాతీయ జెండాలోని అశోకచక్రం నేతలో రావాలంటే 1200 గళ్లు గ్రాఫ్ అవసరం. ఒక్క గడి తేడా లేకుండా, మూడు రంగుల దారాలు ఒకదానికి మరొకటి కలవకుండా లింక్ వేసుకుని నేయాల్సి ఉందని తెలిపారు. తన మనసుకు దగ్గరైన చేనేతతో అతుకులులేని జాతీయ జెండా తయారుచేసిన రామలింగ సత్యనారాయణ కృషిని మంత్రి లోకేష్ అభినందించారు.





## డేటా సెంటర్లనుంచి.. మాన్యుఫ్యాక్చరింగ్ హబ్స్ వరకు..

# ఎకోసిస్టమే మన లక్ష్యం!

- డేటా సెంటర్ పరికరాల తయారీలో దేశం అగ్రగామిగా నిలవాలి
- గ్లోబల్ మాన్యుఫ్యాక్చరింగ్ హబ్‌గా శ్రీసిటీ
- క్యారియర్ రాక ఏపీ, చంద్రబాబు విజన్‌పట్ల నమ్మకానికి నిదర్శనం
- ఇండియాస్ కూల్ క్యాపిటల్‌గా ఏపీ గుర్తింపు పొందింది
- 2027నాటికి ఏసీల ఉత్పత్తిలో 60శాతం రాష్ట్రంనుంచే
- 2047నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఏపీ
- ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే ధ్యేయం
- శ్రీసిటీలో క్యారియర్ ఏసీ పరిశ్రమ శంకుస్థాపనలో మంత్రి లోకేష్




శ్రీసిటీ (చైతన్య రథం): డేటా సెంటర్ల ఏర్పాటు కేవలం ప్రారంభం మాత్రమేనని.. డేటా సెంటర్ పరికరాల తయారీలో దేశం అగ్రగామిగా నిలవాల్సిన అవసరం ఉందని విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం శ్రీసిటీ పారిశ్రామిక పార్క్‌లో క్యారియర్స్ ఎయిర్ కండిషనింగ్ అండ్ రిఫ్రిజిరేషన్ యూనిట్‌కు శంకస్థాపన అనంతరం మంత్రి మాట్లాడారు. "దేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న శ్రీసిటీ పారిశ్రామిక వాడలో మరో దిగ్గజ సంస్థ శంకుస్థాపన సందర్భంగా మీ ముందుకు రావడం గౌరవంగా ఉంది. ఈరోజ మనం కేవలం ఒక ప్రాజెక్ట్‌ను ప్రారంభించడమే కాదు.. భారతదేశ డిజిటల్, ఏఐ అభివృద్ధిని ఆవిష్కరిస్తున్నాం. ముందుగా క్యారియర్ గ్లోబల్ సంస్థ నాయకత్వానికి, ఛైర్మన్, సీఈవో డేవిడ్ ఎల్ గిట్లిన్‌కు హృదయపూర్వక స్వాగతం తెలియజేస్తున్నా. క్యారియర్ అనేది కేవలం ఒక కంపెనీ మాత్రమే కాదు... ప్రపంచంలో కూలింగ్ రంగంలో విప్లవాత్మక మార్పును తీసుకువచ్చిన సంస్థ. ఆధునిక ఎయిర్ కండిషనింగ్‌ను ఆవిష్కరించడంనుంచి.. 50 బిలియన్ డాలర్లకు పైగా విలువ కలిగిన గ్లోబల్ శక్తిగా ఎదగడం వరకు క్యారియర్ ఎప్పుడూ ఆవిష్కరణలో ముందువరుసలో నిలిచింది. ఈ రోజు ఆ ఆవిష్కరణ ఏపీకి వస్తోంది" అని మంత్రి లోకేష్ వెల్లడించారు.

### గ్లోబల్ మాన్యుఫ్యాక్చరింగ్ హబ్‌గా శ్రీసిటీ

"క్యారియర్ సంస్థ ఏపీలో రూ.వెయ్యి కోట్ల పెట్టుబడి పెట్టడంతో పాటు 3వేల ఉద్యోగాలను కల్పించనుంది. క్యారియర్ రావడం రాష్ట్రంపట్ల, మన ఎకోసిస్టమ్, మన ముఖ్యమంత్రి విజన్‌పట్ల ఉన్న నమ్మకానికి నిదర్శనం. శ్రీసిటీ కేవలం ఇండస్ట్రియల్ పార్క్ మాత్రమే కాదు.. ఇదో గ్లోబల్ మానుఫ్యాక్చరింగ్ హబ్. 8,500 ఎకరాల్లో విస్తరించి ఉంది. 31 దేశాలనుంచి 250కి పైగా కంపెనీలు శ్రీసిటీలో ఉన్నాయి. ఇక్కడినుంచి 6 బిలియన్ డాలర్లకు పైగా ఎగుమతులు జరుగుతున్నాయి. 70వేల మందికిపైగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పొందారు. వీరిలో సగంమంది మహిళలున్నారు. ఆటోమొబైల్స్ నుంచి ఎలక్ట్రానిక్స్ వరకు.. ఫుడ్ ప్రాసెసింగ్ నుంచి ప్రిసిషన్ ఇంజనీరింగ్ వరకు శ్రీసిటీ మేక్ ఇన్ ఇండియా, మేడ్ ఇన్ ఆంధ్రప్రదేశ్‌కు ఉత్తమ నమూనాగా నిలుస్తోంది. ఈరోజు మరో గొప్ప ఘనతను తన ఖాతాలో వేసుకుంది" అని లోకేష్ ప్రకటించారు.

### ఇండియాస్ కూల్ క్యాపిటల్‌గా ఏపీకి గుర్తింపు

"ఇండియాస్ కూల్ క్యాపిటల్‌గా ఏపీ ఇప్పటికే ప్రత్యేక గుర్తింపు సంపాదించింది. 9 ప్రముఖ ఏసీ తయారీ సంస్థలు, 30కి పైగా కాంపోనెంట్, సరఫరా భాగస్వాములు, రూ.12వేల కోట్ల పెట్టుబడులు, వేగం గా విస్తరిస్తున్న హెచ్‌వీ ఏసీ ఎకోసిస్టమ్.. 2027 నాటికి భారతదేశంలో ఏసీ ఉత్పత్తిలో 60శాతం ఏపీ నుంచే వస్తుంది. 2028 నాటికి ఇది 80శాతానికి చేరుతుంది. ఇది కేవలం వృద్ధి మాత్రమే కాదు.. గ్లోబల్ పోటీ సామర్థ్యం. మనందరం కలిస్తే ఇది వందశాతానికి చేరుతుంది" అని ఆనందంగా ప్రకటించారు.

### డేటా సెంటర్ పరికరాల తయారీలో దేశం అగ్రగామిగా నిలవాలి

"డేటా సెంటర్ల నిర్మాణం, పవర్ ఏఐలో ప్రపంచవ్యాప్తంగా పెద్ద పోటీనడుస్తోంది. ఆంధ్రప్రదేశ్ ఇప్పటికే ఈ రంగంలో ముందంజలో ఉంది. మనం కేవలం డేటా సెంటర్లకు ఆతిథ్యం ఇవ్వడం మాత్రమే కాకుండా.. వాటిని నడిపించే వ్యవస్థలను కూడా నిర్మించడమే మన లక్ష్యం. డేటా సెంటర్లు కేవలం ప్రారంభం మాత్రమే. పూర్తి ఎకోసిస్టమ్ నిర్మించడమే లక్ష్యం. ప్రతి డేటా సెంటర్‌కు అడ్వాన్స్‌డ్ కూలింగ్ సిస్టమ్స్, హైఎఫీషియన్సీ చిల్లర్స్, పవర్ ఎలక్ట్రానిక్స్, కంట్రోల్ సిస్టమ్స్, ప్రిసిషన్ మానుఫ్యాక్చరింగ్ అవసరం. ఇవి లేకుండా డిజిటల్ ఆర్థిక వ్యవస్థ పనిచేయదు. ప్రపంచవ్యాప్తంగా డేటా సెంటర్లు పెరుగుతున్నకొద్దీ.. ఈ భాగాల కొరత కూడా పెరుగుతోంది. ఏపీ, దేశానికి నిజమైన విలువను సృష్టించే అవకాశం ఇక్కడే ఉంది. మనం ఈ డేటా సెంటర్ల కాంపోనెంట్స్ తయారీలో కీలక సరఫరా దారులుగా మారితే.. అది భారతదేశానికి గొప్ప వ్యూహాత్మక ప్రయోజనంగా మారుతుంది. ఎకోసిస్టమ్‌లో భాగంగా క్యారియర్ ఏపీని,శ్రీసిటీని ఎంచుకుంది. ఫార్మారంగంలో దేశం ఏవిధంగా అగ్రగామిగా మారిందో.. అదేవిధంగా డేటా సెంటర్ పరికరాల తయారీలో కూడా దేశం ప్రపంచ నాయకత్వాన్ని సాధించగలదు. డేటా సెంటర్ కంపోనెంట్ తయారీ.. భారతదేశ తదుపరి ఫార్మా రంగం కావచ్చు" అని వెల్లడించారు.

### ఎకోసిస్టమ్ నిర్మాణమే లక్ష్యం

"ఈరోజు క్యారియర్ ఏసీ పరిశ్రమకు శంకస్థాపన ఎంతో ముఖ్యమైంది. క్యారియర్ కేవలం ప్లాంట్‌ను ఏర్పాటు చేయడమే కాదు.. మా దీర్ఘకాలిక లక్ష్యానికి కీలకమైన పునాదిగా నిలుస్తుంది. ఈ ప్లాంట్ ద్వారా భారతదేశ హెచ్ వీఏసీ తయారీ బలపడుతుంది. దిగుమతులపై ఆధారపడటం తగ్గుతుంది. బలమైన లోకల్ సప్లై చైన్ ఏర్పడుతుంది. నెక్స్ట్ జనరేషన్ డేటా ఇన్ ఫ్రాస్ట్రక్చర్‌కు బలం చేకూరుతుంది. ఈవిధంగా ఎకో సిస్టమ్ నిర్మిస్తాం. విశాఖలో ఏఐ డేటా సెంటర్ల నుంచి.. రాష్ట్రవ్యాప్తంగా తయారీ కేంద్రాల వరకు భారతదేశ తొలి పూర్తిస్థాయి ఎకోసిస్టమ్ నిర్మించడమే మా లక్ష్యం. ఈ ఎకో సిస్టమ్‌లో డేటా సెంటర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, రెన్యూవబుల్ ఎనర్జీ, కూలింగ్, థర్మల్ మేనేజ్‌మెంట్, కాంపోనెంట్ మానుఫ్యాక్చరింగ్, స్కిల్డ్ వర్క్ ఫోర్స్ ఉంటాయి" అని మంత్రి లోకేష్ వెల్లడించారు.

### 2047నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యం

"ఉమ్మడి ఏపీలో చంద్రబాబు 2020 విజన్‌ను అందరూ విమర్శించారు. ఆయనను సరిగా అర్థం చేసుకోలేదు. చంద్రబాబు దార్శనిక నేత. 2047 నాటికి ఏపీని 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యం. దీనిని కచ్చితంగా సాధిస్తాం. భవిష్యత్‌లో కూలింగ్ ముఖ్యపాత్ర పోషిస్తుంది. అందరూ ఏపీనే ఎందుకు ఎంచుకుంటున్నారని అడుగుతున్నారు. ఇందుకు మూడు కారణాలున్నాయి. అద్భుతమైన ట్రాక్ రికార్డ్, అనుభవమున్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఏపీకి ఉన్నారు. కసితో పనిచేసే టీమ్ ఉంది. శాసనసభ్యుల్లో 50శాతం మంది కొత్తగా ఎన్నికైన వారు ఉన్నారు. 25మంది మంత్రుల్లో 17మంది కొత్తవారు. నేను సీనియర్ మంత్రిని. రెండో పర్యాయం మంత్రిగా పనిచేస్తున్నాను. చంద్రబాబు విజన్ సాధనకు మేమంతా కసితో పనిచేస్తున్నాం. రెండో కారణం స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్. అందరం కలిసి చరిత్ర సృష్టించేందుకు సిద్ధంగా ఉన్నాం. ఒక్క జూమ్ కాల్‌తోనే ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ ఏపీకి వచ్చింది. స్పీడ్ అనేది చాలా ముఖ్యం. మూడో కారణం ఏపీలో డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్ ఉంది. ఏపీలో నమో అంటే ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నాయుడి కలయిక. ఇద్దరూ 75 ఏళ్ల యువకులు. వారిలో 25 ఏళ్ల యువకులు ముగ్గురున్నారు. భూకేటాయింపుల నుంచి అనుమతుల వరకు మేం మీతో కలిసి ఉంటాం. ఒక్కసారి మాతో చేతులు కలిపిన తర్వాత అది మీ ప్రాజెక్ట్ కాదు.. మన ప్రాజెక్ట్. ఏం అవసరం వచ్చినా వాట్సాప్ మెసేజ్ దూరంలో అందుబాటులో ఉంటాం" అని పారిశ్రామికవేత్తలకు హామీ ఇచ్చారు.

### ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే ధ్యేయం

"ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పెట్టుకున్నాం. పెట్టుబడులు కేవలం డబ్బు కోసం మాత్రమే కాదు. మన యువతకు నైపుణ్యం, ఉపాధి కల్పన కోసం నైపుణ్యం పోర్టల్‌ను తీసుకువస్తున్నాం. దీనిద్వారా యువతకు పరిశ్రమలకు అవసరమైన శిక్షణ అందిస్తాం. క్లస్టర్ విధానంలో ముందుకు వెళు తున్నాం. విశాఖ గ్లోబల్ ఏఐ హబ్‌గా రూపుదిద్దుకుం టుంది. చివరగా క్యారియర్ ఏపీని ఎంచుకున్నందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నా. ఇది కేవలం ప్రారంభం మాత్రమేనని... క్యారియర్ సంస్థ ఇక్కడ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను కూడా ఏర్పాటుచేయాలని మంత్రి కోరారు. అనంతరం మంత్రి లోకేష్‌ను సంస్థ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు.

కార్యక్రమంలో క్యారియర్ గ్లోబల్ కార్పొరేషన్ ఛైర్మన్ అండ్ సీఈవో డేవిడ్ ఎల్ గిట్లిన్, క్యారియర్ గ్లోబల్ కార్పొరేషన్ క్లైమేట్ సొల్యూషన్స్ ఏసియా పసిఫిక్, మిడిల్ ఈస్ట్ అండ్ ఆఫ్రికా ప్రెసిడెంట్ మేకేల్ ఎల్.గియర్జెస్, క్యారియర్ ఎయిర్ కండిషనింగ్ అండ్ రిఫ్రిజిరేషన్ లిమిటెడ్ (క్యారియర్ ఇండియా) మేనేజింగ్ డైరెక్టర్ సుందరేశన్ నారాయణన్, రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, క్యారియర్ గ్లోబల్ కార్పొరేషన్ ఆపరేషన్స్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ మైక్ డుయిజర్, చీఫ్ పీపుల్ అండ్ కమ్యూనికేషన్స్ ఆఫీసర్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నడియా విల్లెనెవ్, శ్రీసిటీ కో-ఫౌండర్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ రవీంద్ర సన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఏపీకి మరో దిగ్గజ సంస్థ

- **శ్రీసిటీలో క్యారియర్ ఏసీ పరిశ్రమకు మంత్రి లోకేష్ శంకుస్థాపన**
- **రూ.వెయ్యి కోట్ల పెట్టుబడి.. 3వేల ఉద్యోగాల కల్పన**








శ్రీసిటీ (చైతన్య రథం): ఏపీకి అంతర్జాతీయ పరిశ్రమలు క్యూ కడుతున్నాయి. తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం శ్రీసిటీ పారిశ్రామికవాడలో బుధవారం ఉదయం అమెరికాకు చెందిన దిగ్గజ ఎయిర్ కండిషనర్ తయారీ సంస్థ క్యారియర్ ఏసీ తయారీ యూనిట్‌కు విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ శంకుస్థాపన చేశారు. ముందుగా వేదిక ప్రాంగణానికి చేరుకున్న మంత్రి లోకేష్‌కు సంస్థ ప్రతినిధులు ఘనస్వాగతం పలికారు. అనంతరం క్యారియర్ గ్లోబల్ కార్పొరేషన్ ఛైర్మన్, సీఈవో డేవిడ్ ఎల్ గిట్లిన్‌తో కలిసి మంత్రి లోకేష్ క్యారియర్ ఏసీ తయారీ పరిశ్రమకు భూమిపూజ చేశారు. అనంతరం సంస్థ ప్రతినిధులతో కలిసి గ్రూప్ ఫోటో దిగారు. దేశంలో క్యారియర్ సంస్థ కార్యకలాపాలు ఐదు దశాబ్దాలకు పైగా కొనసాగుతున్నాయి. హర్యానాలోని గుర్‌గ్రామ్‌లో తయారీ యూనిట్, హైదరాబాద్‌లో గ్లోబల్ సెంటర్ ఫర్ ఎక్సలెన్స్‌ను ఈ సంస్థ కలిగి ఉంది. ఏసీ తయారీరంగంలో పేరుగాంచిన క్యారియర్ గ్లోబల్.. రూ.వెయ్యి కోట్ల పెట్టుబడితో శ్రీసిటీలో అత్యాధునిక తయారీ యూనిట్‌ను స్థాపించనుంది. ఈ ప్లాంట్ హెచ్‌వీ ఏసీ, సంబంధిత ఉత్పత్తులపై పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చడమే కాకుండా.. కార్యకలాపాల సామర్థ్యాన్ని, విస్తృతిని పెంచనుంది. శ్రీసిటీ పరిధిలోని ఆరూరు వద్ద ఈ పరిశ్రమకు 39 ఎకరాలను ప్రజాప్రభుత్వం కేటాయించింది. కార్యక్రమంలో క్యారియర్ గ్లోబల్ కార్పొరేషన్ క్లైమేట్ సొల్యూషన్స్ ఏసియా పసిఫిక్, మిడిల్ ఈస్ట్ అండ్ ఆఫ్రికా ప్రెసిడెంట్ మేకేల్ ఎల్ గియర్గెస్, క్యారియర్ ఎయిర్ కండిషనింగ్ అండ్ రిఫ్రిజిరేషన్ లిమిటెడ్ (క్యారియర్ ఇండియా) మేనేజింగ్ డైరెక్టర్ సుందరేశన్ నారాయణన్, రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, క్యారియర్ గ్లోబల్ కార్పొరేషన్ ఆపరేషన్స్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ మైక్ డుయిజర్, చీఫ్ పీపుల్ అండ్ కమ్యూనికేషన్స్ ఆఫీసర్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నడియా విల్లెనెవ్, శ్రీసిటీ కో-ఫౌండర్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ రవీంద్ర సన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

















## ఎకోసిస్టమ్‌కు ఊతమిచ్చే ప్రాజెక్టు రావడం సంతోషం

### 'క్యారియర్'పై సీఎం చంద్రబాబు ట్వీట్

అమరావతి (చైతన్య రథం): ఆంధ్రప్రదేశ్ మరో భారీ పెట్టుబడిని దక్కించుకోవడం సంతోషంగా ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ఈమేరకు ఎక్స్ టీట్ చేస్తూ.. "క్యారియర్ సంస్థ శ్రీసిటీలో అధునాతన చిల్లర్ తయారీ కేంద్రానికి శంకుస్థాపన చేసింది. రూ.863 కోట్ల పెట్టుబడితో ఏర్పాటుకానున్న ఈ కేంద్రం, భారతదేశంలోనే 1,500 టీఆర్ కంటే ఎక్కువ సామర్థ్యం గల హై-కెపాసిటీ కమర్షియల్ హెచ్‌వీఏసీ చిల్లర్లను తయారు చేస్తుంది. దీనితోపాటు, 15 అధునాతన టెస్టింగ్, ఆర్ అండ్ డి ల్యాబ్‌లను కలిగి ఉంటుంది. ఇది అత్యాధునిక పారిశ్రామిక శీతలీకరణ వ్యవస్థల రంగంలో రాష్ట్రస్థానాన్ని మరింత బలోపేతం చేస్తుంది.

డేటా సెంటర్లను ఆకర్షించడానికే పరిమితం కాకుండా, అభివృద్ధి చెందుతున్న ఏఐ ఆర్థిక వ్యవస్థకు తోడ్పడగల పూర్తిస్థాయి తయారీ పర్యావరణ వ్యవస్థను నిర్మించాలన్న ఆంధ్రప్రదేశ్ దార్శనికతలో ఈ ప్రాజెక్ట్ మరో ముఖ్యమైన ముందడుగు. అధునాతన ఇంజనీరింగ్ మరియు అధిక విలువ కలిగిన తయారీకి రాష్ట్రం ఒక కేంద్రంగా ఆవిర్భవిస్తున్న ఈ తరుణంలో, సామర్థ్య ఆధారిత వృద్ధి దిశగా జరుగుతున్న మార్పును ఇది ప్రతిబింబిస్తుంది.

ఈ కీలకమైన మైలురాయిని చేరుకున్న సందర్భంగా మంత్రి నారా లోకేష్‌కు, క్యారియర్ గ్లోబల్ ఛైర్మన్ అండ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డేవిడ్ గిట్లిన్, క్లైమేట్ సొల్యూషన్స్ ఆసియా పసిఫిక్, మిడిల్ ఈస్ట్ అండ్ ఆఫ్రికా ప్రెసిడెంట్ మైఖేల్ ఎల్ గియర్గెస్‌కు అభినందనలు" అని పేర్కొన్నారు.



చైతన్యరథం

# గాలిలో మేడలొద్దు.. గట్టి పునాదే ముద్దు




- పాఠశాల విద్యలో సమస్యలు గుర్తింపు.. అక్కడినుంచే సంస్కరణల అమలు
- పునాది దశ అభ్యసనాలు మెరుగుపరిచేందుకు ప్రణాళికలు అమలు
- G-FLN, TaRLతో ప్రాథమిక విద్యలోనే బలమైన పునాది
- ఫ్యాన్సీ విద్యా విధానాల జోలికి వెళ్లని మంత్రి లోకేష్

అమరావతి (చైతన్య రథం): గాలిలో మేడలు కట్టొద్దు అని హితవు చెప్పే పెద్దలు నేలపై నిలబడ మంటారు. సవాళ్లతో కూడిన విద్యాశాఖను చేపట్టిన నారా లోకేష్ గాలిలో మేడలుకట్టే యంత్రాంగానికి అసలు మన విద్య ఎక్కడుందో చూడండి అంటూ ఆదేశాలిచ్చారు. విదేశాల్లో విద్యాభ్యాసం పూర్తి చేసుకుని, విదేశాల్లోనే వరల్డ్ బ్యాంకులో ఉన్నత ఉద్యోగం చేసిన లోకేష్.. విద్యాశాఖలో ఫ్యాన్సీ విదేశీ విద్యావిధానాలు అమలు చేయాలని యత్నించలేదు. గత పాలకుల మాదిరిగా టోఫెల్, ఐబీ అంటూ నేలవిడిచి సాము చేయలేదు. నేషనల్ అచీవ్ మెంట్ సర్వే, Annual Status of Education Report (ASER) నివేదికల మేరకు కనీస అభ్యసనా సామర్థ్యాలు విద్యార్థుల్లో లేవని గుర్తించారు. ఇవి పెంపొందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు.

## దేశంలోనే తొలిసారిగా... గ్యారెంటీడ్ FLN

భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా 38391 ప్రాథమిక పాఠశాలల్లో గ్యారెంటీడ్ ఫౌండేషన్ లిటరసీ న్యూమరసీ (G-FLN) అమలు ఆరంభించారు.ప్రతీవిద్యార్థికి బలమైన పునాది అభ్యసనాలు ఒత్తిడితో కాదు, ఉల్లాసంతో, ఆటపాటల తో మొదలవ్వాలి.అందుకే మన ప్రభుత్వ పాఠశాలల్లో 1, 2 తరగతుల విద్యార్థుల కోసం గ్యారెంటీడ్ ఫౌండే షనల్ లిటరసీ అండ్ న్యూమరసీ (G-FLN) కార్యక్ర మాన్ని అమలు చేస్తుంది.మన ప్రాథమిక పాఠశాలల్లో కి అడుగుపెడితే, విద్యార్థులు పుస్తకాల్లోని అంశాలను బట్టీపట్టడం కాకుండా, యాక్టివిటీ బేస్డ్ లెర్నింగ్, ఎడ్యుటైన్‌మెంట్ యాక్టివిటీస్, బాలా ఫీచర్స్ వంటి బోధన ద్వారా ఎంతోసరదాగా, ఆహ్లాదకరంగా, ఆనం దంగా, ఆడుతూ పాడుతూ నేర్పుతున్నారు. చిత్రాల ద్వారా అక్షరాలు నేర్చుకోవడం, ఆటల ద్వారా అంకె లు లెక్కించడంవంటి పద్ధతులద్వారా తెలుగు, ఇంగ్లీష్ భాషలను బోధిస్తున్నారు. జ్ఞానజ్యోతి, జ్ఞానప్రకాశ్ వంటి మాడ్యూల్స్ ద్వారా ప్రతిఅక్షరాన్ని, ప్రతి శబ్దాన్ని అనుభూతి చెందుతూ విద్యార్థులు నేర్చుకుంటున్నారు. పెద్ద తరగతులకు వెళ్లేవరకు వేచిచూడకుండా,మొదటి నుండే పునాదిని బలంగా నిర్మించడం గ్యారంటీడ్ ఎఫ్ఎల్ఎన్ ప్రత్యేకత. విద్యార్థుల అభ్యసనా సామర్థ్యా లకు అనుగుణంగా, వారిస్థాయిని అంచనా వేసి తద నుగుణంగా పాఠ్య ప్రణాళిక సిద్ధంచేశారు. రెగ్యులర్ క్లాసులుపూర్తైన తరువాత మధ్యాహ్నం 1 గంటనుంచీ 3.30 వరకూ రెమెడియల్ సెషన్స్ కొనసాగిస్తున్నారు.

## సులభతర బోధనకు... బోధనాభ్యసన సామగ్రి పంపిణీ

ఆంధ్రప్రదేశ్‌లో గ్యారెంటీడ్ ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, సమగ్ర శిక్ష పాఠశాలలకు, విద్యార్థులకు వివిధ రకాల బోధనా సామగ్రిని (టీఎల్ఎం) అందజేశాయి. 2025-26 విద్యా సంవత్సరంలో సరఫరా చేసిన వస్తువుల వివరాలు ఇక్కడ ఉన్నాయి:

***అభ్యాస కిట్లు (Learning Kits)***

***1. జాదూయ్ పిటారా*** *(Jaadui Pitara)*: ఇది ఆటల ద్వారా నేర్చుకోవడానికి రూపొందించిన ఒక మ్యాజిక్ బాక్స్ వంటి కిట్. ఇందులో ఆటబొమ్మలు, పజిల్స్, ఫ్లాష్ కార్డ్‌లు, కృత్యాధార బోధన కోసం అవసరమైన 62 వస్తువులు ఉంటాయి. ఇది రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 12,000 పాఠశాలలకు అందించబడింది.

***2. ఎఫ్ఎల్ఎన్ లెర్నింగ్ కిట్లు:*** స్కూల్ కాంప్లెక్స్ ద్వారా మిగిలిన 26391 పాఠశాలలకు పంపిణీ చేశారు. ప్రాథమిక విద్యార్థుల్లో భాషా, గణిత సామర్థ్యాలను పెంచడానికి ఇవి ఉపయోగపడతాయి.

***3. ఎఫ్ఎల్ఎన్ ప్రింట్ రిచ్ మెటీరియల్:*** పాఠశాలల్లోని తరగతి గదులను అభ్యసన కేంద్రాలుగా మార్చడంలో ప్రింట్ రిచ్ మెటీరియల్ (Print-Rich Material) కీలక పాత్ర పోషిస్తుంది. ఇది విద్యార్థులు తమచుట్టూ ఉన్న వాతావరణం ద్వారా సహజంగా భాషను, అక్షరాలను నేర్చుకోవడానికి తోడ్పడుతుంది. ఎఫ్ఎల్ఎన్ అమలులో భాగంగా వర్ణమాల, గుణింతాలు, సంఖ్యలు, కీలక పదాల చార్టులు, నిత్యం కొత్త పదాలను ప్రదర్శించే వర్డ్ వాల్, బొమ్మల కథల పుస్తకాలు, ఫ్లాష్ కార్డ్స్ కలిగిన రీడింగ్ కార్నర్స్, తరగతి గదిలోని వస్తువులకు బైలింగువల్ లేబులింగ్, విద్యార్థుల సృజనాత్మకతను చాటే వర్క్ డిస్ ప్లే, బొమ్మలతో కూడిన సూచన బోర్డులను ప్రభుత్వం అందించింది. ఈ మెటీరియల్ ద్వారా విద్యార్థులు ఖాళీ సమయంలో కూడా నిరంతరం నేర్చుకుంటూ, చదువుపట్ల భయాన్ని వీడి పఠనాసక్తిని పెంపొందించుకుంటారు.

***4. BaLA (Building as a Learning Aid) ఫీచర్లు:*** పాఠశాల భవనాన్ని కేవలం నాలుగు గోడల నిర్మాణం గా కాకుండా, ఒక సజీవ బోధనా సాధనంగా మార్చ డమే BaLA యొక్క అసలు ఉద్దేశం. ఈ విధానం విద్యార్థుల విభిన్న అభ్యసన శైలులకు అనుగుణంగా ఉంటూ, చూసి నేర్చుకునే వారికి ఆకర్షణీయమైన చిత్రాలను, చేసి నేర్చుకునే వారికి నేలపై ఇంటరాక్టివ్ ఆటలను అందిస్తుంది. దీనివల్ల నెమ్మదిగా నేర్చుకునే పిల్లలు సైతం ఎలాంటి ఒత్తిడి లేకుండా విషయాలను సులభంగా అవగాహన చేసుకుంటారు. గోడలపై ఉండే సైన్స్ రేఖాచిత్రాలు లేదా స్థానిక మ్యాపులు పిల్లల్లో చక్కని జిజ్ఞాసను రేకెత్తించి, పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా స్వతంత్రంగా ఆలోచించేలా ప్రేరేపిస్తాయి. చదువును నిజ జీవితంతో, స్థానిక సంస్కృతితో అనుసంధానించడం ద్వారా అభ్యసనం మరింత అర్థవంతంగా మారుతుంది.

***5. చైల్డ్ ఫ్రెండ్లీ ఫర్నిచర్:*** కొన్ని ఎంపిక చేసిన పాఠశాలలకు విద్యార్థులు సౌకర్యవంతంగా కూర్చుని కృత్యాలు చేయడానికి అనువైన ఫర్నిచర్ ఇచ్చారు.

***6. అవుట్ డోర్ ప్లే మెటీరియల్:*** శారీరక వికాసం, ఆటల ద్వారా అభ్యసనానికి కావాల్సిన వస్తువులను సరఫరా చేశారు.

వర్క్ బుక్స్, మెటీరియల్ (75-Day Action Plan)

గ్యారెంటీడ్ ఎఫ్ఎల్ఎన్ కోసం ప్రత్యేకంగా రూపొందించిన 75 రోజుల యాక్షన్ ప్లాన్ బుక్స్ అందించారు.

***స్థాయిల వారీ పుస్తకాలు:*** విద్యార్థుల స్థాయిని బట్టి స్ట్రీమ్ (Stream), మౌంటైన్ (Mountain), స్కై (Sky) అనే మూడు స్థాయిలలో విడివిడిగా యాక్టివిటీ షీట్లు, మెటీరియల్ ఇచ్చారు.

***ఉపాధ్యాయుల హ్యాండ్ బుక్స్:*** 1 మరియు 2 తరగతులకు ఒకటి, 3 నుండి 5 తరగతులకు మరొకటి చొప్పున టీచర్లకు గైడ్ బుక్స్ అందజేశారు.

***డిజిటల్, సాంకేతిక పరికరాలు:***

స్మార్ట్ టీవీలు & IFP ప్యానెల్స్: తరగతి గదుల్లో ఆడియో-విజువల్ బోధన కోసం వీటిని ఉపయోగిస్తున్నారు.

*QR* ***కోడ్‌లు:*** పాఠ్యపుస్తకాల్లో, ఎఫ్ఎల్ఎన్ మెటీరియల్‌లో ఉన్న క్యూఆర్ కోడ్‌ల ద్వారా డిజిటల్ పాఠాలను చూసే వెసులుబాటు కల్పించారు.

***ORF App:*** విద్యార్థుల పఠన సామర్థ్యాన్ని (Oral Reading Fluency) అంచనా వేయడానికి, డేటాను రికార్డ్ చేయడానికి ఉపాధ్యాయులకు ఈ యాప్ అందుబాటులో ఉంది.

ఇవన్నీ విద్యార్థులు కేవలం బట్టీపట్టకుండా, కృత్యాధార పద్ధతిలో (Activity-based Learning) భాషను, గణితాన్ని అర్థం చేసుకోవడానికి దోహదపడతాయి. తద్వారా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు మౌఖిక భాషా అభివృద్ధి (ఓరల్ లాంగ్వేజ్ డెవలప్‌మెంట్), అక్షరాల ను గుర్తించి చదవడం, ధారాళంగా చదవడం, అవగా హనతో చదవడం,రాత నైపుణ్యం,నంబర్ సెన్స్ అండ్ బేసిక్ ఆపరేషన్స్ (సంఖ్యా జ్ఞానం, మౌలిక గణితం) వంటివి నేర్చుకోవడానికి సులభతరమవుతుంది.

***Teaching at the Right Level (TaRL)***

రాష్ట్రంలో ఉన్న అన్ని 3, 4, 5 తరగతుల విద్యా ర్థుల కోసం Teaching at the Right Level (TaRL), కార్యక్రమం ద్వారా G-FLN అనుసంధానంతో పిల్లల సామర్థ్యం మేరకే బోధన చేస్తున్నారు. మొత్తం ప్రాథ మిక పాఠశాలలకు టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ కిట్స్ అందజేశారు.

## 9వ తరగతికి రెడీనెస్ ప్రోగ్రాం

పదో తరగతికి చేరే 9వ తరగతి విద్యార్థుల కోసం రాష్ట్రవ్యాప్తంగా సెకండరీ, హైస్కూళ్లలో రెడీనెస్ ప్రోగ్రాం అమలుచేస్తున్నారు. పదో తరగతికి 9వ తర గతి నుంచే విద్యార్థులను సిద్ధం చేసే ఒత్తిడిలేని స్నేహ పూర్వక విద్యాబోధనతో రెడీనెస్ ప్రోగ్రాం రాష్ట్ర వ్యాప్తంగా అమలవుతోంది.

## 10వ తరగతికి 100 డేస్ యాక్షన్ ప్లాన్

పదవ తరగతిలో మంచి ఫలితాలు సాధించేం దుకు '100-రోజుల కార్యాచరణ ప్రణాళిక'ను మంత్రి నారా లోకేష్ అమలు చేశారు. 2025 డిసెంబర్ 6 నుంచి 2026 మార్చి 15వరకు పకడ్బందీగా అమలు చేసిన ఈ ప్రణాళికలో, విద్యార్థులపై ఒత్తిడి లేకుండా 46స్లిప్ టెస్టులు నిర్వహించారు.ఈ మార్కులను 'లీప్' మొబైల్ యాప్‌లో నమోదుచేసి, ప్రతిరోజూ 6 డ్యాష్ బోర్డ్‌ల ద్వారా విశ్లేషించారు. స్లిప్ టెస్టులలో విద్యా ర్థుల ప్రతిభ ఆధారంగా వారిని 'షైనింగ్‌స్టార్స్','రైజింగ్ స్టార్స్'గా గుర్తించారు. వారి వారి సామర్థ్యాలకు అను గుణంగా ప్రత్యేక బోధన అందించారు. సబ్జెక్టుల వారీ గా విద్యార్థుల సందేహాలను నివృత్తి చేసేందుకు ప్రత్యే క శ్రద్ధ తీసుకున్నారు. విద్యాశాఖ ప్రత్యేకంగా మోడల్ పేపర్లు,క్వశ్చన్ బ్యాంకులను ఉచితంగా అందించింది. ముఖ్యంగా, నాన్-లాంగ్వేజ్ సబ్జెక్టుల కోసం ద్విభాషా (బై-లింగ్యువల్) పద్ధతిలో, ఒకవైపు తెలుగు మరోవైపు ఇంగ్లీషులో ప్రశ్నపత్రాలు రూపొందించి ఇవ్వడం విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడింది. డ్యాష్‌బోర్డ్ విశ్లేషణ ద్వారా విద్యార్థుల బలా బలాలను అనుగుణం గా ప్రతి పాఠశాలకు 15కార్యాచరణ ప్రణాళిక పుస్తకా లను పంపిణీ చేశారు. స్లిప్ టెస్టులలో వెనుకబడిన విద్యార్థుల కోసం 30రోజుల రెసిడెన్షియల్ ప్రోగ్రామ్ ను ప్రత్యేకంగా నిర్వహించి,వారిపై దృష్టి సారించారు. పరీక్షల ఒత్తిడిని తగ్గించేందుకు ప్రీ-ఫైనల్, గ్రాండ్ టెస్టులు నిర్వహించారు. పునాది దశనుంచి సమస్యల మూలాలు తెలుసు కుని, వాటిని అధిగమించేందుకు కృషిచేస్తూ, ప్రభుత్వ విద్యార్థులకు కావాల్సిన బోధన, బడిలో సౌకర్యాలు, నిపుణులైన ఉపాధ్యాయుల నియామకంవంటి వాటిపై దృష్టి సారించారు. దీంతో సత్ఫలితాలు వస్తున్నాయి.









చైతన్యరథం





## శ్రీసిటీలో లోకేష్‌కు

# ఘనస్వాగతం

శ్రీసిటీలో క్యారియర్ ఏసీ పరిశ్రమకు శంకుస్థాపనకు వచ్చిన మంత్రి లోకేష్‌కు ఘనస్వాగతం లభించింది. టీడీపీ ప్రజా ప్రతి నిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలివచ్చారు. లోకేష్‌ను చూసేందుకు జనసమూహం పరుగులు తీశారు. ప్రతి ఒక్కరిని పలకరించి వారితో ఫొటోలు దిగారు. అర్జీలు స్వీకరించారు.















# 20 గంటలూ వెలిగొండ టన్నెల్స్‌లోనే..

- మంత్రి నిమ్మల రామానాయుడు పనుల పరిశీలన
- ప్రాజెక్టు పూర్తి అవశ్యకతను వివరించేందుకు
- టీబీఎం మిషన్ చిక్కుకున్న తీరుపై విశ్లేషణ
- దానిని తొలగించేందుకు సంప్రదింపులు చేస్తున్నాం
- చంద్రబాబు నీళ్లు పారిస్తుంటే..జగన్ రక్తం పారిస్తున్నాడు
- వెలిగొండ పూర్తికి కూటమి అధిక ప్రాధాన్యమని వెల్లడి



మార్కాపురం (చైతన్యరథం): సాగునీటి వనరులను సద్వినియోగం చేసుకుని ప్రాజెక్టులు పూర్తి చేయడం ద్వారా రాష్ట్రాన్ని సస్య శ్యామలం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం అహర్నిశలు కృషిచేస్తోందని జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు చెప్పారు. వెలిగొండ ప్రాజెక్టు పనుల పర్యవేక్షణ నిమిత్తం మంగళవారం మధ్యాహ్నం వచ్చిన ఆయన బుధవారం మధ్యాహ్నం వరకు ఇక్కడే ఉండిపోయారు. పోలవరంతో సహా రాష్ట్రంలోని వివిధ ప్రాజెక్టులు ప్రోగ్రెస్ గురించి వివరించారు. పనులు ఇంత సంక్లిష్టమైపోయి నరకయాతన చవి చూడటానికి ఐదేళ్ల జగన్ అరాచక పాలనే కారణమని మండిపడ్డా రు. ఇందుకు వెలిగొండ పెద్ద ఉదాహరణ అని వివరించారు. రూ.3000 కోట్ల రూపాయల పనులు మిగిలి ఉండగా జాతికి అంకితం చేసిన ద్రోహిగా అభివర్ణించారు. దాదాపు 20 గంటలు వెలిగొండ టన్నెల్స్‌లోనే ఉండి లైనింగ్, బెంచింగ్, పనులు పరిశీలించారు. కూటమి ప్రభుత్వం వెలిగొండ ప్రాజెక్టుకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, ప్రాజెక్టును పూర్తి చేసి ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలనే దృఢ సంకల్పంతో చంద్రబాబు ఉన్నారని చెప్పారు. పగలు, రాత్రి, టన్నెల్స్‌లోనే ఉండి 5 గ్యాంట్రీల పనితీరును పరిశీలించానని చెప్పారు. మ్యాన్ పవర్, వెహికల్ మూమెంట్ కోఆర్డినేషన్, కార్మికులు, ఏజెన్సీ ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని వారికి సూచించినట్లు వివరించారు. క్లిష్టమైన టన్నెల్స్‌లో రాత్రింబవళ్లూ పనిచేస్తున్న వారికి భరోసా కల్పించడానికే గడిపానని వివరించారు. ప్రాజెక్టు అవశ్యకతను కార్మికులు, అధికారులకు తెలియజేయ డానికే పనులను పరిశీలించానని చెప్పారు.

**టీబీఎం తొలగింపునకు కంపెనీతో సంప్రదిస్తున్నాం**

టీబీఎం చిక్కుకున్న చోట 30 మీటర్లు నడిచి వెళ్లే దారిలో మూడు చోట్ల కొండరాళ్లు ఊడిపడ్డాయి. టన్నెల్-2లో 12వ కి.మీ దగ్గర 9.8 మీ వ్యాసం, 175 మీ పొడవు ఉన్న టీబీఎం మిషన్ టన్నెల్‌లో చిక్కకుపోయిందని వివరించారు. టన్నెల్‌లో చిక్కకున్న టీబీఎం మిషన్ తొలగింపుపై హైకోర్టులో స్టే ఉంటే గత వైసీపీ ప్రభుత్వం స్టే తీసేయించే ప్రయత్నం చేయలేదని దుయ్యబట్టారు. చంద్రబాబు అడ్వకేట్ జనరల్‌తో మాట్లాడి టీబీఎం తొలగింపు ఆవశ్యకతను వివరించి స్టే తొలగించేటట్లు చేశారని వివరించారు. టీబీఎం దగ్గరకు మామూలుగా వెళ్లలేం.. జేసీబీ మీద వెళ్లి పరిస్థి తిని పరిశీలించినట్లు చెప్పారు. కష్టపడి లైనింగ్, బెంచింగ్ పనులు పూర్తి చేస్తున్నామని వివరించారు. అలాగే త్వరలోనే నిర్వాసితులకు రూ.900 కోట్లు అందిచబోతున్నట్లు తెలిపారు. టన్నెల్స్ నుంచి నీళ్లు తరలించాలంటే టీబీఎం తొలగించాల్సిందేనని, అందుకు టీబీఎం మాన్యుఫాక్చరింగ్ కంపెనీతో సంప్రదింపులు చేస్తున్నామని చెప్పారు. వీలైనంత త్వరగా తొలగించేలా యాక్షన్ ప్లాన్ కోసం షెడ్యూల్ తయారుచేయాలని అధికారులను ఆదేశించినట్లు పేర్కొన్నారు. ఇన్ని సంక్లిష్ట పనులతో వెలిగొండ పూర్తవకుండానే జాతికి అంకితమంటూ మోసం, దగా చేసిన జగన్ అబద్ధాలకు, అసత్యాలకు బ్రాండ్ అంబాసిడర్‌గా నిలిచాడని ధ్వజమెత్తారు. 22 నెలల్లోనే రాష్ట్రంలో సాగు, తాగు నీరు అందిస్తూ చంద్రబాబు రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేస్తున్నారని ప్రశంసించారు. రూ.3850 కోట్లతో హంద్రీనీవా కాలువ పనులు పూర్తి చేసి 730 కి.మీ దూరంలోని కుప్పానికి నీరందించిన ఘనత తమదేనని వివరించారు.

**పోలవరం ప్రధాన కాలువలో క్లిష్టమైన పనులు పూర్తి**

సీజన్ మొదలయ్యేలోగా అనకాపల్లి వరకు గోదావరి జలాలు తరలించేలా పోలవరం ఎడమ ప్రధాన కాలువలో క్లిష్టమైన పను లు పూర్తి చేస్తున్నట్లు చెప్పారు. 2027 పుష్కరాల నాటికి పోలవరం ప్రాజెక్టు పనులు పూర్తి చేసి, గోదావరి జలాలు ఇటు ఉత్తరాంధ్ర, అటు రాయలసీమకు తరలిస్తామన్నారు. ఉత్తరాంధ్రలో కీలకమైన 11 ప్రాజెక్టులను రూ.2 వేల కోట్లు ఖర్చు చేసి రానున్న రెండేళ్లలో పూర్తి చేసేలా పనులు చేస్తున్నామని పేర్కొన్నారు. నీరు తీసుకొచ్చి సస్యశ్యామలం చేసే వారు కావాలో, రక్తపాతం సృష్టించేవాళ్లు కావాలో ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. ఆయన తో పాటు జలవనురుల శాఖ సలహా దారు ఎం.వెంకటేశ్వర్రావు, సీఈ రమేష్, ఎస్ఈ అబుతాలేం, ఈఈలు, ఏజెన్సీ ప్రతినిధులు, ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

# బందరు చరిత్ర తిరగరాసేలా అభివృద్ధి చేస్తాం

- తాగునీటి పైపులైన్లు, రోడ్డు పనులకు శంకుస్థాపన
- ఆరోపణలు తప్ప పేర్నికి బందరు అభివృద్ధి పట్టదు
- పేదల భూములు నొక్కేసి దండుకున్న ఘనుడు ఆయన
- అభివృద్ధిని అడ్డుకుంటామంటే తొక్కి పడేస్తాం
- ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర వార్నింగ్



మచిలీపట్నం(చైతన్యరథం): నియోజకవర్గాన్ని అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్‌గా మార్చి చూపించే బాధ్యత తమదని గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నా రు. మచిలీపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని హౌసింగ్ బోర్డు రింగ్ రోడ్డు నుంచి కొత్త కాలనీ వరకు 800 మీటర్ల తాగునీటి పైపులైను పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఉల్లింగపాలెంలో డీడబ్ల్యూఎం డబుల్ బీమ్ రోడ్డు పనులకు ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావుతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ మచిలీపట్నం నియోజకవర్గవ్యాప్తంగా ప్రజలకు మెరుగైన సదుపాయాలు కల్పించడం లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. గతంలో రోడ్లను కనీసం పట్టించుకున్న పాపాన పోలేదు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గుంతలు లేని మచిలీపట్నాన్ని సాకారం చేశాం. తాగునీటి సమస్యలు పరిష్కారం లక్ష్యంగా రూ.28 లక్షల వ్యయంతో పనులు ప్రారంభించాం. మచిలీపట్నం లోని అన్ని ప్రాంతాలకు తాగునీటి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. రూ.73 కోట్ల అమృత్ పథకం నిధులతో నియోజ కవర్గంలోని అన్ని ప్రాంతాల్లో తాగునీరు, డ్రైనేజీ పనులను పూర్తి చేస్తాం. త్వరలో రూ.13 కోట్లతో డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేయబోతున్నాం. ఎస్టీపీలు కూడా ఏర్పాటు చేస్తాం. మచిలీపట్నం మున్సిపాలిటీని అభివృద్ధిలో రాష్ట్రానికి ఆదర్శంగా నిలుపుతాం. 15వ ఆర్థిక సంఘం నుంచి కూడా నిధులు వచ్చాయి. వాటితో ఏమేం పనులు చేయాలో చర్చించి ప్రణాళిక రూపొందిస్తామని తెలిపారు.

**గత ఐదేళ్లు గాలికి వదిలేశారు**

గత ఐదేళ్లు మున్సిపాలిటీ అభివృద్ధిని గాలికి వదిలేశారు. ప్రభుత్వం నుంచి రూపాయి కూడా తీసుకురాలేకపోయారు. గతంలో ఎంపీగా పనిచేసిన కొనకళ్ల నారాయణరావు, ప్రస్తుత ఎంపీ వల్లభనేని బాలశౌరి కృషితో కేంద్రం నిధులు వచ్చాయి. రాష్ట్ర ప్రభుత్వం నుంచి కూడా నిధులు తీసుకొచ్చి మున్సిపాలిటీలో అభివృద్ధి చేస్తున్నాను. ఇళ్ల నిర్మాణ ప్రాంతంలో ఇనుము దొంగిలిం చేశారంటూ పేర్ని నాని వ్యాఖ్యానించడంపై ఆగ్రహం వ్యక్తం చేశా రు. తప్పుడు ఆరోపణలు చేస్తూ.. ఆధారాలు చూపించమంటే తేలు కుట్టిన దొంగల్లా పారిపోతున్నారు. మార్కెట్ యార్డులో పెట్టిన ఇనుము పాడైపోతుంటే దాన్ని వేరే ప్రాంతంలో ఇళ్ల నిర్మాణానికి వినియోగించుకుంటే తప్పా? 2014-19 మధ్య పేదల కోసం కట్టిన టిడ్కో ఇళ్లను గత ఐదేళ్లు లబ్ధిదారులకు అందించకుండా పాడుబెట్టారు. కరగ్రహారంలో లే అవుట్ పేరుతో వైసీపీ నాయకులతో పేదల భూములను అతి తక్కువ ధరకు కొనుగోలు చేయించి, వాటిని ప్రభుత్వానికి అధిక ధరలకు కట్టబెట్టి జేబులు నింపుకు న్నారు. ఇల్లు కట్టుకోవడానికి కనీసం పనికిరాని ప్రాంతంలో భూ కేటాయింపుల పేరుతో దోచుకున్నారు. ఆ లే అవుట్లలో రోడ్లు, తాగునీటి సదుపాయాలు ఎందుకు ఏర్పాటు చేయలేదో సమాధా నం చెప్పాలని ప్రశ్నించారు. ప్రజల్లో ఆందోళనలు రేకెత్తించడం, అధికారులను బెదిరిస్తామంటే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గోపు సత్యన్నారాయణ గారు, మోటమర్రి బాబాప్రసాద్, గొర్రెపాటి గోపీచంద్, లోగిశెట్టి స్వామి పాల్గొన్నారు.

# జావా డిస్కవర్‌లో గొడ్డలి పార్టీ బండారం



- ఎర్రచందనం స్మగ్లర్ గంగిరెడ్డి జగన్ అనుచరుడు
- ప్లానెట్ కిల్లర్స్ డాక్యుమెంటరీతో బట్టబయలు
- ప్రపంచవ్యాప్త వైసీపీ నేర చరిత్ర బయటపడింది
- ఎమ్మెల్సీ, ప్రభుత్వ చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ

మంగళగిరి (చైతన్యరథం): ప్రపంచస్థాయి ఇన్వెస్టిగేటివ్ ఛానల్ జావా డిస్కవర్ విడుదల చేసిన డాక్యుమెంటరీలో వైసీపీ నాయకుల నేర చరిత్ర బట్టబయలైంది.. జగన్‌రెడ్డి కిల్లర్ పార్టీ, క్రిమినల్ పార్టీ, గొడ్డల పార్టీ, మాఫియా పార్టీకి అధ్యక్షుడని ప్రభుత్వ చీఫ్ విప్ ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ ధ్వజమెత్తారు. బుధవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ నేర చరిత్ర ఉన్న పొలిటీషియన్ జగన్‌రెడ్డి గురించి ప్రపంచవ్యాప్తంగా కొన్ని యూనివర్సిటీలో రీసెర్చ్ కేస్ స్టడీగా ఉంది. ఇప్పుడు కొత్తగా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన జావా డిస్కవర్ అనే ఇన్వె స్టిగేషన్ ఛానల్ ప్లానెట్ కిల్లర్స్ ది ఫారెస్ట్ డిస్ట్రాయర్ అనే పేరు తో ఒక కథనాన్ని ప్రచురించింది. ఆ డాక్యుమెంటరీలో ఉన్న నేర చరిత్రలో కొల్లం కొల్లం ఇతను ఒక ఎర్రచందనం స్మగ్లర్, స్మగ్లింగ్‌లో సిద్ధహస్తుడు ఒక వైఎస్సార్‌కు నమ్మకమైన అనుచ రుడు. కడప జిల్లా పాలిటిక్స్‌ని ప్రభావితం చేయగలిగే సమర్థుడు కొల్లం గంగిరెడ్డి. 2003లో తిరుపతిలో అలిపిరి వద్ద నారా చంద్రబాబు నాయుడుపై జరిగిన క్లేమోర్‌మైన్స్ దాడిలో ఇతను ఒక నిందితుడుగా ఉన్నాడని విమర్శించారు. వివేకా హత్య కేసులో ప్రధాన నిందితుడు కొల్లం గంగిరెడ్డి. ఇతని సోదరుడు జగన్‌రెడ్డి హయాంలో డీసీసీ చైర్మన్‌గా బ్రహ్మానందరెడ్డి వ్యవహ రించాడు. ఇలాంటి వ్యక్తి ఈరోజు ప్రపంచ స్థాయిలో ఇతని నేర చరిత్ర మూలాలు, రాజకీయ మూలాలు మొత్తం బట్టబయలు చేసిన పరిస్థితి. దీని గురించి వైసీపీ నేతలు ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. జగన్ ఎలాంటి వాళ్లని ప్రోత్సహి స్తున్నారు.. ఎలాంటి వాళ్లని బెయిల్ నుంచి తప్పించారు.. ఎలాంటి వాళ్లతో సత్సంబంధాలు పెట్టుకుని ఆ కుటుంబానికి రాజకీయ పదవులు కట్టబెట్టారో మొత్తం తేటతెల్లమైంది.

**గొడ్డలి పార్టీ అనక ఇంకేమంటారు?**

ప్రపంచ స్థాయిలో ఉన్న కంపెనీలతో పరిచయాలు పెంచు కుని వాటిని రాష్ట్రానికి ఏ విధంగా చంద్రబాబు తీసుకొస్తున్నారో మీరందరూ చూశారు. జగన్‌రెడ్డి ప్రపంచస్థాయి స్మగ్లర్‌తో నేర చరిత్రలతో ఉన్న వ్యక్తులతో సహవాసం చేశారు. వైసీపీ పార్టీని గొడ్డల పార్టీ అంటారా అని వైసీపీ నాయకులు గింజుకుంటు న్నారు. ఎర్రచందనం స్మగ్లింగ్‌లో ఉపయోగించే గొడ్డళ్లన్నీ ఇడుపుల పాయి నుంచి వెళ్లాయని వైసీపీ నాయకురాలు తెలుసు కోవాలని హితవుపలికారు. వివేకా హత్య కేసులో గొడ్డలితో ఒక సారి కాదు ఏడుసార్లు నరికి నరికి చంపారు. అలాంటి పార్టీని గొడ్డల పార్టీ అనక ఇంకా ఏమంటారు అని ప్రశ్నించారు. 30 క్రిమినల్ కేసులు ఉన్న వ్యక్తి ఏ రకంగా బెయిల్‌పై తిరుగుతు న్నాడో అదే విధంగా అతను అనుచరుడు కొల్లం గంగిరెడ్డి 27 కేసులతో బెయిల్ మీద బయట తిరుగుతున్నాడు. జగన్‌రెడ్డి విజయవాడ, తాడేపల్లిని వదిలిపెట్టి బెంగళూరులోనే కూర్చుని నేరాలు, ఘోరాలు పాలు పడటానికి స్కెచ్‌లు వేసుకుంటున్నారు. వైసీపీ సంబంధించిన ఏ నాయకుడిని వెనుక చూసినా ఒక నేర చరిత్ర ఉంటుంది. ఇన్వెస్టిగేషన్ ఛానల్‌లో మరి కొంతమంది వైసీపీ నాయకుల నేర చరిత్రలు రాబోతున్నా యని వ్యాఖ్యానించారు.

# ప్రజల కోసమే.. ప్రజాదర్బార్

- వైసీపీ పాలనలో సమస్య చెప్పే వారినే వేధించారు
- కూటమి వచ్చాక పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాం
- పేర్ని నాని బందరులో ఉండటం ప్రజల దౌర్భాగ్యం
- అర్జీల స్వీకరణలో మంత్రి కొల్లు రవీంద్ర

మచిలీపట్నం (చైతన్యరథం): ప్రజలకు జవాబుదారీ తనం తో కూడిన పాలన అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని గనులు, భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. మచిలీపట్నం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. పలు సమస్యలకు అక్కడే అధికారులతో మాట్లాడి పరిష్కారం చూపించారు. పెన్షన్లు, రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తుల్ని పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ఉద్యోగాల కోసం వచ్చిన దరఖాస్తులను పరిశీలించి వీలైనంత త్వరగా ఉపాధి చూపిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ఎక్కడో తిరగాల్సిన అవసరం లేకుండా స్థానికంగానే పరిష్కరించుకునేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో కూడా ప్రజాదర్బార్ నిర్వహించడం ప్రభు త్వ నిబద్ధతకు నిదర్శనం. మచిలీపట్నం నియోజకవర్గంలో ఇప్పటి వరకు 350 దరఖాస్తులు స్వీకరించగా 287 పరిష్కరించాం. కొన్ని వివిధదశల్లో ఉన్నాయని తెలిపారు.



### బందరు ప్రజల దౌర్భాగ్యం పేర్ని నాని

పేర్ని నాని అనే వ్యక్తి బందరులో ఉండడం ఈ ప్రాంత ప్రజల దౌర్భాగ్యం. హౌసింగ్ విభాగం ఆధీనంలోని వినియోగంలో లేని ఇనుమును మరో ప్రాంతంలో జరిగే పనుల కోసం వినియోగించు కోవడానికి ప్రయత్నించిన అధికారులను కులం పేరుతో, మతం పేరుతో బెదిరింపులకు దిగడం సిగ్గుచేటు. గతంలో మున్సిపల్ కమిషనర్, ఆర్డీవోను కులం పేరుతో విమర్శించారు. ఉపాధి హామీ పనుల పేరుతో మట్టి దోచుకున్న నీచ చరిత్ర పేర్ని నానిది. గత ఐదేళ్లు చేసిన అరాచకాల కారణంగానే నేడు ఇంతమంది అధికారులు ఇబ్బందులు పడుతున్నారని మండిపడ్డారు. పేర్ని నాని గోదాముల నిర్మాణాల మెరక చేసేందుకు మట్టి ఎక్కడి నుంచి తెచ్చారు? అని ప్రశ్నించారు. పేదల బియ్యాన్ని పందికొక్కులా బొక్కేసి డబ్బులు కట్టేశాం. కేసులు కొట్టేయండి అని వేడుకున్నారు. దొంగలు దొరల్లా మాట్లాడినంత మాత్రాన ప్రజలు మీ తప్పుల్ని మరిచిపోరని హితవుపలికారు.

మచిలీపట్నాన్ని అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలిపేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. 2026 చివరి నాటికి పోర్టును జాతికి అంకితమిస్తాం. మచిలీపట్నం పోర్టు నుంచి హైదరాబాద్‌కు 12 లైన్ల రోడ్డు కావాలని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి అడుగుతున్నారు. రైల్వే డబ్లింగ్, 216 రోడ్డు విస్తరణకు కూడా ప్రతిపాదనలు పంపించాం. మచిలీపట్నం – రేపల్లె రైల్వే లైన్‌కు కేంద్రం ఆమోదం తెలిపింది. త్వరలోనే పనులు ప్రారంభించబోతు న్నామని తెలిపారు. మచిలీపట్నం పర్యాటకంగా, పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతోంది. కత్తిపూడి నుంచి ఒంగోలు రోడ్డును నాలుగు లైన్లుగా విస్తరించబోతున్నాం. ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ అభివృద్ధిలో మొదటిదశ మచిలీపట్నం నుంచి అమరావతికి కృష్ణా నది ద్వారా అనుసంధానానికి ప్రతిపాదనలు పంపించాం. దేశానికే ఆదర్శవంతంగా ఈ ప్రాజెక్టు ఉండబోతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గోపు సత్యన్నారాయణ గారు, మున్సిపల్ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్ గారు, లోగిశెట్టి స్వామి పాల్గొన్నారు.

# కలిసి పనిచేస్తే బాధితులకు సత్వర న్యాయం

### మానవ అక్రమ రవాణాలో త్వరితగతిన పరిహారం - మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రాయపాటి శైలజ

విజయవాడ (చైతన్యరథం): మానవ అక్రమ రవాణా బాధితులకు త్వరితగతిన పరిహారం చెల్లించేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఏపీ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రాయపాటి శైలజ వెల్లడించారు. ఈ పరిహారం చెల్లింపులో ఆలస్యం ఉండకూడదని తెలిపారు. బుధవారం రాజధాని అమరావతిలో మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రాయపాటి శైలజ ఆధ్వర్యంలో వర్చువల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాయపాటి శైలజ మాట్లాడుతూ విభాగాల సమ న్వయం పెంపొందించేందుకు ఆన్‌లైన్ మీటింగ్స్ ఎంతో ఉపయోగపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. బాధితులకు నష్టపరిహారం చెల్లింపుల్లో ప్రాక్టికల్ సమస్యల గురించి చర్చించామని చెప్పారు. అర్హత, నిర్ధారణ,



నిధుల విడుదలలో అడ్డంకులు ఉన్నట్లు ఈ సందర్భంగా పలు సమస్యలను రాయపాటి శైలజ దృష్టికి అధికారులు తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో చట్టపరమైన చర్యలు వేగవంతం చేయాలని వారికి డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ బైరా కోటేశ్వరరావు సూచించారు. బాధితుల పునరావాసంపై హెల్ప్ సంస్థ, ఇతర ప్రతినిధుల సూచనలు కూడా తీసుకుంటు న్నామని చెప్పారు. పెండింగ్ కేసులు, బడ్జెట్ అవసరాలపై జిల్లా అధికారుల నుంచి వివరాలు సేకరిస్తున్నా మని పేర్కొన్నారు. సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని నిర్ణయం తీసుకున్నట్లు శైలజ వెల్లడించారు. అన్ని విభాగాలు కలిసి పని చేస్తే బాధితులకు త్వరగా న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## తూర్పుగోదావరి జిల్లాలో మినీ ట్రక్ బోల్తా

### ఐదుగురు కూలీలకు గాయాలు - గోల్డెన్ అవర్‌లో 108 అంబులెన్స్ సేవలు

తూర్పుగోదావరి (చైతన్యరథం): దేవరపల్లి మండలంలోని చిన్నయిగూడెం గ్రామం సమీపంలో కూలీలతో వెళుతున్న మినీ ట్రక్ అదుపు తప్పి బోల్తా పడింది. దీంతో




ఒక్కసారిగా వాహనంలో ఉన్న కూలీలు రోడ్డు పక్కకు పడిపోవడంతో ఐదుగురికి తీవ్రగా యాలయ్యాయి. తల, చేతులు, కాళ్లకు దెబ్బలు తగిలాయి. అతి వేగమే ఘటనకు కారణంగా తెలుస్తోంది. సమాచారం అందుకున్న వెంటనే 108 అంబులెన్స్ సిబ్బంది సంఘటన స్థలానికి వేగంగా చేరుకుని గాయపడిన వారికి ప్రాథమిక చికిత్స అందించారు. గోల్డెన్ అవర్‌ను సమర్థవంతంగా వినియోగిస్తూ బాధితులను సమీపంలోని గోపాలపురం, దేవరపల్లి ప్రభుత్వ ఆసుపత్రులకు తరలించారు. ప్రమాదం జరిగిన వెంటనే స్పందించి గాయపడిన వారిని సకాలంలో ఆసుపత్రికి తరలించిన 108 అంబులెన్స్ సిబ్బందిని స్థానికులు అభినందించారు. అత్యవసర పరిస్థితుల్లో 108 సేవలు ఎంత కీలకమో ఈ ఘటన మరోసారి నిరూపిం చింది.

# నీటి పంపును ఆక్రమించి ధ్వంసం

- వైసీపీ నేతపై గ్రీవెన్స్‌లో ఫిర్యాదు
- ఆస్తి కోసం కోడలి వేధింపులు
- ప్రభుత్వ భూమిపై కబ్జాదారుల కన్ను
- రాచగుడిపల్లిలో 2.66 ఎకరాల ఆక్రమణ
- అర్జీలు స్వీకరించిన మంత్రి డోలా

మంగళగిరి(చైతన్యరథం): వైఎస్ఆర్ కడప జిల్లా ఒంటిమిట్ట మండలం నడింపల్లి గ్రామానికి చెందిన పెంచలయ్య బుధవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో ప్రజావినతుల స్వీకరణ కార్యక్రమంలో తమ ప్రాంతంలో వైసీపీ నేత చేసిన నిర్వాకంపై ఫిర్యాదు చేశారు. తమ గ్రామ పరిధిలోని బీసీ కాలనీలో ప్రజల అవసరాల కోసం ఏర్పాటు చేసిన ప్రభుత్వ తాగునీటి చేతి పంపును వైసీపీ పార్టీకి చెందిన వార్డు మెంబర్ అక్రమంగా తన పరిధిలోకి తీసు కుని దానిని ధ్వంసం చేశారు. దాంతో కాలనీ ప్రజలకు తాగునీటి సరఫరా నిలిచిపోయి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వారిపై చర్యలు తీసుకోవాలని మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, ఏపీ గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరరావులకు వినతిపత్రం ఇచ్చారు.

### ప్రభుత్వ భూమి ఆక్రమించారు

వైఎస్ఆర్ కడప జిల్లా ఒంటిమిట్ట మండలం రాచగుడిపల్లి గ్రామానికి చెందిన మల్లికార్జున గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 397/26లో సుమా రు 2.66 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. ఈ భూమి ప్రస్తుతం కొంతమంది వ్యక్తులచే అక్రమంగా ఆక్ర మణకు గురైంది. ఈ ఆక్రమణల గురించి గతంలోనే అనేకమార్లు రెవెన్యూ అధికారులకు విన్నవించాను. గ్రామసభల్లో అర్జీలు ఇచ్చాను అయినప్పటికీ క్షేత్రస్థాయిలో అధికారులు ఇంతవరకు ఎటువంటి చర్యలు తీసు కోలేదు. వారిపై చర్యలు తీసుకుని ప్రభుత్వ భూములను కాపాడా లని కోరారు.

### కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీలో అక్రమాలు

ఏలూరు జిల్లా పెదవేగికి చెందిన రజిని గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి



చేస్తూ..విజయరాయ్ లార్జ్ సైజ్డ్ కో–ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ (నెం: 661)లో గతంలో ఒక రుణం తీసుకు న్నాను. ఆ రుణానికి సంబంధించిన అసలు, వడ్డీ మొత్తాన్ని నిబం ధనల ప్రకారం పూర్తిగా చెల్లించేశాను. ప్రస్తుతం తన లోన్ ఖాతా పూర్తిగా క్లోజ్ అయింది. అయితే ఈ సొసైటీలో జరిగిన కొన్ని ఆర్థిక అక్రమాలు, మోసాల కారణంగా తనకు ప్రభుత్వం నుంచి రావలసిన సబ్సిడీ సొమ్ము ఇప్పటివరకు తన ఖాతాలో జమ కాలేదు. తన బాధ్యతగా లోన్ సకాలంలో కట్టినప్పటికీ, సొసైటీలో జరిగిన పొరపాట్ల వల్ల తనకు రావాల్సిన ప్రయోజనం అందకపోవ డం చాలా ఆర్థిక ఇబ్బందిని కలిగిస్తోంది. ఈ విషయంపై విచారణ జరిపి సదరు సొసైటీలో జరిగిన మోసానికి బాధ్యులైన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

### భూమిని తమ పేరుపై నమోదు చేయాలి

అల్లూరి సీతారామరాజు జిల్లా అడ్డతీగల మండలం గొంటువా నిపాలెం గ్రామానికి చెందిన సత్యనారాయణ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. 1989 నవంబర్ 25న తమ గ్రామంలో పోలీసు లు, నక్సలైట్ల మధ్య భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. ఆ సమయంలో తుపాకీ గుండ్లు తమ ఇంటి తలుపుల నుంచి దూసుకువచ్చి తన తల్లి తలకు తగిలాయి. ఆ భయంకర ఘటనతో తమ కుటుంబం ప్రాణభయంతో కట్టుబట్టలతో ఊరు విడిచి వలస వెళ్లింది. రాజవొమ్మంగి మండలం వంచంగి, మండంగి, కొండలింగంపల్లి గ్రామాల్లో తమ తండ్రి అప్పారావు, తల్లి వెంకాయమ్మ పేరుతో ఉన్న వివిధ సర్వే నంబర్లలో దాదాపు 21.73 ఎకరాల భూమిని వదులుకోవాల్సి వచ్చింది. తరువాతి కాలంలో ప్రభుత్వం ఈ భూములను 1/70 ఏజెన్సీ చట్టం ప్రకారం ఇతరులకు పంపిణీ చేసింది. విషయాన్ని పరిశీలించి సమస్యను పరిష్కరించాలని కోరాడు.

### స్థలాన్ని కబ్జా చేశారు

గుంటూరుకు చెందిన నాంచారమ్మ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామం పరిధిలో 6 సెంట్ల ఇంటి స్థలం కలదు. ఆ స్థలానికి సంబంధించి తన వద్ద అన్ని చట్టబద్ధమైన పత్రాలు ఉన్నాయి. అయితే కొంతమంది వ్యక్తులు తన స్థలాన్ని అక్రమంగా కబ్జా చేశారు. తన స్థలంలోకి నన్ను వెళ్లనివ్వకుండా అడ్డుకుంటూ ఇబ్బందులకు గురిచేస్తున్నారు. తన సొంత ఆస్తిని దౌర్జన్యంగా ఆక్రమించుకోవడం వల్ల మానసికంగా ఆర్థికంగా చాలా ఆందోళన చెందుతున్నాను. వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

### 94 ఎకరాల భూమి ఆక్రమించుకున్నారు

సత్యసాయి జిల్లా చెన్నై కొత్తపల్లి మండలం మేడాపురం గ్రామానికి చెందిన నాగరాజు గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ తాత ముత్తాతల నుంచి తమకు సంక్రమించిన పిత్రార్జిత భూమి ఉంది. సర్వే నంబర్లు 9, 10, 11, 12, 13, 14, 15, 16, 25, 26, 27, 28, 29, 30, 31, 35, 44, 45, 115, 127, 150, 222, 223, 232, 333, 366, 367, 369, 370, 868, 886, 888 ఇతర నెంబర్లలో కలిపి మొత్తం సుమా రు 94.00 ఎకరాల భూమి తమ కుటుంబసభ్యులైన రెలిప్పగారి సుబ్బమ్మ, వెంకటమ్మ, కదిరప్ప, సుబ్బన్నల పేరు మీద ఉంది. ఈ భూమిని గ్రామానికి చెందిన డబ్బరేకుల భయ్యన్న అనే వ్యక్తి తన దిగా చెప్పుకుంటూ దౌర్జన్యంగా ఆక్రమించుకున్నాడు. ఈ క్రమం లో ఇటీవల బాలప్ప అనే వ్యక్తి పొలంలోని చింతమాను కొట్టడాని కి వెళ్లగా భయ్యన్న అడ్డుకుని దాడికి పాల్పడ్డాడు. వారిపై చర్యలు తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు.

చైతన్యరథం

# ఐదేళ్లు రైల్వేజోన్ ఎందుకు సాధించలేదు?

## జగన్ అండ్ కో క్రెడిట్ చోరీకి పాల్పడుతున్నారు : టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు



విశాఖపట్నం(చైతన్యరథం): ఐదేళ్లు అధికారంలో ఉన్న వైసీపీ అధినేత జగన్‌రెడ్డి రైల్వేజోన్ ఎందుకు సాధించలేకపోయారంటూ టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ధ్వజమెత్తారు. విశాఖ పట్నం రైల్వేజోన్ విషయంలో వైసీపీ క్రెడిట్ చోరీకి పాల్పడుతోం దని ధ్వజమెత్తారు. రాజకీయ లబ్ధి కోసమే జగన్ అండ్ కో లేనిపోని విమర్శలు చేస్తున్నారని ఆగ్రహించారు. రైల్వేజోన్ సాధనకు కృషిచేసిన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్‌కు ధన్యవాదాలు తెలిపారు. బుధవా రం విశాఖపట్నంలో పల్లా శ్రీనివాసరావు పర్యటించి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. 2019 నుంచి ఐదేళ్ల పాటు వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు జగన్ అండ్ కో ఎందుకు ప్రత్యేక రైల్వే జోన్‌ను సాధించలేకపోయారు? అని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైల్వేజోన్ సాధించుకున్న విషయం అందరికీ అర్థమైందని చెప్పుకొచ్చారు. కేంద్రప్రభుత్వం దక్షిణ కోస్తా రైల్వేజోన్‌కు సంబంధించి గెజిట్ నోటిఫికేషన్ ఇవ్వడం చాలా సంతోషమని అన్నారు. ఇది ఆంధ్రప్రదేశ్ చరిత్రలో నిలిచి పోయే ఘట్టమని.. విశాఖ కేంద్రంగా రైల్వేజోన్ కావాలన్న ఉత్తరాంధ్ర ప్రజల కల ఫలించిందని చెప్పారు. జూన్ 1 నుంచి కార్యకలాపాలు ప్రారంభించడం చాలా ఆనందంగా ఉందని తెలి పారు. కేంద్రం సహకారంతోనే ప్రత్యేక రైల్వేజోన్‌ను సాధించుకు న్నామని పేర్కొన్నారు.



## ఎన్టీఆర్ వేసిన పునాదులతోనే టీడీపీ జెండా రెపరెపలాడుతోంది

**- ఎన్టీఆర్ అడుగుజాడల్లో చంద్రబాబు, లోకేష్**

**- మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి**

**- ఒంగోలు పార్టీ కార్యాలయానికి భూమిపూజ**

ఒంగోలు (చైతన్యరథం): అన్న ఎన్టీఆర్ వేసిన పునాదులతో 44 ఏళ్ల నుంచి టీడీపీ జెండా రెపరెపలాడుతోందని మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి అన్నారు. బుధవారం ఒంగోలు టీడీపీ పార్లమెంట్ నూతన కార్యాలయానికి భూమిపూజ చేశారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు, టీడీపీ నాయకుల తో కలసి మంత్రి స్వామి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్న ఎన్టీఆర్ వేసిన పునాదులతో 44 ఏళ్ల నుంచి టీడీపీ జెండా రెపరెపలాడుతోంది. ఎన్టీఆర్ అడుగు జాడల్లో నడుస్తూ చంద్రబాబు, లోకేష్ పార్టీని మరింత బలోపేతం చేస్తున్నారు. ప్రజా సంక్షేమం, సామాజిక న్యాయం కోసం టీడీపీ పని చేస్తోంది. టీడీపీ ఆవిర్భావంతోనే సమాజంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయి. వెలిగొండ పూర్తికాకుండానే జాతికి అంకి తం చేసి జగన్ ప్రజలను మోసం చేశారు. జగన్ చేసిన మోసాన్ని వైసీపీ నేతలే స్వయంగా ఒప్పుకున్నారు. రాజకీయాల్లో విలువలు లేని పార్టీ వైసీపీ అని ఎద్దేవా చేశారు.

## యంత్ర పరికరాలకు దరఖాస్తు చేసుకోవాలి

**మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి**



కొండపి(చైతన్యరథం): నియోజకవర్గంలోని అర్హులైన రైతులు వ్యవసాయ యంత్ర పరికరాల కోసం దరఖాస్తులు చేసుకోవాలని మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి తెలిపారు. వ్యవసాయ శాఖ ఎస్ఎంఏఎం స్కీమ్ కింద 2026-27 సంవత్సరానికి వ్యవసాయ యంత్ర పరికరాలకు కొండపి నియోజకవర్గానికి మొత్తం రూ.88.14 లక్షలు మంజూరు అయ్యాయని మంత్రి తెలిపారు. ఆసక్తి కలిగిన రైతులు మే 19 లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రైతుల సంక్షేమమే ద్యేయం గా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు టెక్నాలజీని ఉపయోగించి రైతులకు అండగా ఉంటున్నామని చెప్పారు.

## ఆప్కో నుంచి పట్టువస్త్రాల కొనుగోలు

**- మాడవీధులు, కూడళ్లకు భక్తాగ్రేసుల పేర్లు**

**- టీటీడీ సమావేశంలో కీలక నిర్ణయాలు**



తిరుమల(చైతన్యరథం): టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు అధ్యక్షతన తితిదే పాలక మండలి సమావేశం బుధవారం జరిగింది. ఈ సమావేశంలో 82 అంశాలపై చర్చించారు. తిరుమలలోని ఆళ్వార్ కూడలి నుంచి బాలగంగమ్మ కూడలి వరకు శౌచాలయాల నిర్మాణాలకు రూ.4.54 కోట్ల నిధుల మంజూరు.. శ్రీవారి ఆలయ మాడ వీధులు, రహదారులు, కూడళ్లకు 51 మంది భక్తాగ్రేసుల పేర్లు పెట్టాలని నిర్ణయించారు. గోగర్భం డ్యామ్ నుంచి ఫిల్టర్ హౌస్ వరకు రూ.6 కోట్లతో పైపులైన్లు, రూ.44.2 కోట్లతో ఏపీకి చెందిన ఆప్కో, తమిళనాడుకు చెందిన కో ఆప్ టెక్స్ సంస్థల నుంచి పట్టు వస్త్రాలు కొనుగోలు చేయాలని నిర్ణయించారు.. అదేవిధంగా తమిళనాడు రాష్ట్రం కోయంబత్తూరులోని జీ- స్క్వేర్ సంస్థ తితిదే పేరిట రిజిస్టర్ చేసిన 19.49 ఎకరాల స్థలాన్ని స్వాధీనం చేసుకునేందుకు పాలక మండలి సభ్యు లు ఆమోదం తెలిపారు. రాష్ట్ర రాజధాని అమరావతిలోని శ్రీవారి ఆలయంలో నూతన మండపాల నిర్మాణానికి రూ.36.9 కోట్ల నిధులు మంజూరు చేయనున్నారు. తిరుమల ఆళ్వార్ ట్యాంక్ అతిథి గృహం సర్కిల్ నుంచి బాట గంగమ్మ సర్కిల్ వరకు ఉన్న సర్వదర్శనం క్యూలైన్లలో రూ.4.55 కోట్లతో అదనపు మరుగు దొడ్లు నిర్మించేందుకు ఆమోదం తెలిపారు. టీటీడీ బోర్డు విద్యా కమిటీ ఇచ్చిన నివేదిక మేరకు టీటీడీ విద్యాసంస్థలలో అత్యాధునిక మౌలికవసతుల ఏర్పాటుకు అదనంగా రూ.43.40కోట్లు మంజూరుకు ఆమోదం తెలిపారు. ఇప్పటికే గత బోర్డు సమావేశంలో రూ.118కోట్లు కేటాయించిన విషయం తెలిసిందే. మొత్తం కలిపి రూ.161.40కోట్లు కేటా యించినట్లు తెలిపారు. అల్లూరు సీతారామరాజు జిల్లా పాడేరు మండలంలో ని వర్ధనపల్లి గ్రామంలో శివాలయం నిర్మాణానికి రూ.55 లక్షలు ఆర్థిక సాయం అందిం చేందుకు నిర్ణయించారు. సనాతన ధర్మాన్ని మరింత వ్యాప్తి చేసేందుకు తలపెట్ట "అక్షర గోవిందం" కార్యక్రమంలో పాల్గొనే చిన్న పిల్లలకు పంపిణీ చేసే కిట్స్‌ను ఉచితంగా అందించేందుకు నిర్ణయం తీసుకు న్నారు. మహారాష్ట్రలోని నవీ ముంబైలో టీటీడీ నూతనంగా నిర్మించిన శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో త్వరలో మహా సంప్రోక్షణ జరుగనున్న నేపథ్యంలో అవసరమైన సిబ్బందిని కాంట్రాక్ట్ / ఔట్ సోర్సింగ్ పద్ధతిలో నియామకానికి ప్రభుత్వ అనుమతి కోసం నివేదించనున్నట్లు తెలిపారు.

**ముంబైలో పదావతి అమ్మవారి ఆలయ నిర్మాణం**

ముంబైలో పదావతి అమ్మవారి ఆలయ నిర్మాణానికి అయ్యే ఖర్చును బోర్డు సభ్యులు సౌరబ్ బోరా భరించేందుకు ముందుకు వచ్చినట్లు తెలిపారు. తిరుమలలోని వరాహస్వామి విశ్రాంతి భవ నం-1లో రూ.3.61 కోట్లతో పలు అభివృద్ధి పనులకు ఆమోదం తెలిపారు. తిరుపతిలోని అలిపిరి వద్ద రూ.4.75 కోట్లతో శ్రీ శ్రీనివాస దివ్యానుగ్రహ హోమం కోసం యాగశాల నిర్మించేందుకు నిర్ణయం తీసుకున్నారు. గుంటూరు జిల్లాలోని తుళ్ళూరు మండ లంలో ఉన్న అనంతవరంలో ఉన్న శ్రీ వేంకటే శ్వరస్వామి ఆలయంలో రూ.2.71 కోట్లతో రాజ గోపురం నిర్మాణానికి ఆమోదం తెలిపారు. సత్యసాయి జిల్లా లేపాక్షిలో నూతన కల్యాణ మండపం నిర్మించేందుకు ఆమోదం తెలిపారు. ఖమ్మంలో శ్రీవారి ఆలయ నిర్మాణానికి తెలంగాణ ప్రభుత్వం కేటాయించిన 20 ఎకరాల స్థలాన్ని టీటీడీ స్వాధీనం చేసుకుని ఆలయం నిర్మించేం దుకు నిర్ణయించారు. ప్రభుత్వ నిబంధనలను అనుసరించి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న ఆలయాలకు ధూప, దీప, నైవేద్యాలకు ప్రస్తుతం ఇస్తున్న రూ.5000 నుంచి రూ.10,000కు పెంచేందుకు నిర్ణయం తీసుకున్నారు. శ్రవణం ప్రాజెక్టులో శిక్షణ పొందుతున్న వినికిడి లోపం గల 150 మంది పిల్లలకు ఉచితంగా వినికిడి యంత్రాలు ఇవ్వాలని నిర్ణయించారు.

## నాలుగు లైన్లుగా గుంతకల్లు - వాడి రైల్వే మార్గం

- **వయా ఆదోని, మంత్రాలయం లైన్ క్వాడ్రాప్లింగ్**
- **ఈ మార్గం అభివృద్ధికి రూ.4,758 కోట్లు విడుదల**
- **కేంద్ర క్యాబినెట్ సమావేశంలో కీలక నిర్ణయం**
- **సీమ జిల్లాలు-కర్ణాటక మధ్య రైల్వే కనెక్టివిటీ**




కర్నూలు(చైతన్యరథం): గుంతకల్లు-వాడి వయా ఆదోని, మంత్రాలయం రైల్వే మార్గం అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ప్రయాణికులు, సరుకులు (గూడ్స్) రవాణాకు వేరువేరు మార్గాలు (నాలుగు లైన్లు) ఏర్పాటు చేయనున్నారు. ప్రస్తుతం డబ్లింగ్ రైలు మార్గం ఉంది. డబ్లింగ్ లైన్లను క్వాడ్రాప్లింగ్ (నాలుగు లైన్లు)గా చేయడానికి రైల్వే శాఖ ప్రతిపాదనలు పంపింది. మంగళవారం ప్రధాని మోదీ అధ్యక్షతన ఢిల్లీలో జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో రూ.4,758 కోట్లు విడుదల చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. జిల్లాలో చిప్పగిరి మండలం నంచర్ల నుంచి మంత్రాలయం మండలం తుంగభద్ర (మంత్రాలయం రోడ్) స్టేషన్ వరకు దాదాపు 95 కిలోమీటర్లు ఈ రైల్వేలైన్ ఉంది. నంచర్ల, నేమకల్లు, మొలగవల్లి, ఆస్పరి, నగనూరు, ఆదోని, ఇస్వీ, కుప్పగల్లు, కోసిగి, ఐరంగల్, మంత్రాలయం రోడ్డు (తుంగభద్ర) రైల్వే స్టేషన్లు ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం వల్ల డబు ల్ లైన్.. నాలుగు లైన్లుగా మారబోతోంది. ముంబై-చెన్నై వయా ఆదోని, గుంతకల్లు మధ్య ట్రాఫిక్ రద్దీ తగ్గించి ప్రయాణం వేగవంతం కానుంది. ఇటీవలే ఈ ప్రాజెక్టు డీపీఆర్‌ను దక్షిణ మధ్య రైల్వే శాఖ గుంతకల్లు డివిజన్ ఇంజనీర్లు కేంద్ర రైల్వే శాఖకు పంపించారు. పరిశీలించిన కేంద్రం నిధులు విడుదల చేయడంతో.. సీమ జిల్లాలు, కర్ణాటక మధ్య రైల్వే కనెక్టివిటీ బలోపేతం కానుంది.

**సరుకు రవాణా ఇక సులభం**

గుంతకల్లు- వాడీ వయా జంక్షన్ల మధ్య 230 కిలోమీటర్లు డబ్లింగ్ రైల్వే మార్గం ఉంది. ప్రయాణికుల రైళ్లతో పాటు సరుకు రవాణా రైళ్ల రాకపోకలు భారీగా పెరిగాయి. దీంతో ట్రాఫిక్ కంట్రోల్ చేయడం కోసం, రైళ్ల క్రాసింగ్ కోసం మధ్యలో రైళ్లను ఆపేయాల్సి వస్తుంది. దీంతో సకాలంలో సరుకు రవాణా జరగడం లేదు. రాయలసీమ జిల్లాల నుంచి వివిధ ప్రాంతాలకు ఐరన్, సిమెంట్, గ్రానైట్, బాక్సైట్ ఖనిజాలను రవాణా చేస్తుంది. అదే క్రమంలో చెన్నై, ముంబై మధ్య సరుకు రవాణా మెరుగుపరచడం ద్వారా లాభాలను అర్జించాలని రైల్వేశాఖ భావిస్తోంది. అందులో భాగంగా గతేడాది డిసెంబరులో పీఎం గతిశక్తి ఆధ్వర్యంలో సమావేశమైన ఎన్‌పీజీ దేశంలో ఏడు ప్రధాన రైలు మార్గాలను నాలుగు లైన్లుగా మార్చడానికి ఆమోదం తెలిపింది. అందులో ఒకటి గుంతకల్లు- వాడి వయా ఆదోని, మంత్రాలయం రోడ్డు రైలుమార్గం ఒకటి.. జిల్లా నంచర్ల నుంచి మంత్రాలయం రోడ్ స్టేషన్ వరకు 95 కిలోమీటర్లు రైలు మార్గం.. ఆదోని, మంత్రాల యం రోడ్ ప్రధాన స్టేషన్లు.. మరో పది స్టేషన్లు అభివృద్ధి జరుగుతుంది. పశ్చిమ ప్రాంతంలో రైల్వే రవాణా సౌకర్యం మెరు గుపడుతుందని రైల్వే అధికారులు చెబుతున్నారు.

# మహానాడు పనులకు భూమిపూజ

**- సమన్వయంతో విజయవంతం చేస్తాం**
**- మంత్రులు ఆనం, పొంగూరు నారాయణ**



నెల్లూరు(చైతన్యరథం): జిల్లాలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న పసుపు పండుగ మహానాడు పనులకు బుధవా రం కోవూరు నియోజకవర్గం కొడవలూరు మండలం రేగడి చెలిక ఇఫ్కో కిసాన్ సెజ్‌లో భూమిపూజ జరిగింది. ముందుగా టెంకాయ కొట్టి ప్రారంభించిన భూమిపూజలో వెంకటగిరి నుంచి తెచ్చిన పోలేరమ్మ వారి కుంకుమ, పెంచలకోన గంధంను సమర్పించా రు. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడు తూ జిల్లాలో ప్రతిష్టాత్మకంగా మహానాడు నిర్వహిస్తామని తెలిపా రు. మూడురోజుల పాటు రాష్ట్ర నేతలందరూ జిల్లాలోనే ఉంటారని తెలిపారు. భవిష్యత్తుతరాలకు ఉపయోగపడేలా తీర్మానాలు ఉంటా యన్నారు. మొదటి రెండురోజులు 20 వేల మంది డెలిగేట్స్ వస్తారని.. మూడో రోజు బహిరంగ సభ ఉంటుందని వెల్లడించా రు. బహిరంగ సభకు 7 లక్షలకు పైగా కార్యకర్తలు వస్తారని అంచనా వేస్తున్నామన్నారు. మంత్రి పొంగూరు నారాయణ మాట్లాడుతూ నెల్లూరులో మొదటిసారి మహానాడు నిర్వహిస్తు న్నామని తెలిపారు. ఇఫ్కో కిసాన్ సెజ్‌లో 2200 ఎకరాల స్థలం ఉందని.. పార్కింగ్, ట్రాఫిక్ సమస్యలు ఉండవని అన్నారు. పార్టీ క్యాడర్‌లో నూతనోత్సాహం కనిపిస్తోందన్నారు. మూడురోజుల పాటు జరిగే మహానాడులో ఎన్నో కీలక నిర్ణయాలు తీసుకుంటా రని తెలిపారు. అందరినీ సమన్వయం చేస్తూ సమష్టి కృషితో మహానాడును విజయవంతం చేస్తామని మంత్రి వెల్లడించారు. టీడీపీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర మాట్లాడుతూ మే 27, 28, 29 తేదీలలో మహానాడును నెల్లూరు జిల్లాలో నిర్వహిం చాలని నిర్ణయం తీసుకున్న తెలుగుదేశం పార్టీ అధిష్టానానికి నెల్లూ రు జిల్లా పార్టీ తరపున కృతజ్ఞతలు తెలిపారు. అందరి సహకా రంతో మహా నాడును విజయవంతం చేస్తామని తెలిపారు. మహా నాడు విజయవంతం చేసేందుకు అవసరమైన సహాయ సహకారా లు అందించేందుకు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి సిద్ధంగా ఉన్నారన్నారు. పార్టీ నియమించే కమిటీలతో పాటు ప్రజాప్రతినిధులు, జిల్లా పార్టీ యంత్రాంగంతో కలిసి సమష్టిగా మహానాడును ప్రతిష్టాత్మ కంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ నుంచి ముఖ్యఅతిథులుగా సీడ్ డెవలప్‌మెంట్ కార్పొ రేషన్ చైర్మన్ గుణపాటి దీపక్‌రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ భూమిపూజ కార్యక్రమంలో నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, కురుగొండ్ల రామకృష్ణ, కావ్య కృష్ణారెడ్డి, కాకర్ల సురేష్, పాశం సునీల్‌కుమార్, టీడీపీ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి, ఏపీ ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ అథారిటీ చైర్మన్ జెడ్.శివప్రసాద్, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీని వాసులురెడ్డి, రాష్ట్ర వేతనాల కమిటీ చైర్మన్ పెళ్లకూరు శ్రీనివాసులు రెడ్డి, మేయర్ దేవరకొండ సుజాత, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి,డిప్యూటీ మేయర్ తహసీన్, పరసారత్నం, తాళ్లపాక రమేష్ రెడ్డి, తాళ్లపాక అనురాధ, వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి, జెన్ని రవణయ్య, చెంచల బాబు యాదవ్, ముప్పాళ్ల విజేత, పనబాక భూలక్ష్మి, మామిడాల మధు, కేతంరెడ్డి వినోద్‌రెడ్డి, మలిశెట్టి వెంకటేశ్వర్లు, పోతుగంటి అలేఖ్య, తదితరులు పాల్గొన్నారు.

## అహోబిళం లక్ష్మీనరసింహుడికి పట్టువస్త్రాలు


**- దర్శించుకున్న ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్**
**- పాల్గొన్న ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు**



ఉరవకొండ (చైతన్యరథం): మండలం అహోబిళం లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా బుధవారం ఉదయం ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ముందుగా ఆలయానికి చేరుకున్న పయ్యావుల కేశవ్, ప్రభుత్వ విప్ రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులుకు ఈవో, అర్చకులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. అనంతరం వారు స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రికి ఆలయ ఆర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు. స్వామివారి పలికి సేవలో మంత్రి పాల్గొన్నారు. అనంతరం ఆశేష జన సందోహం మధ్య మడుగు తేరు రథోత్సవంలో పాల్గొన్నారు.

## పవన్‌కళ్యాణ్ చొరవతో శివయ్యకు ఆలయం

- రూ.55 లక్షలతో వర్తనపల్లిలో పునర్నిర్మాణం
- పాడేరు పర్యటనలో ఉపముఖ్యమంత్రి దృష్టికి సమస్య
- శిథిలావస్థకు చేరిన ఆలయ పునరుద్ధరణకు హామీ
- ఆలయ పునరుద్ధరణకు వెంటనే టీటీడీకీ లేఖ
- శివాలయంతో పాటు విగ్రహాల ఏర్పాటుకు నిధులు



అమరావతి(చైతన్యరథం): ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ చొరవతో శిథిలావస్థకు చేరిన శివాలయం పునర్నిర్మాణం కానుం ది. అల్లూరి జిల్లా, పాడేరు నియోజకవర్గం పరిధిలోని మారుమూల గ్రామం వర్తనపల్లిలోని శివాలయం పునరుద్ధరణకు టీటీడీ నిధులు మంజూరు చేసింది. పవన్‌కళ్యాణ్ విన్నపం మేరకు రూ.55 లక్షల నిధులు మంజూరు చేస్తూ టీటీడీ పాలకమండలి ఉత్తర్వులు జారీ చేసింది. గత మార్చి 14న అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ప్రాంత పర్యటనలో భాగంగా వర్తనపల్లి గ్రామాన్ని పవన్ సందర్శిం చారు. గ్రామంలో రోడ్లు, డ్రెయిన్లు పరిశీలిస్తున్న సమయంలో శివాలయాన్ని సందర్శించాలని స్థానికులు కోరారు. భక్తుల కోరిక మేరకు స్వామి వారి దర్శనానికి వెళ్లిన పవన్‌కళ్యాణ్ శివాలయం శిథిలావస్థకు చేరడాన్ని గమనించారు. మూడు దశాబ్దాల క్రితం నిర్మించిన ఈ ఆలయ పునర్నిర్మాణానికి సహకరించాలని గ్రామస్తు లు కోరగా టీటీడీ సహకారంతో శివాలయం అభివృద్ధికి హామీ ఇచ్చారు. పర్యటన ముగిసిన వెంటనే వర్తనపల్లి శివాలయం నిర్మాణం కోసం టీటీడీకి లేఖ రాశారు. ఆ ప్రాంత భక్తుల ఆకాంక్షలను దృష్టిలో పెట్టుకుని పునరుద్ధరణ పనులు చేపట్టాలని లేఖలో పేర్కొన్నారు. తక్షణం టీటీడీ సాంకేతిక బృందం వర్తన పల్లిలో పర్యటించింది. గ్రామస్తుల అభిమతం మేరకు శివాలయం పునర్ని ర్మాణంతో పాటు సింహవాహనంతో కూడిన అమ్మవారి విగ్రహం, మూషిక వాహనంతో కూడిన గణపతి విగ్రహం, నెమలి వాహనంతో కూడిన సుబ్ర హ్మణ్యస్వామి విగ్రహం, ధ్వజస్తంభం ఏర్పాటుకు అంచనాలు రూపొందిం చింది. వీటితో పాటు భక్తులు సేదతీరేం దుకు బెంచీలు, బోర్ వెల్‌తో కూడిన తాగునీటి సౌకర్యం, మైక్ సిస్టం తదితర సౌకర్యాలు కూడా వర్తన పల్లి శివాలయంలో ఏర్పాటు చేసేందుకు టీటీడీ ముందుకు వచ్చింది. ఆలయ పునర్నిర్మాణం కోసం సహకారం అందించిన సీఎం చంద్రబాబు, టీటీడీ పాలక మండలి చైర్మన్ బి.ఆర్.నాయుడు, పాలక మండలి సభ్యులకు, టీటీడీ అధికారులకు పవన్‌కళ్యాణ్ ధన్యవాదాలు తెలిపారు.

## ఉత్తరాంధ్ర ప్రజల కల నెరవేరింది

**- రైల్వేజోన్ సాధనలో చంద్రబాబు కీలక పాత్ర**
**- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్**



విశాఖపట్నం(చైతన్యరథం): రైల్వే జోన్‌తో ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల స్వప్నం నెరవేరిందని ఏపీ బీజేపీ చీఫ్ మాధవ్ పేర్కొ న్నారు. విశాఖపట్నం కేంద్రంగా రైల్వే జోన్ ఏర్పాటు అంశంపై ఆయన స్పందించారు. విశాఖపట్నంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో రైల్వే జోన్ ఏర్పాటుకు అవసరమైన భూమిని అందించడంలో తీవ్ర జాప్యం జరిగింది. ఈ సుదీర్ఘ ప్రక్రియలో ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ప్రతిష్టాత్మక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ జోన్ సాధనలో ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా కీలక పాత్ర పోషించారని పేర్కొంటూ కృతజ్ఞతలు తెలిపారు. ఒకప్పుడు పీయూష్ గోయల్ మాట్లాడుతూ తెలంగాణ ఇవ్వడం సులువు..కానీ రైల్వేజోన్ ఇవ్వడం కష్టమని చెప్పారు. అమరావతి రాజధానికి ఏ విధంగా గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేశారో..అదే తరహాలో రైల్వే జోన్‌కు కూడా గెజిట్ నోటిఫికేషన్ వచ్చింది. రైల్వేజోన్ విషయంలో ప్రతిపక్షాలు అనవసర రాద్ధాంతం చేస్తున్నాయి. ప్రభుత్వం మంచి చేసినా వైసీపీ, వామపక్షాలు గుర్తించడం లేదు. ఈ నెల 10వ తేదీ తర్వాత రాజకీయాల్లో మార్పులు రాబోతున్నాయి. తెలంగాణలో ప్రధాని నరేంద్ర మోదీ ర్యాలీకి సన్నాహాలు చేస్తున్నాం. త్వరలోనే తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో బీజేపీ ప్రభుత్వాలు ఏర్పడతాయని పేర్కొన్నారు.

## కామధేను బ్రీడింగ్ సెంటర్ అభివృద్ధికి ప్రణాళిక

***జాతీయ స్థాయిలో ఆదర్శక్షేత్రంగా తయారు చేస్తాం: దేవాదాయ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి***



కావలి(చైతన్యరథం): స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో కొండాపురం మండలంలోని చింతలదేవి జాతీయ కామధేను పశుగణాభివృద్ధి సంస్థ అభివృద్ధిపై కావలి, ఉదయగిరి ఎమ్మెల్యేలు దగుమాటి వెంకటకృష్ణారెడ్డి, కాకర్ల సురేష్‌తో కలిసి పశు సంవర్ధక శాఖ అధికారులతో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ప్రత్యేకంగా సమావేశమయ్యారు. బ్రీడింగ్ సెంటర్ ప్రస్తుత స్థితిగతులు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులను పశుసంవర్ధక శాఖ ఇన్‌చార్జి జాయింట్ డైరెక్టర్ వివరించారు. మౌలిక వసతులు పనుల పురోగతి కోసం ఏపీఎస్‌ఐడీసీ మేనేజింగ్ డైరెక్టర్ తిరుమలరావు, పశు సంవర్ధక శాఖ డైరెక్టర్, రూరల్ వాటర్ సప్లై అధికారులతో మంత్రి ఆనం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చింతలదేవి పశుగణాభివృద్ధి కేంద్రాన్ని జాతీయ స్థాయిలో ఆదర్శ క్షేత్రంగా తయారు చేస్తామని తెలిపారు. 500 ఎకరాల్లో గల ఈ క్షేత్రాన్ని అద్భుతంగా అభివృద్ధి చేసి మేలు జాతి పశు సంపదను ఉత్పత్తి చేసి పాడి పరిశ్రమ అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని వివరించారు. ప్రస్తుతం 19 రకాల జాతుల పశువులు (గోవులు, ఎద్దులు) ఈ క్షేత్రంలో సంరక్షణలో ఉన్నాయి.. వీటిని కాపాడుకుంటూ దేశీయ పశు జాతుల సంరక్షణ, అభివృద్ధి, పాలు ఉత్పత్తి, ఉత్పాదకత పెంపు, ఉన్నత జన్యు లక్షణాల అభివృ ద్ధికి వేగంగా చర్యలు తీసుకుంటామని వివరించారు. బ్రీడింగ్ సెంటర్‌కు నీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారిస్తామని చెప్పారు. జాతీయస్థాయిలో ఈ బ్రీడింగ్ సెంటర్‌కు మంచి గుర్తింపు తీసు కొచ్చేందుకు పాడి పరిశ్రమ అభివృద్ధి, పాడి రైతుల సంక్షేమా నికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని పేర్కొన్నారు. త్వరలోనే ఒక యాక్షన్ ప్లాన్ తయారుచేసి ఈ క్షేత్రం అభివృద్ధికి నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు.

# శ్రామికులతో కలిసి మట్టి పని చేసిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని

- గ్రామ అభివృద్ధిలో శ్రామికుల పాత్ర వెలకట్టలేనిది
- ఎండల దృష్ట్యా శ్రామికులకు తగిన వసతులు కల్పించాలి



దెందులూరు (చైతన్యరథం): ప్రజల మనిషిగా, క్షేత్రస్థాయి కార్యకర్తగా దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ మరోసారి తన నిరాడంబరతను చాటుకున్నారు. బుధవారం పెదవేగి మండలం విజయరాయి గ్రామంలో, అలాగే ఏలూరు రూరల్ మండలం చాటపర్రు గ్రామాల్లో పర్యటించిన ఆయన, అక్కడ ఉపాధి హామీ పనుల్లో నిమగ్నమైన శ్రామికులను ఆత్మీయంగా పలకరించారు. కేవలం పలకరించడమే కాకుండా, స్వయంగా పార పట్టి శ్రామికులతో కలిసి కాసేపు మట్టి పని చేసి అందరినీ ఆశ్చర్యపరిచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... "గ్రామాల అభివృద్ధిలో, మౌలిక వసతుల కల్పనలో ఉపాధి హామీ శ్రామికుల కష్టం ఎంతో విలువైనదని కొనియాడారు. కూటమి ప్రభుత్వం కార్మికుల పక్షపాతి అని, శ్రామికులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు." ఎమ్మెల్యే స్వయంగా తమతో కలిసి పని చేయడంతో ఉపాధి హామీ శ్రామికులు ఎంతో ఉత్సాహాన్ని పొందారు. తమ కష్టాన్ని గుర్తించి మమేకమైన ఎమ్మెల్యేపై వారు ఆత్మీయంగా కృతజ్ఞతలు తెలిపారు. తీవ్రమైన వేసవి ఎండల దృష్ట్యా శ్రామికుల ఆరోగ్యం పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సూచించారు. "వేసవి తాపం వల్ల శ్రామికులు డీహైడ్రేషన్ బారిన పడకుండా పని ప్రదేశాల్లో మంచినీరు, ఇతర అవసరతలు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. పర్యవేక్షకులు ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిస్థితిని సమీక్షించాలని హితవు పలికారు." శ్రామికుల మధ్య సామాన్యుడిలా కలిసిపోయి వారు పడుతున్న కష్టాన్ని అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే చింతమనేని తీరు నియోజకవర్గవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఈ కార్యక్రమంలో స్థానిక అధికారులు, కూటమి నాయకులు మరియు పెద్ద సంఖ్యలో ఉపాధి హామీ శ్రామికులు పాల్గొన్నారు.

# నాదెండ్ల భాస్కరరావుకి ప్రముఖుల నివాళులు



విజయవాడ (చైతన్యరథం): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కరరావు చిత్రపటానికి పలువురు ప్రముఖులు నివాళులు అర్పించారు. బుధవారం హైదరాబాద్‌లోని నివాసంలో విజయవాడ ఈస్ట్ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావు, మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న దివంగత మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కరరావు చిత్రపటానికి పుష్పాంజలి సమర్పించారు. ఆయన కుమారులు ఏపీ ఆహార, పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రినాదెండ్ల మనోహర్‌ని పరామర్శించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# మైనార్టీల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

- మైనార్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ మహ్మద్ నసీర్ స్పష్టం

గుంటూరు (చైతన్యరథం): రాష్ట్రంలో మైనారిటీల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మైనార్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ మహ్మద్ నసీర్ స్పష్టం చేశారు. బుధవారం రాజధాని అమరావతిలోని ఏపీ అసెంబ్లీలో మైనార్టీస్ సంక్షేమ కమిటీ చైర్మన్ మహ్మద్ నసీర్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మహ్మద్ నసీర్ మాట్లాడుతూ.. విద్య, ఆరోగ్యం, ఉపాధి రంగాల్లో మైనారిటీలకు ప్రాధాన్యం కల్పిస్తామన్నారు. పీఎంజేవీవై కింద రూ.275 కోట్ల నిధుల విడుదల చేసినట్లు చెప్పారు. మైనారిటీల అభివృద్ధికి రూ.1000 కోట్ల డీపీఆర్‌లు సిద్ధం చేశామని పేర్కొన్నారు. గుంటూరు, నంద్యాలలో అభివృద్ధి పనులకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. ఇమామ్, మౌజన్ల బకాయి గౌరవ వేతనాల విడుదల చేసినట్లు ఆయన వివరించారు. అర్హులైన వారికి కొత్తగా గౌరవ వేతనాల ప్రతిపాదనలు పరిశీలిస్తున్నట్లు తెలిపారు. ప్రార్థనాలయాలకు పొజిషన్ సర్టిఫికెట్స్‌పైనా చర్యలు తీసుకుంటామన్నారు. ముస్లిం మహిళల సాధికారతకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నామని చెప్పారు. మైనారిటీలలో స్కిల్ డెవలప్‌మెంట్ కోసం రూ.20 కోట్ల నిధులు కేటాయించామన్నారు. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే మైనారిటీ విద్యార్థులకు ఉచితంగా శిక్షణ ఇస్తామని చైర్మన్ మహ్మద్ నసీర్ తెలిపారు. మైనారిటీ హాస్టళ్లలో ఖాళీల భర్తీపై చర్యలు తీసుకుంటామన్నారు. బ్యాంకుల ద్వారా రుణాలపై త్వరలో సమీక్ష నిర్వహిస్తామని చెప్పారు. వ్యవసాయం, విద్య, ఉపాధి రుణాలకు ప్రాధాన్యం ఇవ్వలని ప్రభుత్వాన్ని కోరుతామన్నారు. బీసీ-ఈ దూదేకుల సమస్యల పరిష్కారంపై దృష్టి సారించామని పేర్కొన్నారు. మెగా డీఎస్సీలో ఉర్దూ టీచర్ల నియామకంపైనా చర్చించామని చెప్పారు.

# పోలవరం నిర్వాసితులకు తీపికబురు... ఇంటి నిర్మాణ సాయం రూ.5.57 లక్షలకు పెంపు



పోలవరం (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి గిరిజనేతర నిర్వాసితులకు ఇంటి నిర్మాణ సాయం పెంచుతూ నిర్ణయం తీసుకుంది. సొంతంగా ఇళ్లు నిర్మించుకునే పోలవరం ముంపు గిరిజనేతర నిర్వాసితులకు ఇచ్చే సాయాన్ని రూ.3.85 లక్షల నుంచి రూ.5.57 లక్షలకు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేశారు. పోలవరం ముంపు గిరిజనేతర నిర్వాసితులకు మాత్రమే వన్‌టైం సెటిల్‌మెంట్ కింద ఈ సాయం అందిస్తారు.. వీరికి నిర్వాసిత కాలనీల్లో ఇళ్ల నిర్మాణం ఉండదు. 2017-18 సంవత్సరంలో నిర్ణయించిన ధరలు ప్రకారం.. నిన్నటి వరకు సొంతంగా ఇల్లు కట్టుకునే వారికి నిర్మాణ వ్యయం కోసం రూ.2.85 లక్షలు, ఇంటి స్థలం కొనుగోలుకు రూ.లక్ష మంజూరు చేసేవారు. నిర్మాణ వ్యయం పెరగడం, భూముల ధరలు పెరిగాయని.. తమకు మరింత సాయం చేయాలని నిర్వాసితులు కోరారు. ఇటీవల పోలవరం జిల్లా కలెక్టర్ ప్రతిపాదనలు చేశారు. పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి సవరించిన అంచనాల కమిటీ సిఫార్సులతో సాయాన్ని పెంచాలని నిర్ణయం తీసుకున్నారు. తాజా నిర్ణయం ప్రకారం.. ఇకపై ఇంటి నిర్మాణానికి రూ.3.57 లక్షలు ఇస్తారు.. అలాగే స్థలం కొనుగోలుకు రూ.2 లక్షలు ఇస్తారు.. మొత్తం రూ.5.57 లక్షల సాయం అందిస్తారు. మరోవైపు పోలవరం ప్రాజెక్ట్ గిరిజన నిర్వాసితులకు సంబంధించి కేంద్ర గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి రంజనా చోప్రా కీలక అంశాలను ప్రస్తావించారు. ఈ ప్రాజెక్ట్ వల్ల గిరిజనులు నిర్వాసితులవుతున్నారని.. వారికి పునరావాసం కల్పించే సమయంలో ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారని ప్రశ్నించారు. రంజనా చోప్రా ప్రాజెక్టు 11వ పర్యవేక్షక కమిటీ సమావేశాన్ని ఆన్‌లైన్‌లో నిర్వహించారు. ప్రధానంగా పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసిత గిరిజనులకు కల్పిస్తున్న వసతులు, వారి హక్కుల రక్షణకు సంబంధించిన అంశాలపై ఆరా తీశారు. పోలవరం ప్రాజెక్ట్ 2027 జూన్ నాటికి పూర్తవుతుందని.. నిర్వాసితులకు మొదటి దశలో ప్రాజెక్టులో నీళ్లు నిల్వ చేయడానికి ముందే పునరావాసం కల్పిస్తామని అధికారులు వివరించారు. పోలవరం గిరిజన నిర్వాసితుల అటవీ హక్కుల చట్టం అమలుపై కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేశామని.. ఆ కమిటీ సిఫార్సుల్ని బట్టి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందన్నారు. నిర్వాసితులకు ఉపాధి కల్పించేందుకు వృత్తి పనుల్లో శిక్షణ ఇస్తున్నట్లు వివరించారు.

# మహానాడును విజయవంతం చేద్దాం : ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



నందిగామ (చైతన్యరథం): పట్టణంలోని రైతుపేట ఓసి క్లబ్‌లో బుధవారం నిర్వహించిన మండల మినీ మహానాడు కార్యక్రమం ఉత్సాహభరితంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, నెల్లూరులో జరగబోయే మహానాడును ఘనవిజయవంతం చేయాలని తెలుగు తమ్ముళ్లకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఈరోజు పార్టీకి వచ్చిన అధికారము సులభంగా రాలేదని, అనేకమంది కార్యకర్తల త్యాగాలు, కష్టాల ఫలితమేనని పేర్కొన్నారు. తెలుగు వారి ఆత్మగౌరవాన్ని దేశవ్యాప్తంగా చాటిచెప్పిన మహనీయుడు నందమూరి తారకరామారావు ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ తెలుగుదేశం పార్టీ పేదల కోసం పుట్టిన పార్టీ అని తెలిపారు. "కూడు, గూడు, గుడ్డ" అనే నినాదంతో పేద ప్రజల సంక్షేమం కోసం పార్టీ నిరంతరం కృషి చేస్తోందని అన్నారు. నందిగామ మండలంలో గత రెండేళ్లలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ఆమె వివరించారు. పేదవాడికి కడుపునిండా భోజనం పెట్టే అన్న క్యాంటీన్ ను తిరిగి పునర్దించుకున్నాము జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మండలంలో రూ.4 కోట్లతో సీసీ రోడ్లు నిర్మించామని చెప్పారు. చెరువుకొమ్ముపాలెంలో ఐవీఖీ నిధులతో రూ.40 లక్షల కమ్యూనిటీ హాల్ నిర్మాణం, రూ.80 లక్షలతో 40 గోకులం షెడ్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.మునగచర్ల గ్రామంలో రాష్ట్రంలోనే తొలి పైలట్ ప్రాజెక్టుగా రూ.12 లక్షలతో పశుసంవర్ధన సంరక్షణ షెడ్డు (అనిమల్ హాస్టల్)ను నిర్మించామని వెల్లడించారు. రైతుల ప్రయోజనార్థం వేదాద్రి కంచల ఎత్తిపోతల పథకానికి రూ.15 కోట్లతో మరమ్మతులు చేపట్టామని చెప్పారు. అదే గ్రామంలో త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారంగా ఎంపీ నిధులతో రూ.40 లక్షల ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణం చేపట్టినట్లు వివరించారు. నెల్లూరులో జరగబోయే మహానాడులో నందిగామ నియోజకవర్గం నుంచి భారీగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తంగిరాల సౌమ్య పిలుపునిచ్చారు. మినీ మహానాడు కార్యక్రమంలో వివిధ హోదాల టీడీపీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లా గ్రంథాలయాలను డిజిటల్ నాలెడ్జ్ సెంటర్లుగా తీర్చిదిద్దుతాం

- కృష్ణా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎం ఎస్ బేగ్ వెల్లడి



మచిలీపట్నం (చైతన్యరథం): జిల్లాలోని గ్రంథాలయాలను డిజిటల్ నాలెడ్జ్ సెంటర్లుగా తీర్చిదిద్ది పూర్వ వైభవాన్ని తీసుకొస్తామని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎం ఎస్ బేగ్ పేర్కొన్నారు. బుధవారం ఉదయం గ్రంథాలయ సంస్థ చైర్మన్ నగరంలోని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యాలయంలో తొలిసారిగా ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశంలో పాల్గొని పలు అంశాలపై చర్చించి నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా గ్రంథాలయ సంస్థ 2026-27 ఆర్థిక సంవత్సరానికి అవసరమైన 17 కోట్ల రూపాయల బడ్జెట్ అంచనాల ప్రతిపాదనలను కమిటీ చర్చించిన పిదప ఆమోదం నిమిత్తం ఆ ప్రతిపాదనలను పౌర గ్రంథాలయ శాఖ సంచాలకుల వారికి పంపుటకు కమిటీ నిర్ణయం తీసుకుంది. శాఖా గ్రంథాలయ భవనాలకు రంగులు వెలిసిపోయినందున అవసరమగు గ్రంథాలయ భవనాలకు రంగులు వేసేందుకు కమిటీ నిర్ణయం తీసుకుంది. బంటుమిల్లి గ్రామంలో శాఖ గ్రంథాలయ నిర్మాణం కోసం దాతలు కొమ్మారెడ్డి బ్రదర్స్ ఇచ్చిన స్థలం రిజిస్ట్రేషన్ కోసం ఒక లక్ష యాభై వేల రూపాయలు ఖర్చు చేయుటకు కమిటీ తీర్మానించింది. ప్రతి శాఖ గ్రంథాలయానికి రెండు సీసీ కెమెరాలు, ఒక కంప్యూటర్ సమకూర్చుకొనుటకు నిధులు కేటాయించేందుకు కమిటీ తీర్మానం చేసింది. గ్రంథాలయ సంస్థ పరిధిలోని శాఖా గ్రంథాలయాలలో డిజిటలైజేషన్లో భాగంగా కంప్యూటర్స్ నిర్వహించుటకు కంప్యూటర్ ఆపరేటర్ను, ఏర్పాటు చేయుటకు కమిటీ నిర్ణయం తీసుకుంది. శాఖా గ్రంథాలయాలను ఆధునికరించుట కోసం 5 లక్షల రూపాయల లోపు పనులకు సంస్థ తీర్మానంతో నామినేషన్ పద్ధతిపై జిల్లా స్థాయిలోనే నిర్ణయం తీసుకోవడం జరిగింది. సంస్థ పరిధిలోని శాఖ గ్రంథాలయాలకు ఆస్తి పన్ను తొలగింపు కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపేందుకు కమిటీ తీర్మానం చేసింది. శాఖా గ్రంథాలయంలోని జీర్ణించిన, చదువుకు పనికిరాని పరీక్షల పుస్తకాలను తొలగించుటకు కమిటీ తీర్మానించింది. శాఖా గ్రంథాలయాలకు ప్రభుత్వ పాఠశాలల మాదిరిగా ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పించుటకు సంబంధిత శాఖ అధికారులకు ప్రతిపాదనలు పంపాలని కమిటీ తీర్మానించింది. గ్రంథాలయ సంస్థ పరిధిలోని 19 శాఖా గ్రంథాలయాలకు ఒకటి నుండి 10వ తరగతి వరకు పాఠ్యపుస్తకాలు ఉచితంగా అందజేయుటకు పాఠశాల విద్య శాఖకు ప్రతిపాదనలు పంపాలని కమిటీ నిర్ణయం తీసుకుంది. గ్రంథాలయ సంస్థ పరిధిలోని శాఖ గ్రంథాలయాలకు బహుమతిగా పుస్తకాలు వస్తువులు ఇచ్చినందుకు దాతలకు కమిటీ ధన్యవాదాలు తెలిపింది.

# శానిటరీ వర్కర్స్‌ను గౌరవించటం మనందరి బాధ్యత

• మున్సిపల్ కార్మికులే మన ఫ్రంట్ లైన్ వారియర్స్ : ఎంపీ కేశినేని శివనాథ్



విజయవాడ (చైతన్యరథం): యునైటెడ్ తెలుగు కిచెన్ 5వ వార్షికోత్సవం సందర్భంగా సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు కోగంటి రామారావు తనయుడు కోగంటి కౌశిక్ బాబు మున్సిపల్ కార్మికులకు లగేజ్ బ్యాగ్స్ ఎంపీ కేశినేని శివనాథ్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ... కార్మికులకు కడుపునిండా భోజనం పెట్టి సన్మానించుకోవాలని ఆలోచన వచ్చిన యూటీకే హోటల్ యాజమాన్యానికి అభినందనలు తెలియజేశారు. కొత్త ఎంటర్‌ప్రెన్యూవర్స్ ను ప్రోత్సహించడానికి తాను ఎప్పుడూ ముందు ఉంటానని అన్నారు. యు టి కె హోటల్ కష్టకాలంలో ఏర్పడిందని ఇప్పుడు పరిస్థితులు కూడా రాష్ట్రంలో సర్దుకున్నాయి కాబట్టి హాయిగా వ్యాపారం చేసుకునే సౌలభ్యం ఉందని తెలిపారు. పారిశుద్ధ్య కార్మికుల వల్లనే విజయవాడ నగరం రోజురోజుకు సుందరీ కారణంగా మారుతుందని కరోనా లాంటి కష్ట సమయాల్లోనూ... విజయవాడలో వరదలు లాంటి విపత్కర పరిస్థితుల్లోనూ శానిటేషన్ సిబ్బంది చేసిన సేవలు ఎప్పటికీ మర్చిపోలేమని ఎంపీ తెలిపారు.

**మున్సిపల్ సిబ్బందే వారియర్స్**

మున్సిపల్ సిబ్బందే విజయవాడ వారియర్స్ అని అభివృద్ధి చెందుతున్న విజయవాడలో శానిటేషన్ సిబ్బంది పాత్ర మరువలేనిదని అన్నారు. విజయవాడ విశాఖపట్నం లాంటి చోట్ల హోటల్స్ కొరత ఎక్కువగా ఉందని కొత్తగా వ్యాపారం చేయాలనుకునే వారికి కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని కొత్త వ్యాపారిస్తులను భుజం తట్టడమే తమ లక్ష్యమని అన్నారు. దేశ విదేశాల్లో 50 బ్రాంచీలు పైనే ఉన్న యునైటెడ్ తెలుగు కిచెన్ అనేక దేశాల్లో తెలుగువారి రుచులు పరిచయం చేస్తుందని అన్నారు. కర్మభూమితోపాటు జన్మభూమికి సైతం మంచి చేయడం మనందరి కర్తవ్యం అని చిన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నూర్ భాషా సంఘం చైర్మన్ నాగుల్ మీరా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సామాజిక సంక్షేమ బోర్డు చైర్మన్ పోతుల బాలకోటయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల కోసమే.. ప్రజాదర్బార్ : మంత్రి కొల్లు రవీంద్ర

- **గత ఐదేళ్లు సమస్య చెప్పే వారిపైనే వేధించారు**
- **కూటమి వచ్చాక సమస్యల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాం**
- **సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికీ చేర్చేందుకు కృషి చేస్తున్నాం**



మచిలీపట్నం (చైతన్యరథం): ప్రజలకు పారదర్శకమైన, జవాబుదారీ తనంతో కూడిన పాలన అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. మచిలీపట్నంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. పలు సమస్యలకు అక్కడే అధికారులతో మాట్లాడి పరిష్కారం చూపించారు. పెన్షన్లు, రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తుల్ని పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ఉద్యోగాల కోసం వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, వీలైనంత త్వరగా ఉపాధి చూపిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం మంత్రి కొల్లురవీంద్ర మీడియాతో మాట్లాడుతూ.. ప్రజలకు జవాబుదారీగా ఉండాలనే లక్ష్యంతో ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నాం. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ఎక్కడో తిరగాల్సిన అవసరం లేకుండా స్థానికంగానే పరిష్కరించుకునేలా చర్యలు తీసుకుంటున్నాం. అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తున్నాం. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో కూడా ప్రజాదర్బార్ నిర్వహించడం ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనం. మచిలీపట్నం నియోజకవర్గంలో ఇప్పటి వరకు 350 దరఖాస్తులు స్వీకరించగా, 287 పరిష్కరించాం. కొన్ని వివిద దశల్లో ఉన్నాయని తెలిపారు. నియోజకవర్గంలో 804 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ.6.94 కోట్లు అందించాం. అందులో ఎల్వోసీ రూ.3.34 కోట్లు, రీయింబర్స్ మెంట్ 650 మందికి రూ.3.82 కోట్లు అందించాం.

**నాడు ప్రజల్ని అధికారులు పట్టించుకోలేరు**

2014-19 మధ్య ప్రజలతోనే ఉన్నాం. ప్రజా సమస్యలను క్షేత్రస్థాయిలో తిరిగి పరిష్కరించాం. 2019-24 మధ్య సమస్యలు చెప్పుకోవడానికి దిక్కులేని పరిస్థితి నెలకొంది. అధికారులు పట్టించుకోలేదు. ప్రజాప్రతినిధులు కనిపించడమే మానేశారు. ఎవరైనా సమస్యలపై మాట్లాడితే వారిపై కేసులు పెట్టి వేధించారు. కానీ నేడు ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యమిస్తున్నాం. వారి వద్దకే వచ్చి దరఖాస్తులు స్వీకరించి పారదర్శకతకు, జవాబుదారీ తనానికి ప్రాధాన్యమిస్తున్నాం.

**మచిలీపట్నాన్ని అగ్రస్థానంలో నిలిపేలా సన్నాహాలు చేస్తున్నాం**

మచిలీపట్నాన్ని అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలిపేలా ప్రణాళికలు రూపొందిస్తున్నాం. మున్సిపల్ కార్పొరేషన్, గ్రామాల్లో అభివృద్ధికి అధిక ప్రాధాన్యమిస్తున్నాం. బందరు పోర్టుని, ఫిషింగ్ హార్బర్ పూర్తి చేస్తాం. అదే సమయంలో ఇక్కడి యువతకు ఇక్కడే ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేలా సన్నాహాలు చేస్తున్నాం. పర్యాటకంగా మచిలీపట్నాన్ని అగ్రస్థానంలో నిలిపేలా సన్నాహాలు చేస్తున్నాం. బ్యాక్ వాటర్స్, గిలకలదిండి బ్యాక్ వాటర్స్, మంగినపూడి బీచ్ వద్ద అభివృద్ధి పనులు ప్రారంభించాం.

**ఎంపీ బాలశౌరి కృషితో అభివృద్ధి పనులు**

నాడు ఎంపీ బాలశౌరి కృషితో పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ నుండి రూ.4000 కోట్లు వచ్చాయి. ఆ నిధుల్ని కూడా కొట్టేయాలని ప్రయత్నించి ఈ పేర్నినాని భంగపడ్డాడు. కూటమి ప్రభుత్వం మళ్లీ వచ్చాక పనుల్లో వేగం పెంచి 57 శాతం పోర్టును పూర్తి చేశాం. అలాంటి పోర్టుపై కూడా వైసీపీ నేతలు విషం చిమ్మేందుకు ప్రయత్నిస్తున్నాడు. బందరు పోర్టు బందరు ప్రజల కల. సాకారం చేసి చూపిస్తాం. 2026 చివరి నాటికి పోర్టును జాతికి అంకితమిస్తాం. పోర్టు అనుబంధ సంస్థలు వస్తున్నాయి.

**క్రెడిట్ చోరీకి జగన్‌రెడ్డి ప్రయత్నం**

రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక జగన్ రెడ్డి క్రెడిట్ చోరీకి ప్రయత్నిస్తున్నాడు. సంక్షేమం అభివృద్ధి రెండు కళ్లుగా ముందుకు వెళ్తున్న ప్రభుత్వంపై నిందలేసి పైశాచిక ఆనందం పొందుతున్నారు. జగన్ రెడ్డి లాంటి అరాచక శక్తులు ఎన్ని కుట్రలు చేసినా, ఎన్ని ఆరోపణలు చేసినా.. ప్రజలు ఎప్పుడూ కూటమితోనే ఉన్నారని కొల్లు రవీంద్ర అన్నారు.

# ప్రాధాన్యత క్రమంలో ప్రజా సమస్యల పరిష్కారం

•అధికారులకు సూచించిన ఎమ్మెల్యే గళ్లా మాధవి



గుంటూరు (చైతన్యరథం): ప్రజల సమస్యలను ప్రాధాన్యతగా తీసుకుని సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి హామీ ఇచ్చారు. బుధవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి బుధవారం టీడీపీ కార్యాలయంలో కార్యకర్తల గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ గ్రీవెన్స్ కార్యక్రమానికి పార్టీ నాయకులతో పాటు పెద్ద ఎత్తున ప్రజలు హాజరై తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ముఖ్యంగా నగరంలోని రహదారి భద్రత, మౌలిక సదుపాయాలు, డ్రైనేజీ, పెన్షన్లు మరియు ఉపాధి సంబంధిత సమస్యలపై పలు వినతులు అందాయి. ప్రధానంగా కోరిటెపాడు--అమరావతి రోడ్ కూడలి వద్ద ప్రమాదకరమైన రోడ్డు వాలు కారణంగా ద్విచక్ర వాహనదారులు తరచూ ప్రమాదాలకు గురవుతున్నారని, ఈ సమస్యను తక్షణమే సరిచేయాలని కోరారు. అదేవిధంగా, నగరంలో ఏర్పాటు చేసిన అనేక స్పీడ్ బ్రేకర్లు IRC ప్రమాణాలకు అనుగుణంగా లేవని, అనధికారికంగా ఏర్పాటు చేసిన స్పీడ్ బ్రేకర్లు ప్రమాదాలకు దారితీస్తున్నాయని తెలియజేశారు. వీటిని తొలగించి, ప్రమాణాలకు అనుగుణంగా మార్చాలని విజ్ఞప్తి చేశారు. నగరంలోని ట్రాఫిక్ సిగ్నల్ వ్యవస్థలు సక్రమంగా పనిచేయకపోవడం వల్ల ప్రధాన కూడళ్లలో గందరగోళ పరిస్థితులు ఏర్పడుతున్నాయని, వీటిని వెంటనే సరిచేయాలని కోరారు. ఇటీవల నిర్మించిన రోడ్లలో మురుగునీటి పారుదల వ్యవస్థలు సరైన స్థాయిలో లేకపోవడం వల్ల వర్షాకాలంలో సమస్యలు తలెత్తుతున్నాయని, డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని కోరారు. ఎస్వియన్ కాలనీ మెయిన్ రోడ్, అశోక్ నగర్‌లోని శివలీల అపార్ట్‌మెంట్ వాసులు తమ ప్రాంతంలో సరైన డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయాలని వినతిపత్రం అందజేశారు. రామన్నపేట 1వ లైన్ 5వ అడ్డరోడ్డులో కాలువలు నిర్మించి, రోడ్డు వేయాలని స్థానికులు కోరారు. ఏటి అగ్రహారంకు చెందిన మాలపాటి ప్రియాంక తనకు కలెక్టరేట్‌లో ఉద్యోగం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. సత్యనారాయణపురంకు చెందిన సిహెచ్ రమణయ్య డ్రైనేజీ మరియు వాటర్ పైప్‌లైన్ సమస్యలపై ఫిర్యాదు చేశారు. శ్రీనివాసరావుపేటకు చెందిన షేక్ ఖాసింవలి తనకు వికలాంగుల పెన్షన్ మంజూరు చేయాలని కోరగా, చామర్తి అనురాధ అనే మహిళ తనకు వితంతు పెన్షన్ మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... ప్రజలకు ఇబ్బందులు కలిగించే సమస్యలను గుర్తించి పరిష్కారాలు అందించడం తన బాధ్యతగా భావిస్తున్నట్లు తెలిపారు. గ్రీవెన్స్ కార్యక్రమం ప్రజలకు తమ సమస్యలను నేరుగా చెప్పుకునే వేదికగా నిలుస్తుందని, భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలు కొనసాగుతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

# విద్యార్థుల ప్రతిభకు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అభినందనలు



పెదకూరపాడు (చైతన్యరథం): ఇటీవల విడుదలైన పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో ఉత్తమ ర్యాంకులు సాధించిన బెల్లంకొండ మండలంలోని విద్యార్థులను పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ సన్మానించారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు శాలువాలు కప్పి మెమెంటోలు అందజేసి వారి ప్రతిభను ప్రశంసించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాలను ఏర్పరచుకుని వాటిని సాధించేందుకు పట్టుదలతో కృషి చేయాలని సూచించారు. విద్యార్థుల విజయాలలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. వారి మార్గదర్శకత్వం, ప్రోత్సాహంతోనే విద్యార్థులు ఈ స్థాయి విజయాలు సాధిస్తున్నారని అభినందించారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలను అధిరోహించాలని విద్యార్థులకు ఆకాంక్షిస్తూ, వారి ప్రతిభ రాష్ట్రానికి గర్వకారణమవుతుందని అన్నారు. ప్రభుత్వం విద్యా రంగానికి ప్రాధాన్యత ఇస్తూ విద్యార్థుల అభివృద్ధికి పలు కార్యక్రమాలు చేపడుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ, ఎంఈవో, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కొండ ప్రాంత వాసుల చిరకాల కోరిక : గద్దె క్రాంతి కుమార్

విజయవాడ (చైతన్యరథం): పేదల కోసం పని చేయడం మా బాధ్యతని, ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం మా సంస్కృతిని కూటమి ప్రభుత్వం మాటల్లో కాదు, పనిలో చూపిస్తూ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటోందని గద్దె క్రాంతి కుమార్ తెలిపారు. తూర్పు నియోజకవర్గంలోని కొండ ప్రాంత వాసుల చిరకాల స్వప్నాన్ని సాకారం చేస్తూ కూటమి ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని దశాబ్దాలుగా ఇళ్ల పట్టాల కోసం ఎదురుచూస్తున్న పేదలకు ఇప్పుడు న్యాయం జరుగుతోంది టీడీపీ యువ నాయకులు గద్దె క్రాంతి కుమార్ తెలిపారు. బుధవారం నాడు 2, 3, 5, 6, 7 డివిజన్ పరిధిలోని కొండ ప్రాంతాలలో టీడీపీ యువ నాయకులు గద్దె క్రాంతికుమార్ విస్తృతంగా పర్యటించి ఇళ్ళ పట్టాల సర్వేను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా గద్దె క్రాంతి కుమార్ మాట్లాడుతూ... ఇళ్ల పట్టాల మంజూరుకు సంబంధించిన సర్వే ప్రక్రియ వేగంగా కొనసాగుతోందని తెలిపారు. పట్టాతో కూడిన సొంత స్థలం ప్రతి పేద కుటుంబానికి గౌరవం, భద్రత, భరోసా అనే లక్ష్యంతోనే 2018లో టీడీపీ ప్రభుత్వం ఇళ్ల పట్టాల మంజూరుకు పునాది వేసిందని తెలిపారు. అప్పుడు సర్వే పూర్తి అయి పట్టాలు ఇచ్చే సమయానికి ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్, వెనువెంటనే సాధారణ ఎన్నికల కోడ్ రావడంతో ఆ ప్రక్రియకు తాత్కాలిక బ్రేక్ పడిందన్నారు. తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం పేదల ఆశలను పూర్తిగా విస్మరించి, ఇళ్ల పట్టాల ప్రక్రియను



నిలిపివేసి 5 సంవత్సరాల పాటు ఎటువంటి పురోగతి లేకుండా పేదలను నిరాశలో ముంచిందన్నారు.



# ఘనంగా టీడీపీ భవనానికి శంకుస్థాపన

## పాల్గొన్న మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు నాయకులు, కార్యకర్తలు

ఒంగోలు (చైతన్యరథం): ఒంగోలు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ కార్యాలయ నూతన భవనం శంకుస్థాపన మహోత్సవ కార్యక్రమం తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుల మధ్య ఘనంగా జరిగింది. ఉమ్మడి ప్రకాశం జిల్లా నుండి మంత్రివర్యులు, ఎంపీ, ఎమ్మెల్యేలు, ఇంచార్జ్ లు, రాష్ట్ర ఛైర్మన్లు, జిల్లా చైర్మన్లు పాల్గొన్నారు. జిల్లా నలువైపుల నుండి పెద్ద ఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు తరలివచ్చారు. భాగ్యనగర్ 4వ లైను 11వ అడ్డరోడ్డు నందు ప్రకాశం జిల్లా ఒంగోలు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ కార్యాలయ నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన మహోత్సవ కార్యక్రమం ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షుడు కనిగిరి నియోజకవర్గ శాసనసభ సభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో భూమి పూజ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఉమ్మడి ప్రకాశం జిల్లా నలుమూలల నుండి పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున



పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు ఎం.పి మాగుంట శ్రీనివాసులురెడ్డి, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోల బాల వీరాంజనేయ స్వామి, ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, జాతీయ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు డా.నూకసాని బాలాజీ, ఒంగోలు నియోజకవర్గ శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు, ఏపీ రాష్ట్ర మారిటైమ్ బోర్డు చైర్మన్ జోనల్ కోఆర్డినేటర్ దామచర్ల సత్య, ఎర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు, దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, చీరాల నియోజవర్గ శాసనసభ్య ముద్దులూరి మాలకొండయ్య, కందుకూరు నియోజకవర్గ శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు, పీడీసీసీ బ్యాంక్ చైర్మన్ కామేపల్లి సీతారామయ్య, ప్రకాశం జిల్లా గ్రంథాలయ చైర్మన్ ముప్పవరపు సుచిత్ర, ఒంగోలు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి కొఠారి నాగేశ్వరరావు, ఒంగోలు పార్లమెంట్ కమిటీ సభ్యులు, ఒంగోలు నగర మాజీ మేయర్ గంగాడా సుజాతు, మాజీ కార్పొరేటర్లు, ఏ.ఎం.సి చైర్మన్‌లు, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గాలలోని వివిధ పదవుల్లో పార్టీ నాయకులు, మండల, గ్రామ పార్టీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, క్లస్టర్, యూనిట్, బూతు ఇంఛార్జ్ లు, జిల్లాలోని పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు పాల్గొన్నారు.



# నెల్లూరు అభివృద్ధికి రూ. 700 కోట్లు

## ఎన్టీఆర్ నగర్ పర్యటనలో మంత్రి నారాయణ

నెల్లూరు (చైతన్యరథం): ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖా మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ హెచ్చరించారు. కార్పొరేషన్ పరిధిలో ఎక్కడ ఆక్రమణ జరిగినా స్థానికులు సమాచారం ఇస్తే వెంటనే చర్యలు తీసుకొంటామన్నారు. నెల్లూరు సిటీలో అభివృద్ధి పరుగులందుకుంటోంది. బుధవారం ఉదయం 11వ డివిజన్ ఎన్టీఆర్ నగర్‌లో మంత్రి నారాయణ పర్యటించారు. క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇంటిపట్టాల మంజూరుకు కృషిచేస్తానని ప్రతి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. వైఎస్ఆర్సిపి నేతల విమర్శలపై నిప్పులు చెరిగారు. రాష్ట్రవ్యాప్తంగా 14 వేల కోట్లతో మంచినీటి ప్రాజెక్టు పనులు శరవేగంగా జరుగుతున్నాయని, త్వరలోనే అర్బన్ ఛాలెంజ్ ఫండ్ కింద మరో 14 వేల కోట్లు మంజూరు కానున్నాయని వెల్లడించారు. ముఖ్యంగా నెల్లూరు అభివృద్ధి కోసం 700 కోట్లు కేటాయించాలని కోరినట్లు తెలిపారు. గతంలో ఎన్నడూ లేనంత నిధులు రాబట్టి అభివృద్ధి చేస్తుంటే వాస్తవాలు తెలుసుకోకుండా వైసీపీ నేతలు బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు, దారినపోయే దానయ్యలు ఇచ్చే సమాచారంతో తప్పుడు ఆరోపణలు చేస్తే అభాసుపాలు కాక తప్పదని హెచ్చరించారు. ౫× ద్వారా రాయల్‌గా సమాచారం సేకరించి వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని విపక్షాలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మేయర్ సుజాతా అశోక్,రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మెన్ అబ్దుల్‌అజీజ్,డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్,ఏడీసీ హేమలత,మాజీ జడ్పిటిసి విజేతా రెడ్డి,టీడీపీ మహిళావిభాగం నేతలు కపిర రేవతి, రాజేశ్వరి, డివిజన్ క్లస్టర్ ఆవుల శ్రీనివాస్, ప్రెసిడెంట్ నాగేంద్ర,టీడీపీ ముఖ్య నేతలు పాల్గొన్నారు.



ఒంగోలు లోని భాగ్యనగర్ 4వ లైను 11వ అడ్డరోడ్డులో ప్రకాశం జిల్లా ఒంగోలు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ కార్యాలయ నూతన భవనం శంకుస్థాపన కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి, ఎం పి మాగుంట శ్రీనివాసరెడ్డితో పాటు పాల్గొన్న దర్శి టీడీపీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, టీడీపీ యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్

# మత్స్యకార భరోసా కోసం సీఎం రాక

## స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డి



కావలి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌లో సముద్ర వేట నిషేధ సమయంలో జీవనోపాధి కోల్పోయే మత్స్యకార కుటుంబాలకు అండగా నిలిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'మత్స్యకార భరోసా' పథకం కింద ప్రతి అర్హత కలిగిన కుటుంబానికి ఏటా రూ.20,000 ఆర్థిక సాయం అందజేస్తోంది. ఈ పథకం ద్వారా వేలాది మత్స్యకార కుటుంబాలు ఉపశమనం పొందుతున్నాయి. ఈ నేపథ్యంలో 'మత్స్యకార భరోసా' కార్యక్రమంలో భాగంగా ఈ నెల 19వ తేదీన కావలి రూరల్ మండలం తుమ్మలపెంట గ్రామంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు స్వయంగా హాజరుకానుండటం ప్రాంత మత్స్యకారుల్లో ఉత్సాహాన్ని నింపుతోంది. కార్యక్రమ ఏర్పాట్లను సమీక్షించేందుకు కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి, జిల్లా జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లుతో పాటు అన్ని శాఖల అధికారులతో కలిసి తుమ్మలపెంట గ్రామాన్ని సందర్శించారు. సభా ప్రాంగణం,పార్కింగ్, తాగునీరు, భద్రత, రవాణా వంటి ఏర్పాట్లను పరిశీలిస్తూ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి మత్స్యకారులను ఉద్దేశించి మాట్లాడుతూ... గంగపుత్రులు సముద్ర వేట నిషేధ సమయంలో ఆదాయం లేక ఇబ్బందులు ఎదుర్కొనే మత్స్యకార కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి ప్రదాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు మత్స్యకారుల సంక్షేమాన్ని ముఖ్యంగా పరిగణిస్తూ ఈ 'మత్స్యకార భరోసా' పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ నెల 19న సీఎం గారు స్వయంగా తుమ్మలపెంటకు విచ్చేసి మత్స్యకారులతో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుంటారని, ప్రతి ఒక్కరి కష్టాలను అర్థం చేసుకుని పరిష్కారానికి కృషి చేస్తారని ఎమ్మెల్యే గారు తెలిపారు. మత్స్యకారుల జీవనోపాధి, అభివృద్ధి, సంక్షేమంపై ముఖ్యమంత్రి గారు మరింత స్పష్టమైన సందేశాన్ని ఇవ్వబోతున్నారని వెల్లడించారు. తుమ్మలపెంట గ్రామానికి సీఎం రాక మత్స్యకారులకు గౌరవకారణమని,అందరూ పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే గారు పిలుపునిచ్చారు. ప్రభుత్వం మీ పక్షాన నిలుస్తోందని, మీ సమస్యలు పరిష్కరించడానికి కట్టుబడి ఉందని ఆయన భరోసా ఇచ్చారు. మత్స్యకారులు కూడా సీఎం రాకపై ఆనందం వ్యక్తం చేస్తూ, తమ సమస్యలు నేరుగా వినిపించే అవకాశం లభించడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమం ద్వారా మత్స్యకారులకు మరింత మేలు జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, మత్స్యకార సంఘాల నాయకులు పాల్గొన్నారు.



భీమిలి నియోజకవర్గం పద్మనాభం మండలం, కోరాడ గ్రామంలో బూతు నెంబర్ 14 లో గంటా శ్రీనివాసరావు ఆదేశాలతో సీనియర్ నాయకులు చిక్కాల విజయ్ బాబు ఆధ్వర్యంలో గెద్ద ప్రసాద్, గ్రామ పార్టీ ప్రెసిడెంట్ సూరిబాబు అధ్యక్షతన పార్టీలో చేరిన గేడు అప్పన్న, కొలుసు గురువులు, షిణగం అప్పలరాజు, కోరాడ పైడినాయుడు, గేడు గౌరీ, సుమారు 20 కుటుంబాలతో కలిసి పార్టీ పతాకాన్ని ఎగుర వేశారు. ఈ కార్యక్రమంలో ఎక్స్‌జడ్పీటీసీ కసిరెడ్డి దామోదర్ రావు, మండల పార్టీ అధ్యక్షుడు కోరాడ రమణ, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ కురుమల లీలావతి, కాళ్ళ నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# రూ.2.35కోట్లతో సాగునీటి వనరుల పునరుద్ధరణ

## పనులు నాణ్యతగా, దీర్ఘకాలిక ప్రయోజనాలు ఉండేలా చేయాలి



రాప్తాడు (చైతన్యరథం): జల వనరుల శాఖ ఆధ్వర్యంలో రాప్తాడు నియోజకవర్గంలో రూ. 2. 35కోట్లతో 2026-27వ సంవత్సరానికి సాగునీటి కాలువలు, డ్రైన్స్, సప్లై ఛానల్స్, మైనర్ ఇరిగేషన్ చెరువుల్లో వివిధ రకాల పనులు చేయాలని నిర్ణయించారు. క్షేత్రస్థాయిలో అన్ని పరిశీలించిన అనంతరం జంగిల్ తొలగింపు, పూడికతీత వంటి అవసరమైన అత్యవసర మరమ్మతులు, నీటి నిల్వ, పంపిణీ సక్రమంగా జరగడానికి అవసరమైన పనులను గుర్తించారు. ఇందు కోసం రూ. 2. 50కోట్లతో ప్రభుత్వానికి అంచనాలు పంపగా, 2. 35కోట్ల నిధులకు ప్రభుత్వం ఆమోదించింది. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే పరిటాల సునీత అనంతపురం క్యాంప్ కార్యాలయంలో మైనర్ ఇరిగేషన్ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం మంజూరైన పనులు ఎప్పుడు చేపట్టాలి, ఎలా చేయాలన్న అంశాల గురించి చర్చించారు. పనులు నాణ్యతతో అతి త్వరగా పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుతం చేపట్టిన పనులు దీర్ఘకాలిక ప్రయోజనాలు అందించే విధంగా ఉండాలన్నారు. ఎక్కడా నిధుల దుర్వినియోగం ఉండరాదన్నారు. సాగునీటి సంఘాలు, రైతులతో చర్చించి.. పనులు వేగంగా పూర్తి చేయాలన్నారు. వర్షాకాలం లోపు పనులన్నీ పూర్తి చేస్తే..ఆ ఫలితాలు మనకు ఈ సంవత్సరంలోనే చూడవచ్చన్నారు.

వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద రైతులకు వ్యక్తిగతంగా వ్యవసాయ పరికరాలను ప్రభుత్వం సబ్సిడీపై అందిస్తోందని.. అర్హులైన రైతులు దరఖాస్తు చేసుకోవాలని ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. ఈ పథకానికి సంబంధించి వ్యవసాయశాఖ అధికారులతో ఆమె తన క్యాంప్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఎలాంటి పరికరాలు ప్రభుత్వం అందిస్తోంది.. దానికి సబ్సిడీ ఎంత, ఎస్సీ ఎస్టీలకు ఉన్న రాయితీల గురించి ప్రత్యేకంగా అవగాహన కల్పించాలన్నారు. ప్రతి యంత్రం అర్హులైన రైతులకు అందేలా చూడాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మార్గదర్శకాలకు అనుగుణంగా వ్యవసాయ యాంత్రీకరణపై సబ్ మిషన్ కింద వ్యవసాయ యాంత్రీకరణ కార్యక్రమాన్ని అమలు చేస్తోందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత తెలిపారు. లబ్ధిదారుల ఎంపిక మరియు పథకం అమలులో పూర్తి పారదర్శకత ఉంటుందన్నారు. అర్హులైన రైతులు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. రైతులు సొంతంగా దరఖాస్తు చేసుకోవచ్చని.. లేదా గ్రామాలలో ఉన్న రైతు సేవాకేంద్రాలలో సిబ్బంది సహాయంతో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఇందులో ఎస్సి, ఎస్టి, చిన్న, సన్నకారు, మహిళా లబ్దిదారులకుయంత్రాల యూనిట్ ధరలో 50% సబ్సిడీ ఇతర రైతులకు 40% సబ్సిడీ ఉంటుందన్నారు. వ్యవసాయ యంత్రాలు, పరికరాలను 9 రకాలుగా విభజించి సబ్సిడీపై అందిస్తోందన్నారు. రైతులకు అవసరమైన పవర్ టిల్లర్లు, రోటోవేటర్లు, హార్వెస్టింగ్ త్రెషర్లు, పురుగుమందులు పిచికారీ చేసేందుకు ఉపయోగించే స్ప్రేయర్లు ఇవ్వనున్నట్టు చెప్పారు. వీటితో పాటు నూర్పిడి యంత్రాలు, విత్తన గొర్రులు, ట్రాక్టర్ తో పనిచేసే వ్యవసాయ అనుబంధ పరికరాలు, 40 హెచ్.పి. వరకు సామర్థ్యం కలిగిన 2డబ్ల్యూడి, 4డబ్ల్యూడి ట్రాక్టర్ లను రైతులకు రాయితీ పై ఇస్తున్నట్టు వివరించారు. అయితే రైతులు నిర్ణీత గడువులోగానే దరఖాస్తు చేసుకోవాలని ఎమ్మెల్యే సునీత సూచించారు.



మడకశిర క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే రాజు నియోజకవర్గ మౌలిక సదుపాయాల కల్పనపై ఐదు మండలాల తహసీల్దార్లు, ఎంపీడీఓలు మరియు ఉపాధి హామీ ఏపీఓలతో విస్తృత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రధానంగా.. నియోజకవర్గ వ్యాప్తంగా ఏకకాలంలో 100 నూతన స్మశాన వాటికల నిర్మాణాలను పూర్తి చేసి, త్వరితగతిన వాటిని ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేలా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.



# సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

## కార్యక్రమంలో పాల్గొన్న మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు

మడకశిర (చైతన్యరథం): మడకశిర నియోజకవర్గవ్యాప్తంగా వివిధ సమస్యలతో అనారోగ్యానికి గురై ముఖ్యమంత్రి సహాయనిధి కోరిన 54మంది అర్హత కలిగిన లబ్ధిదారులకు మడకశిర క్యాంపు కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే టీటీడీ పాలకమండలి సభ్యుడు శ్రీసత్యసాయిజిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు ఎం ఎస్ రాజు చెక్కులు పంపిణీ చేశారు. లబ్ధిదారులకు మొదటగా భోజనాలు ఏర్పాటు చేశారు. స్వయంగా వారికి వడ్డించి, వారితో కలిసి ఎం.ఎస్.రాజు భోజనం చేశారు. వారితో కాసేపు ముచ్చటించి వారి ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. తదనంతరం లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. 54మంది లబ్ధిదారులకు రూ. 14,14,847 విలువయిన చెక్కులను అందించారు. ఆరోగ్య సమస్యలు, ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న తమకు చెక్కులు అందించడం పట్ల లబ్ధిదారులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎం.ఎస్.రాజు గారు మాట్లాడుతూ ప్రతి పేదవాడి ఆయుష్షు పెరగాలి, రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు వెళ్లాలి, రాష్ట్ర తలసరి ఆదాయం రెట్టింపు చేయాలన్నదే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు లక్ష్యం. వైసీపీ ఐదేళ్ల పాలనలో ముఖ్యమంత్రి సహాయనిధి అనే విధానం పేదవారికి అందని ద్రాక్షగా జగన్మోహన్ రెడ్డి మార్చాడు. పేదప్రజల ఆరోగ్యాన్ని గాలికొదిలేసి నిర్లక్ష్యంగా వ్యవహరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబుగారి ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం పేదలకు సాయం చేయడమే పరమావధిగా పనిచేస్తోంది. పేదలకు ఏ కష్టం వచ్చినా తక్షణమే వారిని కూటమి ప్రభుత్వం ఆదుకుంటోంది. రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమంత్రి సహాయనిధి ఎన్నో పేద కుటుంబాల్లో ఆనందాల వెలుగులు నింపుతోంది. మడకశిర నియోజకవర్గంలోనూ అర్హులైనవారందరికీ ఎలాంటి తారతమ్యాలు లేకుండా సీఎంఆర్ఎఫ్ పథకాన్ని అమలు చేస్తున్నాం. నియోజకవర్గ ప్రజలంతా ఈ విషయాలను గ్రహించాలన్నారు. తమకు ఏ ప్రభుత్వం మేలు చేస్తుందో పరిశీలించాలన్నారు. ఇంకా ఎవరైన అర్హులు ఉంటే ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోవాలని పిలుపునిచ్చారు. మడకశిర క్యాంపు కార్యాలయం తలుపులు ప్రజల కోసం ఎప్పుడూ తెరిచే ఉంటాయి. సిబ్బంది అనునిత్యం అందుబాటులోనే ఉంటారన్నారు. పేదవారి సంక్షేమం మన కూటమి ప్రభుత్వ ధ్యేయం అనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుపెట్టుకోవాలి అని రాజు అన్నారు.

# ఢిల్లీలో టీటీడీ భవనానికి అదనపు సౌకర్యాలు

## శ్రీవేంకటేశ్వర కళాశాల గవర్నింగ్ బాడీ సమావేశంలో నిర్ణయం, పాల్గొన్న టీటీడీ చైర్మన్ నాయుడు, ఈవో ముద్దాడ రవిచంద్ర



తిరుమల (చైతన్యరథం): ఢిల్లీలోని శ్రీవేంకటేశ్వర కళాశాల 157వ గవర్నింగ్ బాడీ సమావేశం తిరుమల తిరుపతి దేవస్థానం (తితిదే) చైర్మన్ బీఆర్ నాయుడు అధ్యక్షతన బుధవారం తిరుమలలోని అన్నమయ్య భవన్లో జరిగింది. తితిదే ఈవో ముద్దాడ రవిచంద్ర, బోర్డు సభ్యురాలు పనబాక లక్ష్మి, కళాశాల ప్రిన్సిపల్ ప్రొ. వర్ఘూల రవి పాల్గొన్నారు. విద్యార్థుల సౌకర్యార్థం ఢిల్లీలో ఆడిటోరియం, అదనపు బ్లాకుల నిర్మాణం చేపట్టాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని తరగతి గదుల్లో ఏసీలు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. తితిదే ఉద్యోగుల తరహాలో ఢిల్లీలోని శ్రీవేంకటేశ్వర కళాశాలలో పనిచేస్తున్న సిబ్బందికి లడ్డూ కార్డులు, శ్రీవారి దర్శనం కల్పించేందుకు ఆమోదం తెలిపారు. విద్యార్థులను పరిశోధనలు, ఆర్టికల్స్, పబ్లికేషన్స్ వైపు ప్రోత్సహించేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని సమావేశంలో తీర్మానించారు. అంతకుముందు కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వర్ఘూల రవి.. కళాశాల అభివృద్ధి, విద్యా కార్యక్రమాలపై సమగ్ర నివేదికను చైర్మన్, ఈవోకు అందించారు.

# మరణించిన టీడీపీ సభ్యు కుటుంబానికి బీమా చెక్కు అందజేత

మడకశిర (చైతన్యరథం): మడకశిర మండలం, వైబీహళ్లి గ్రామ పంచాయతీ, జిల్లెడుగుంట గ్రామానికి చెందిన తెలుగుదేశంపార్టీ కార్యకర్త కుటుంబానికి ప్రమాదబీమా చెక్కును స్థానిక శాసనసభ్యుడు రాజు అందజేశారు. జిల్లెడుగుంట గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త నాగలక్ష్మ్మ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించారు. ఈ విషయాన్ని తెలుగుదేశంపార్టీ కార్యకర్తల సంక్షేమ విభాగానికి ఎమ్మెల్యే తీసుకెళ్లారు. పార్టీ సభ్యులకు వర్తింపజేసే ప్రమాద బీమా రూ. 5లక్షల చెక్కును బాధిత కుటుంబానికి రాజు అందించారు. బాధిత కుటుంబానికి ధైర్యం చెప్పారు. తెలుగుదేశంపార్టీ కార్యకర్తలకు పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. తెలుగుదేశంపార్టీకి కార్యకర్తలే అధినేతలు అని....ఈ దేశంలో కార్యకర్తలు నడిపే ఏకైక పార్టీ తెలుగుదేశంపార్టీ అనే విషయాన్ని గుర్తు చేశారు. తెలుగుదేశంపార్టీ కార్యకర్తలు ఏ సమస్య ఉన్నా, ఏ అవసరం ఉన్నా మడకశిర క్యాంపు కార్యాలయానికి వచ్చి చెప్పుకోవచ్చన్నారు. పార్టీ అన్నివేళలా అండగా ఉంటుందని తెలిపారు.



## బే ఏరియాలో కన్నుల పండుగగా

# పాఠశాల వార్షికోత్సవం

### హాజరైన విశాఖ ఎంపీ శ్రీభరత్





బే ఏరియా: ఉత్తర అమెరికా తెలుగు సంఘం తానా, మరియు బే ఏరియా తెలుగు అసోసియేషన్ (బాటా) సంయుక్తంగా నిర్వహించిన పాఠశాల 13వ వార్షికోత్సవం (వసంతోత్సవం) అత్యంత వైభవంగా జరిగింది. విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, శ్రేయోభిలాషులతో కలిపి దాదాపు 500 మందికి పైగా అతిథులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ వార్షికోత్సవంలో భాగంగా సుమారు 6 గంటల పాటు సాగిన కార్యక్రమాలు వచ్చిన అతిథులందరికీ కనువిందు చేసింది. గుణపాఠం (నాటిక), పరమానందయ్యగారి శిష్యులు (నాటిక), శివసంకల్పం (నాటిక)ను పిల్లలు ప్రదర్శించారు. వీటితో పాటు శ్లోకాలు, పద్యాలు, గేయాలను పాఠశాల పిల్లలు ఆలపించారు.కార్యక్రమంలో అత్యంత ఆసక్తికరమైన అంశం గ్రాడ్యుయేషన్ వాక్. వివిధ కేంద్రాలకు చెందిన ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు వేదికపై నడుస్తూ వచ్చి సర్టిఫికెట్లు అందుకున్నారు. రంగురంగుల బ్యానర్లు, కళాఖండాలు మరియు పూలతో అలంకరించిన ఆడిటోరియం పండుగ వాతావరణాన్ని తలపించింది.



అతిథులు, నిర్వాహకులు అందరూ సంప్రదాయ దుస్తులలో మెరిసిపోయారు.

ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా విశాఖపట్నం ఎంపీ ఎం. శ్రీభరత్, ఏపీ ప్రభుత్వ ఉత్తర అమెరికా ప్రత్యేక ప్రతినిధి  జయరాం కోమటి హాజరై పాఠశాల బృందాన్ని అభినందించారు. ప్రవాస తెలుగు పిల్లలు ప్రదర్శించిన అద్భుతమైన ప్రదర్శనలను చూసి వారు ఆశ్చర్యపోయారు. తానా అధ్యక్షులు నరేన్ కొడాలి, తానా ఈవీపీ శ్రీనివాస్ లావు ఈ కార్యక్రమం విజయవంతం అయినందుకు శుభాకాంక్షలు తెలియజేశారు. సుధీర్ వున్నం (తానా ఉత్తర కాలిఫోర్నియా ప్రాంతీయ ప్రతినిధి), భాను మాగులూరి (పాఠశాల చైర్మన్), ప్రసాద్ మాంగిన (పాఠశాల కో-చైర్మన్), శివ కాడ (బాటా ప్రెసిడెంట్), విజయ ఆసూరి (అడ్వైజర్), డాక్టర్ రమేష్ కొండ (అడ్వైజర్) మరియు డాక్టర్ గీతా మాధవి (కరికులమ్ డైరెక్టర్) పాఠశాల వార్షికోత్సవానికి విచ్చేసిన విద్యార్థులు, తల్లిదండ్రులను అభినందించారు. వారు పాఠశాల ఉపాధ్యాయులు, సమన్వయకర్తల కృషిని ప్రశంసించారు. పాఠశాల ఏటేటా వృద్ధి చెందుతోందని, ప్రస్తుతం బే ఏరియాలో 250 మందికి పైగా విద్యార్థులు ఉన్నారని వారు పేర్కొన్నారు. ఎన్ఆర్ ఐ పిల్లల కోసం ప్రత్యేకంగా రూపొందించిన పాఠ్యాంశాలు సులభంగా నేర్చుకునేలా ఉండటం పాఠశాల ప్రత్యేకతగా వివరించారు. తెలుగు భాష, సంస్కృతిని భావితరాలకు అందించడమే పాఠశాల కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని వారు పేర్కొన్నారు.

తానా బృందం సభ్యులు సుధీర్ వున్నం (తానా ఉత్తర కాలిఫోర్నియా ప్రాంతీయ ప్రతినిధి), వెంకట్ అడుసుమిల్లి (తానా ఎడ్యుకేషన్ కోఆర్డినేటర్), భక్త బల్లా (తానా ఫౌండేషన్ సెక్రటరీ), శ్రీకాంత్ దొడ్డపనేని (ఫౌండేషన్ ట్రస్టీ), వెంకట్ కోగంటి (తానా బోర్డ్ ఆఫ్ డైరెక్టర్), ఇతర తానా నాయకులు కూడా ఈ వేడుకకు హాజరయ్యారు.బాటా అధ్యక్షులు శివ సంతోషం వ్యక్తంచేస్తూ.. పాఠశాల కార్యక్రమం లో బాటా బృందం పూర్తిగా భాగస్వామ్యం అయిందని, తమ మద్దతు ఎప్పుడూ ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన బాటా కార్యవర్గ కమిటీ సభ్యులైన వరుణ్ (వైస్ ప్రెసిడెంట్), హరి ఎస్, సందీప్ కె, సంకేత్‌లను పరిచయం చేశారు. స్టీరింగ్ కమిటీలో రవి తిరువీధుల, కామేష్ మళ్ళ, యశ్వంత్ కుదరవల్లి, సుమంత్ పుసులూరి సభ్యులుగా ఉన్నారు. కల్చరల్ డైరెక్టర్లుగా శ్రీదేవి పసుపులేటి, శ్రీలు వెలిగేటి, శిరీష బత్తుల, తారక దీప్తి నామినేటెడ్ కమిటీలో సురేష్ శివపురం, రవి పోచిరాజు, హరీష్ ఐనంపూడి, సుధాకర్ బైరి యూత్ కమిటీ సభ్యులుగా గౌతమి, సింధు, అడ్వైజరీ బోర్డు సభ్యులు జయరాం కోమటి, విజయ ఆసూరి, వీరు వుప్పల, ప్రసాద్ మాంగిన, కరుణ్ వెలిగేటి, రమేష్ కొండ, కళ్యాణ్ కట్టమూరి, హరినాథ్ చికోటి ఈ వేడుకను విజయవంతం చేసినందుకు బాటా బృందాన్ని అభినందించారు.

బే ఏరియా పాఠశాల సమన్వయకర్తలు శ్రీదేవి ఎర్నేని, సురేష్ శివపురం, శ్రీదేవి పసుపులేటి, రామ దాసు పులి, రవి పోచిరాజు, సునీత రాయపనేని, టీచర్లు శ్రీకాంత్ దాసరధి, షీలా గోగినేని, శరత్ పోలవరపు, దీప్తి మందలి, రాగిణి అరసద, పద్మ సొంటి, శ్రీదివ్య యలమంచి, శ్యామ్ బాలే, శ్రీనివాస్ కొల్లి మరియు విలేఖ్య వెనిగళ్ళ తదితరులు ఈ వేడుక విజయవంతానికి కృషి చేశారు. కార్యక్రమ వేదిక వద్ద విద్యార్థుల నమోదు కోసం రిజిస్ట్రేషన్ బూత్ మరియు ఈ-లెర్నింగ్‌పై డెమో ఏర్పాటు చేశారు. అతిథులందరికీ "భీమవరం రుచులు" వారిచే అత్యంత రుచికరమైన విందు భోజనం వడ్డించారు.

## న్యూజెర్సీలో తెలుగు కళా సమితి ఆధ్వర్యాన

# ఘనంగా ఉగాది వేడుకలు

### దాము గేదెలకు జీవిత సాఫల్య పురస్కారం

న్యూజెర్సీ(అమెరికా):న్యూజెర్సీలోని తెలుగు కళాసమితి ఆధ్వర్యంలో ఉగాది వేడుకలు, పురస్కారాల అందజేత కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ముఖ్య అతిథులుగా పద్మభూషణ్ డా.నోరి దత్తాత్రేయుడు, ఉపేంద్ర చివుకుల, గుంటూరు మిర్చియార్డు మాజీ చైర్మన్ మన్నవ సుబ్బారావు, సంగీత దర్శకులు ఆర్పీ పట్నాయక్ హాజరయ్యారు. కార్యక్రమానికి తెలుగు కళాసమితి అధ్యక్షులు మధు సూధనరావు అన్నా అధ్యక్షత వహించారు. TFAS మాజీ అధ్యక్షులు దాము గేదెల సేవలను గుర్తించి జీవిత సాఫల్య పురస్కారాని ప్రదానంచేశారు. ఈసందర్భంగా నోరి దత్తాత్రేయుడు మాట్లాడుతూ..భాషే సాంస్కృతికవారధి అని అన్నారు. ఒక జాతి అస్థిత్వాన్ని, ప్రత్యేకతను చాటిచెప్పేది మాతృ భాష లేనని తెలిపారు. తెలుగువారి సమక్షంలో ఈ ఉగాది పురస్కారం అందుకోవడం చాలా ఆనందాన్ని ఇచ్చిందన్నారు. రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబు, రేవంత్ రెడ్డిలు ఇద్దరూ వైద్య ఆరోగ్య రంగానికి ప్రభుత్వ ప్రత్యేక సలహాదారుగా నియమించారని తెలిపారు.

తెలుగు కళాసమితి అధ్యక్షులు శ్రీ మధు అన్నా మాట్లాడుతూ.. తెలుగుకళా సమితి ఆశయాలు, విలువల గురించి ప్రస్తావిస్తూ తనకు దక్కిన రెండు సంవత్సరాల సేవను ఎంతో సంతోషంగా, బాధ్యతగా నిర్వహించానన్నారు. మన్నవ సుబ్బారావు మాట్లాడుతూ.. తెలుగువారి సంస్కృతిని, వారసత్వ సంపదను




టీఎఫ్ఏఎస్ పరిరక్షిస్తున్నందుకు కార్యవర్గ సభ్యులను అభినందించారు. ఆర్పీ పట్నాయక్ మాట్లాడుతూ.. మాతృ భాషను విస్మరించిన ఏ జాతి కూడా మనుగడను సాగించలేదన్నారు. ఈ వేడుకలను పురస్కరించుకుని ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఫోటో ఎగ్జిబిషన్ ఆకట్టుకుంది. శ్రీమతి కోకిల మంజులశ్రీ పంచాంగ శ్రవణం చేశారు. శ్రీచిట్టిశర్మ గారు వేదపఠనం చేసారు.ఎన్నో విశేషాల తో ప్రచురితమవుతున్న తెలుగుజ్యోతి పత్రిక గురించి కుమార్ తాడేపల్లి వివరించారు. ప్రవాసాంధ్రుల సంప్రదాయ వస్త్రధారణతో నిర్వహించిన ప్రదర్శన ప్రశంసలందుకుంది. TFAS సంస్థలో ముఖ్యులైన పెద్దలు శ్రీమతి రాధ కాశీనాధుని, శ్రీమతి రేణు తాడేపల్లి, T.P.రావు, రాజారావు బండారు, రవిక్రిష్ణ  అన్నదానం పాల్గొన్నారు.

2026-28కి అధ్యక్షురాలుగా ఎన్నికైన శ్రీమతి ఉమా మాఖం, 8 మంది కార్యవర్గ సభ్యుల చేత సుధాకర్ ఉప్పల ప్రమాణ స్వీకారం చేయించారు. మధు అన్నాని కళా సాంస్కృతిక సార్వ భౌమ బిరుదుతో సత్కరిస్తూ జీవన సాఫల్య పురస్కారం ఇవ్వాలని పలువురు వక్తలు కోరారు. స్వర సామ్రాట్, డా.టీ శరత్ చంద్ర, రంగస్థల కళాకారులు అశోక్ చింతకుంటలను ఉగాది పుర స్కారాలతో సత్కరించారు. ప్రత్యేక అతిథులుగా భాను మాగులూరి, శ్రీ అట్లూరి, శ్రీమతి స్వాతి అట్లూరి, మోహన్ పటలోల, శ్రీహరి మందడి, శ్రీనివాస్ గనగోని, కిరణ్ దుద్దగి, రాజా కసుకుర్తి, భాస్కర్ భూపతి, సురేష్ చాటకొండు,రవి నిమ్మా, శ్రీనివాస్ భీమినేని తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 2024-26టీఎఫ్ఏఎస్ కార్య వర్గ సభ్యులైన సత్య వెంకటతాతా, ప్రసాద్ ఊటు కూరి, శ్రీమతి వాణి కూనిశెట్టి,శేషగిరిరావు కంభం నెట్టు, అరుంధతి శావెల్లి, శ్రీమతి వరలక్ష్మి రాధాకృష్ణ, శ్రీమతి లత మాదిశెట్టి, లోకేందర్ గిర్కల పాల్గొన్నారు.







# రండి రండి.. కొలువు తీరగ రారండి!



## టీవీకే అధినేత విజయ్‌కు తమిళనాడు గవర్నర్ ఆహ్వానం

తమిళనాడులో ప్రభుత్వ ఏర్పాటుకు టీవీకే అధినేత విజయ్‌కు రాష్ట్ర గవర్నర్ ఆహ్వానం పంపారు. ఈ మేరకు ఆయనకు పంపిన ఆహ్వాన ప్రకటనను లోక భవన్ విడుదల చేసింది. నేడు సాయంత్రం 4 గంటలకు టీవీకే అధినేత గవర్నర్ను కలవనున్నారు. ఎన్నికల్లో విజయం సాధించినప్పటికీ.. ప్రభుత్వం ఏర్పాటుకు అవసరమైన మ్యాజిక్ ఫిగర్ 118 సీట్లు దక్కకపోవడంతో ఇతర పార్టీల మద్దతు కోసం టీవీకే ప్రయత్నాలు చేస్తోంది. ఈ నేపథ్యంలో గవర్నర్ నుంచి ఆహ్వానం అందింది. అయితే టీవీకే ఏ పార్టీతో ముందుకెళ్తుందనే విషయంపై స్పష్టత లేకపోవడంతో రెండు వారాల్లో మెజారిటీ నిరూపించుకుంటామని ఆ పార్టీ ఇప్పటికే గవర్నర్ను కోరింది.

### టీవీకేకు మద్దతిచ్చిన కాంగ్రెస్..

మెజార్టీ మార్కు 10 అడుగుల దూరంలో ఉన్న టీవీకేకు మద్దతు ప్రకటిస్తూ కాంగ్రెస్ లేఖ విడుదల చేసింది. ప్రభుత్వ ఏర్పాటులో టీవీకేకు పూర్తి మద్దతిస్తామని ప్రకటించింది. విజయ్ తమ మద్దతు కోరారని.. దానిపై సీఎల్పీలో చర్చించి నిర్ణయం తీసుకున్నామని తెలిపింది. మతతత్వ శక్తులను పార్టీలో చేర్చుకోకూడదని విజయ్కు షరతు పెట్టామని.. అందుకు ఒప్పుకోవడంతో ఆ పార్టీకి మద్దతిస్తున్నామని పేర్కొంది. తమ కూటమి పెరియార్, అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పని చేస్తుందని వివరించింది. తమిళ ప్రజలు లౌకిక, సంక్షేమ ప్రభుత్వం కావాలని తీర్పునిచ్చారని పేర్కొంది. లోక్సభ, రాజ్యసభ, స్థానిక ఎన్నికల్లోనూ టీవీకేతో కలిసి పని చేస్తామని కాంగ్రెస్ తన లేఖలో వెల్లడించింది.

# పేలుళ్లతో దద్దరిల్లిన పంజాబ్



వరుస పేలుళ్లతో పంజాబ్ దద్దరిల్లింది. రెండు గంటల్లో రెండు చోట్ల పేలుళ్లు చోటుచేసుకోవడం తీవ్ర కలకలం రేపింది. ఈ రెండు ఘటనలూ ఆర్మీ యూనిట్లకు సమీపంలోనే జరగడం మరింత ఆందోళనలను రేకెత్తిస్తోంది. మంగళవారం రాత్రి 8 గంటల సమయంలో జలంధర్‌లోని బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ ప్రధాన కార్యాలయం సమీపంలో పేలుడు చోటుచేసుకుంది. కార్యాలయం బయట పార్క్ చేసి ఉన్న ఒక స్కూటర్ పేలింది. దీంతో పెద్దఎత్తున మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదని పోలీసులు వెల్లడించారు. ఘటనాస్థలం సమీపంలో ఉన్న పలు వాహనాలు దెబ్బతిన్నట్లు పేర్కొన్నారు. ఒక కిలోమీటరు వరకు పేలుడు శబ్దాలు వినిపించాయని స్థానికులు తెలిపారు. ఈ పేలుడులో ఏదైనా కుట్రకోణం ఉందా అనే దానిపైనా అధికారులు దర్యాప్తు ప్రారంభించారు..

ఈ ఘటన జరిగిన రెండు గంటలు తర్వాత.. అమృత్సర్‌లో మరో పేలుడు చోటుచేసుకుంది. అటారీ రోడ్డులోని ఆర్మీ ఖాసా కంటోన్మెంట్ పరిధిలో ఈ ఘటన జరిగింది. ఈ ప్రదేశంలో రేకును పోలిన శకలాలు దొరికాయని.. దీంతో ఎవరో పేలుడు పరికరాన్ని విసరడం వల్లే ఈ ఘటన జరిగిందని పోలీసులు అనుమానిస్తున్నారు. గుర్తుతెలియని వ్యక్తులు మాస్కులు ధరించి, దాడి చేసి, ఆ తర్వాత అక్కడి నుంచి పారిపోయినట్లు ప్రాథమిక విచారణలో తెలిసింది.

### జలంధర్ పేలుడు మా పనే: కేఎస్ఏ

జలంధర్లో చోటుచేసుకున్న ఈఐడీ పేలుడు తమ పనేనని ఖలిస్థానీ లిబరేషన్ ఆర్మీ ప్రకటించింది. ఫిబ్రవరిలో గురుదాస్పూర్ జిల్లాలో పంజాబ్ పోలీసుల చేతిలో హతమైన ఉగ్రవాది రంజీత్ సింగ్ మృతికి ప్రతీకారంగానే ఈ పేలుడు జరిపినట్లు ఓ ప్రకటనలో కేఎల్ఏ పేర్కొంది. ఈ పేలుడులో ఇద్దరు బీఎస్ఎఫ్ జవాన్లు మరణించగా.. మరో ముగ్గురు గాయపడ్డారని తెలిపింది. అయితే, ఈ మరణ వార్తలను పోలీసు అధికారులు ఖండించారు.

# పశ్చిమ బెంగాల్‌కు అదనపు బలగాలు

### సీఈసీ జ్ఞానేశ్ కుమార్ కీలక ఆదేశాలు

పశ్చిమ బెంగాల్ ఎన్నికల ఫలితాలు రాజకీయ దుమారానికి దారితీశాయి. ఫలితాలు వెలువడిన తర్వాత పలుచోట్ల భాజపా, టీఎంసీ వర్గాల మధ్య ఘర్షణలు చెలరేగాయి. ఈ క్రమంలోనే మంగళవారం అర్ధరాత్రి కోల్కతాలోని తృణమూల్ పార్టీ కార్యాలయంపైకి బుల్డోజర్ వెళ్లడంతో తీవ్ర ఉద్రిక్తతలు చోటు చేసుకున్నాయి. అర్ధరాత్రి సమయంలో హాగ్ మార్కెట్ ప్రాంతంలోని టీఎంసీ న్యూమార్కెట్ యూనియన్ ఆఫీసు వద్దకు వచ్చిన కొందరు వ్యక్తులు.. బుల్డోజరుతో దాన్ని కూల్చేశారు. అత్యంత రద్దీ ప్రాంతంలో ఉన్నట్టుండి ఈ ఘటన చోటుచేసుకోవడంతో స్థానిక దుకాణదారులు భయాందోళనకు గురయ్యారు. వెంటనే తమ దుకాణాలు మూసేసి అక్కడినుంచి పారిపోయారు. ఈ ఘటనలో టీఎంసీ కార్యాలయం పూర్తిగా ధ్వంసం కావడం గమనార్హం. బుల్డోజర్లు తీసుకొచ్చిన వారి చేతుల్లో భాజపా, ఆర్ఎస్ఎస్ జెండాలు కన్పించడం చర్చనీయాంశమైంది. ఈ సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే అక్కడికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. కూల్చివేత దృశ్యాలను టీఎంసీ తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసింది. "భాజపా పరివర్తన్ మొదలైంది. ఈ మార్పు బుల్డోజర్‌తో వచ్చింది. భాజపా కార్యకర్తలు వీధుల్లోకి వెళ్లి దాడులకు పాల్పడేందుకు ఆ పార్టీ అధిష్టానం వారికి లైసెన్స్ ఇచ్చినట్లు ఉంది. ఈ రోజు దుకాణాలు, ఆఫీసులను కూలుస్తున్నారు. రేపు రాజకీయ ప్రత్యర్థులనూ వదిలిపెట్టరేమో..!" అని టీఎంసీ మండిపడింది. కోల్కతాతో పాటు ఇతర ప్రాంతాల్లోనూ ఘర్షణలు చెలరేగాయి. బిజోయ్ గఢ్ తృణమూల్ అభ్యర్థికి చెందిన కార్యాలయాన్ని ధ్వంసం చేశారు. ఆర్ జోకర్ హత్యాచార బాధితురాలి తల్లి గెలిచిన పనిహటీలో తృణమూల్ కార్యాలయాన్ని దుండగులు ధ్వంసం చేశారు. ఈ పరిణామాల నేపథ్యంలో సీఈసీ జ్ఞానేశ్ కుమార్ కీలక ఆదేశాలు: జారీ చేశారు. సమస్యాత్మక ప్రాంతాల్లో అదనపు భద్రతను మోహరించాలని పేర్కొన్నారు. ఉద్రిక్తతలకు పాల్పడే వారిని తక్షణమే అరెస్టు చేయాలని ఆదేశించారు.

# టీఎంసీపై రూ. 100 కోట్ల దావా

### లియోనెల్ మెస్సీ టూర్ ప్రమోటర్ శతద్రు దత్తా



తృణమూల్ కాంగ్రెస్ పార్టీపై రూ.100 కోట్లు దావా వేస్తా అని లియోనెల్ మెస్సీ టూర్ ప్రమోటర్ శతద్రు దత్తా హెచ్చరించారు. గతేడాది మెస్సి భారత పర్యటన సందర్భంగా కోల్కతా స్టేడియంలో అనుచిత ఘటనలు చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. ఈ కేసుకు సంబంధించి శతద్రు జైలుకు కూడా వెళ్లాల్సి వచ్చింది. తాజాగా జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో టీఎంసీ ఓడిపోయిన నేపథ్యంలో ఆయన సోషల్ మీడియా వేదికగా వరుస పోస్టులు పెట్టారు. కోలకతాలోని సాల్ట్ లేక్ వద్ద జరిగిన ఘటన తర్వాత టీఎంసీ తన మూడేళ్ల కష్టాన్ని నాశనం చేసి.. తన ప్రతిష్టకు భంగం కలిగించిందని శతద్రు ఆరోపించారు. 'ఎన్నికల్లో ఓడినంత మాత్రాన మీకు శిక్ష పడిందని అనుకోవద్దు. నేను మీపై పరువు నష్టం కేసు. పెడతా. అవసరమైతే సుప్రీంకోర్టుకు వెళ్లి.. చివరివరకు పోరాడతా' అని ఆయన పోస్టులో రాసుకొచ్చారు. పదవీ విరమణ చేయనున్న బెంగాల్ క్రీడాశాఖ మంత్రి ఆరూప్ బిస్వాస్పై కూడా శతద్రు మండిపడ్డారు. మంత్రి, ఆయన సహచరులు ఫుట్బాల్ ఆటగాడి చుట్టూ గుమిగూడటం వల్లే స్టేడియంలోని ప్రేక్షకుల్లో ఆగ్రహం రేకెత్తించిందన్నారు. 'స్టేడియంలో ఫొటోలు తీయవద్దని నేను పదేపదే అతనికి చెప్పాను. కానీ, బిస్వాస్ తన అధికారాన్ని దుర్వినియోగం చేసి ఫొటోలు తీశాడు.. దీనికి అతను మూల్యం చెల్లించుకోక తప్పదు' అని ఆయన అన్నారు.




# సంయమనం కాదు.. సమరమే!

### భారత రక్షణ రంగానికి ఆపరేషన్ సింధూర్ అందించిన సందేశం

2025, మే 6-7 అర్ధరాత్రి.. శత్రుదేశానికి వెన్నులో వణుకు తెప్పించే తేదీ ఇది. యావత్ భారతావని సగర్వంతో ఉప్పొంగిన రోజు అది. ఈ రోజునే పాకిస్థాన్ భారత్ 'ఆపరేషన్ సిందూర్ తో విరుచుకుపడింది. కశ్మీర్లోని పహల్గాంలో అమాయక టూరిస్టులను పొట్టన పెట్టుకున్న ఉగ్రవాదులు, వారి తండాలను క్షిపణులతో తుదముట్టించింది. ఈ దాడితో భారత సైనిక సామర్థ్యం ఏంటో. ప్రపంచానికి చాటిచెప్పడం మాత్రమే కాదు.. దేశ భద్రత విషయంలో మన నియమాలను పునర్ నిర్వచించుకున్నామని,ˊరిమితులు/హద్దులు మార్చుకున్నామనే శత్రువుకు గట్టి సందేశమిచ్చినట్లయ్యింది..! 2025 ఏప్రిల్ 22న పహల్గాంలోని పర్యాటక ప్రాంతంపై విరుచుకుపడిన ముష్కరులు 26 మంది అమాయకులను పొట్టన పెట్టుకున్న సంగతి తెలిసిందే. ఈ ఘటనతో యావత్ దేశం దిగ్భ్రాంతికి గురైంది. ఈ దాడి వెనుక పాక్ కేంద్రంగా పనిచేస్తోన్న ఉగ్రమూకల హస్తం ఉందని నిర్ధారించుకున్న భారత సైన్యం... సమయం చూసి, దాయాదిపై నిప్పులు కురిపించింది. మే 6-7 తేదీ అర్ధరాత్రి పాకిస్థాన్ భూభాగంలోని ఉగ్ర స్థావరాలపై మెరుపు దాడులు జరిపింది. పాక్, పీటకేలోని 0 కీలక స్థావరాలను లక్ష్యంగా చేసుకుని బాంబులు ప్రయోగించింది. జైషే మహ్మద్, లష్కరే తయ్యి బాకు చెందిన కీలక స్థావరాలను మట్టికరిపించి భారీ విజయం సాధించింది.

ఈ ఘటనతో దాయాది ఉలిక్కిపడింది. ఆ తర్వాత ప్రతిదాడులకు పాల్పడింది. వాటిని మన సైన్యం సమర్థంగా తిప్పికొట్టడమే గాక... పాక్ కు చెందిన కీలక వైమానిక స్థావరాలపైనా కోలుకోలేని దెబ్బకొట్టింది. దాదాపు 88 గంటల భీకర ఆపరేషన్ శత్రుదేశం కాళ్లబేరానికి రాకతప్పలేదు. దీంతో మే 10వ తేదీ సాయంత్రం ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందంతో ఆపరేషన్ సిందూర్' నిలిచింది. ఉగ్రవాదంపై పోరాటం విషయంలో భారత్ తమ హద్దులను ˊపునర్నిర్వచించుకున్నట్లయ్యింది. వ్యూహాత్మక సంయమనం కాదు.. అవసరమైతే సమరమే అని మన దేశం చాటిచెప్పింది. ప్రత్యర్థి అణు బెదిరింపులను తిప్పికొట్టగలమని, భవిష్యత్తులో ఇలాంటి ముప్పులు ఎదురైతే అత్యంత వేగంగా స్పందించగలమని నిరూపించింది. పహల్గాం ఉగ్రదాడిలో మరణించిన వారంతా మగవాళ్లే ముఖ్యంగా జంటల్లో వారిని వేరు చేసి... మతం అడిగి మరీ కాల్చి చంపారు. మృతులంతా హిందువులే. ఉగ్రమూకలపై ప్రతీకారం తీర్చుకునేలా ఈ ఆపరేషన్కు సిందూర్ అని పేరు పెట్టారు. ఈ పేరులోని ఆంగ్ల అక్షరాలు పూర్తిగా నలుపు రంగులో ఉన్నాయి. సిందూర్లోని 'ఓ' అనే ఆంగ్ల అక్షరం స్థానంలో కుంకుమ భరిణె ఉంచారు. ఉగ్రదాడిలో భర్తలను కోల్పోయిన మహిళల ప్రతీకారానికి చిహ్నంగా దీన్ని చూడొచ్చు. ఇక, ఈ ఆపరేషన్లో మహిళా అధికారులు కూడా కీలక పాత్ర పోషించారు. ఈ క్రమంలోనే మెరుపు దాడులకు సంబంధించిన వివరాలను కూడా భద్రతా బలగాలకు చెందిన ఇద్దరు మహిళా అధికారులు కర్నల్ సోఫియా ఖురేషి, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ వెల్లడించడం అప్పట్లో అందరి దృష్టిని ఆకర్షించింది. నారీ శక్తి. మహిళా నాయకత్వానికి ప్రతీకగా కేంద్రం మీడియా బ్రీఫింగ్ కోసం వీరిని ఎంచుకుంది. సైనిక దళాల సంయుక్త కృషితో 'ఆపరేషన్ సిందూర్‌లో భారత్ అద్భుతమైన విజయం సాధించిన సంగతి తెలిసిందే. అయితే, భవిష్యత్తులో యుద్ధాలు కేవలం గగనతలానికి మాత్రమే పరిమితం కావని ఈ మిలిటరీ ఆపరేషన్ స్పష్టమైందని రక్షణ రంగ నిపుణులు చెబుతున్నారు. సైబర్ వార్ఫేర్తో పాటు విభిన్న వ్యూహాలపై: మనం దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని చెబుతున్నారు.

సిందూర్ సమయంలో శత్రుదేశం నుంచి ముంచుకొచ్చిన డ్రోన్లను మనం సమర్థంగా ఎదుర్కొన్నాం. అదే సమయంలో సామాజిక మాధ్యమాల్లో విపరీతమైన అసత్య ప్రచారాన్ని కూడా. ఎదుర్కోవాల్సి వచ్చింది. ఇలాంటి తప్పుడు సమాచారాల వ్యాప్తితో బలగాలతో పాటు దేశ పౌరుల ఆత్మస్థైర్యం దెబ్బతినే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరించారు. 'సిందూర్ వేళ పాకిస్థాన్ కుప్పలుతెప్పలుగా డ్రోన్లను ప్రయోగించింది. వాటన్నింటిని మనం నేలకూల్చాం. కానీ, ప్రతిసారీ ఇలాగే జరగకపోవచ్చు. అందుకే యాంటీ డ్రోన్ సామర్థ్యాలను మరింత పెంచుకోవాల్సిన అవసరం ఉంది" అని ఎయిర్ కమాండర్ గౌరవ్. ఎం. త్రిపాఠి (రిటైర్డ్) పేర్కొన్నారు.

# ‘కాదంటే.. మళ్లీ బాంబులే’

## ఎపిక్ ఫ్యూటీ ముగుస్తుందనే అనుకుంటున్నా - ‘ట్రూత్ సోషల్’ వేదికగా డొనాల్డ్ ట్రంప్

ఒకవేళ ఇరాన్ తమతో ఒప్పందం కుదుర్చుకుంటే ఆపరేషన్ ‘ఎపిక్ ఫ్యూరీ’ ముగిసిపోతుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నారు. ఈ క్రమంలో ఇరాన్ సహా అందరికీ హర్మూజ్ జలసంధి తెరుచుకుంటుందని చెప్పారు. లేనిపక్షంలో మళ్లీ బాంబు దాడులు మొదలవుతాయని హెచ్చరించారు. అవి మునుపటికంటే భీకరస్థాయిలో, మరింత తీవ్రతతో ఉంటాయని ‘ట్రూత్ సోషల్’ వేదికగా పేర్కొన్నారు. యుద్ధం ముగింపు దిశగా ఓ ఒప్పందం కుదిరే అవకాశాలు ఉన్నాయని వార్తలు వస్తున్న వేళ ట్రంప్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. యుద్ధాన్ని ముగించేందుకు, మరింత వివరణాత్మక అణు చర్చల కోసం ఫ్రేమ్ వర్క్‌ను ఏర్పాటు చేసేందుకు అమెరికా, ఇరాన్లు ఓ ఒప్పందానికి చేరువవుతున్నాయని సంబంధిత వర్గాలను ఉటంకిస్తూ.. ఓ అమెరికా మీడియా సంస్థ పేర్కొంది. అణు కార్యక్రమాల తాత్కాలిక నిషేధానికి ఇరాన్ ముందుకు రావడం, హర్మూజ్ జలసంధిలో ఆంక్షలు ఎత్తేయడం, ఇరాన్‌కు చెందిన నిధుల విడుదలకు అమెరికా అంగీకరించడం వంటివి ఈ ఒప్పందంలో ఉన్నాయని తెలిపింది.





**‘ప్రాజెక్టు ఫ్రీడమ్’కు బ్రేక్..**

పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. హర్మూజ్ జలసంధిలో చిక్కుకుపోయిన విదేశీ నౌకలను సురక్షితంగా తీసుకొచ్చేందుకు ప్రారంభించిన ‘ప్రాజెక్ట్ ఫ్రీడమ్’కు బ్రేక్ పడింది. ఇరాన్‌తో దౌత్య చర్చల్లో పురోగతి నేపథ్యంలో.. దీన్ని తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్టు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. ఈమేరకు ఆయన ట్రూత్ సోషల్‌లో పోస్టు పెట్టారు. పాకిస్థాన్, ఇతర దేశాల అభ్యర్థన మేరకు, ఇరాన్‌పై సాధించిన విజయాన్ని దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్టు ట్రంప్ తెలిపారు. ఈ క్రమంలో ఇరాన్ ప్రతినిధులతో ఒక సంపూర్ణ, తుది ఒప్పందం దిశగా కొనసాగుతోన్న ప్రయత్నాల్లో పురోగతి సాధించామన్నారు. ఇరాన్ ఓడరేవులపై దిగ్బంధనం మాత్రం కొనసాగుతోందని స్పష్టంచేశారు. ఒప్పందంపై పూర్తి స్పష్టత వచ్చేంతవరకు ప్రాజెక్ట్ ఫ్రీడమ్‌ను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్టు వెల్లడించారు. ఇక, ఓవల్ ఆఫీసులో విలేకరులతో మాట్లాడుతూ.. ఇరాన్ బహిరంగ ప్రకటనలకు విరుద్ధంగా తమతో ఒక ఒప్పందం చేసుకునేందుకు రహస్యంగా ప్రయత్నిస్తుందని ట్రంప్ అన్నారు. ఈసందర్భంగా ఇరాన్ లొంగిపోవాలని హెచ్చరించారు. తాము పూర్తిస్థాయిలో పోరాటానికి దిగితే.. వారు దాన్ని ఆపలేరని వ్యాఖ్యానించారు. అమెరికా– ఇజ్రాయెల్, ఇరాన్ యుద్ధం నేపథ్యంలో హర్మూజ్ మీదుగా నౌకల రాకపోకలకు తీవ్ర అడ్డంకులు ఏర్పడిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో విదేశీ నౌకలను జలసంధి నుంచి సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చే ఉద్దేశంతో ట్రంప్ ఇటీవల ఈ ప్రాజెక్ట్ ఫ్రీడమ్‌ను ప్రకటించారు. దీన్ని మానవతా చర్యగా అభివర్ణించారు. కాగా.. ఇది ప్రారంభమైన కొన్ని గంటలకే తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్టు ట్రంప్ ప్రకటించడం గమనార్హం.

**ఇరాన్‌కు పోప్ సాయం: ట్రంప్**

వలసదారులను అగౌరవపరచకూడదనే తన వ్యాఖ్యల ద్వారా పోప్ లియో ఇరాన్‌కు సాయం చేస్తున్నారని, ప్రపంచాన్ని అభద్రతలోకి నెట్టేస్తున్నారని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విమర్శించారు. ఇరాన్ వద్ద అణ్వాయుధం ఉండటం సబబేనని ఆయన అంటున్నారని, అది అంత మంచిది కాదని, ఆయన క్యాథలిక్కులను ప్రమాదంలో పడేస్తున్నారని స్పష్టం చేశారు. సోమవారం ఓ ఇంటర్వ్యూలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. పోప్, ట్రంప్ మధ్య తలెత్తిన ఘర్షణను నివారించేందుకు విదేశాంగ మంత్రి మార్కో రుబియో ఇటీవల వాటికన్‌ను సందర్శించిన నేపథ్యంలో ట్రంప్ మరోసారి విమర్శలు చేయడంతో సమస్య మళ్లీ మొదటికొచ్చింది.

## డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొన్న బస్సు

**- 16మంది సజీవ దహనం**



ప్రయాణికులతో వెళ్తున్న బస్సు, డీజిల్ ట్యాంకర్ ఢీకొన్న ఘటనలో 16మంది సజీవ దహనమయ్యారు. మంటల్లో రెండు వాహనాలు పూర్తిగా కాలిపోయాయి. మరికొందరికి కాలిన గాయాలయ్యాయి. ఇండోనేషియాలోని సుమత్రా ద్వీపంలో ఈ సంఘటన జరిగింది. బుధవారం ఉత్తర మూసి రావాస్ రీజెన్సీలో ప్రయాణికుల బస్సు, డీజిల్ ట్యాంకర్ ఢీకొన్నాయి. మంటలు చెలరేగడంతో రెండు వాహనాలు పూర్తిగా కాలిపోయాయి. కాగా, బస్సులో ప్రయాణిస్తున్న వారిలో 14మంది ప్రయాణికులు, ఆయిల్ ట్యాంకర్‌లోని ఇద్దరు వ్యక్తులు సజీవ దహనమయ్యారు. బస్సులోని మరో నలుగురికి కాలిన గాయాలయ్యాయి. వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్టు అధికారులు తెలిపారు. బస్సు టైర్ పేలడంతో డ్రైవర్ దానిపై నియంత్రణ కోల్పోయినట్టు తెలుస్తోంది. డీజిల్ ట్యాంకర్‌ను ఆ బస్సు ఢీకొట్టడంతో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకున్నట్టు స్థానికులు చెబుతున్నారు.

## ‘ట్రంప్ ఆంక్షలు వ్యక్తిగతమే’




అమెరికాలోకి వలసలపై ఉక్కుపాదం మోపుతూ.. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కఠిన నిర్ణయాలు తీసుకున్న విషయం తెలిసిందే. ట్రంప్ వలస విధానాలపై చాలామంది అమెరికన్లు అసంతృప్తితో ఉన్నారు. ఆయన చేపట్టిన వలస విధానాలు వ్యక్తిగతమేనని భావిస్తున్నారు. ఒకప్పుడు వలసదారులకు గొప్పదేశంగా ఉన్న అగ్రరాజ్యం ఇకపై ఆవిధంగా ఉండబోదని భావిస్తున్నారు. అక్రమ వలసల పేరుతో ట్రంప్ తీసుకుంటున్న కఠిన చర్యలు చాలా దూరం వెళ్లాయని అభిప్రాయపడుతున్నారు. అమెరికాలో ఏపీ–ఎన్ఐఆర్ సీ ఇటీవల నిర్వహించిన పోల్‌లో ఈ విషయం వెల్లడైంది. ట్రంప్ చర్యలవల్ల తమకు తెలిసిన ఎందరో వలసదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్టు పలువురు అమెరికన్లు పేర్కొన్నారు. ఇంటినుంచి బయటకు రావడానికి కూడా భయపడుతున్నారని తెలిపారు. భవిష్యత్తులో అమెరికా తిరిగి వలసవాదులను ఆదరించినా.. ట్రంప్ విధానాల వల్ల దేశానికి కలిగిన నష్టాన్ని పూడ్చడానికి చాలా ఏళ్లు పట్టే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. వలసలకు వ్యతిరేకంగా రూపొందించిన విధానాల్లో భాగంగా నైపుణ్యం గల విదేశీయులను తిరిగి వారి స్వదేశాలకు పంపుతున్నారని.. దీనివల్ల దేశాభివృద్ధి నెమ్మదించే అవకాశం ఉందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు. మరోవైపు అమెరికాలోని వలసదారుల సంతానానికి దేశ పౌరసత్వం ఇవ్వకూడదనే ట్రంప్ నిర్ణయాన్ని కొందరు వ్యతిరేకిస్తుండగా.. మరికొందరు మాత్రం సమర్థిస్తున్నారు.

## అమెరికా నౌకలపైకి డాల్ఫిన్లు!?

**అవకాశాలను పరిశీలిస్తున్నామంటున్న ఇరాన్**



అమెరికా–ఇరాన్ మధ్య ఉద్రిక్త వాతావరణం కొనసాగుతోంది. హర్మూజ్ జలసంధిలో చిక్కుకుపోయిన వాణిజ్య నౌకలను సురక్షితంగా బయటకు తీసుకొచ్చేందుకు తమ యుద్ధనౌకలు జలసంధిలోకి వెళతాయని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై ఇరాన్ ఆగ్రహం వ్యక్తంచేసింది. ఈ క్రమంలో అగ్రరాజ్య యుద్ధ నౌకలపైకి మైన్లను మోసుకెళ్లే డాల్ఫిన్లను ప్రయోగించే అవకాశాన్ని పరిశీలిస్తున్నామని ఇరాన్ అధికారిక వర్గాలు వెల్లడించాయి. ఈ ప్రకటన ప్రపంచ దేశాలను ఆశ్చర్యానికి గురిచేసింది. చివరకు దానిపై అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ స్పందించాల్సి వచ్చింది. అమెరికా వద్ద కామికాజి డాల్ఫిన్లు (ఆత్మాహుతి డాల్ఫిన్లు) ఉన్నాయా..? లేదా..? అనే అంశాన్ని తాను కచ్చితంగా చెప్పలేనని హెగ్సెత్ వెల్లడించారు. అయితే, ఇరాన్ వద్ద మాత్రం అలాంటివి ఏవీ లేవని చెప్పారు. మరోవైపు చైర్మన్ ఆఫ్ జాయింట్ చీఫ్స్ ఆఫ్ స్టాఫ్ జనరల్ డాన్ కెయిన్ మీడియాతో మాట్లాడుతూ.. ఈ కథనాలను తోసిపుచ్చారు.

**డాల్ఫిన్లపైనే చర్చ ఎందుకు..?**

ప్రతిధ్వనుల సాయంతో నీటి అడుగున వస్తువుల జాడను (సోనార్) డాల్ఫిన్లు స్పష్టంగా గుర్తించగలవు. ఈ సహజ లక్షణం కారణంగా శత్రువులు నీటి అడుగున దాడికి వినియోగించే వస్తువులు ఏమైనా పెట్టి ఉంటే వాటిని వెంటనే పసిగట్టగవు. డాల్ఫిన్‌లకు ఇటువంటి వాటిపై శిక్షణ ఇవ్వడమే కాకుండా ప్రత్యేకంగా రూపొందించిన పరికరాలు, కెమెరాలను అమర్చి సముద్రం అడుగున పరిస్థితులను పర్యవేక్షించవచ్చు. తద్వారా శత్రువుల కదలికలను ముందుగానే గుర్తించే ఆస్కారం ఉంటుంది.

## జార్జియా మెలోని ఫైర్

**సోషల్ మీడియాలో ఫేక్ ఇమేజ్‌లతో ఇబ్బంది**



కృత్రిమ మేధతో పెను ప్రమాదం ఉన్నట్టు ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీ వార్నింగ్ ఇచ్చారు. ఏఐ టెక్నాలజీతో సమాచారాన్ని దుర్వినియోగం చేస్తున్నారని, ఇక నకిలీ ఫోటోలను కూడా షేర్ చేస్తున్నారని పేర్కొన్నారు. జార్జియా మెలోనీ లోదుస్తులు ధరించినట్టుగా ఉన్న కొన్ని ఫోటోలు ఇటీవల ఆన్‌లైన్‌లో వైరల్ అయ్యాయి. ఈ నేపథ్యంలో ఇటలీ ప్రధాని సీరియస్ అయ్యారు. ఆమె ఓ స్టేట్మెంట్ రిలీజ్ చేశారు. ఏఐ టెక్నాలజీతో తయారు చేసిన అనేక ఫేక్ ఇమేజ్‌లు ఆన్‌లైన్‌లో వ్యాప్తి అవుతున్నాయని, ఇవే వాస్తవమైన ఫోటోలు అని రాజకీయ ప్రత్యర్థులు ప్రచారం చేస్తున్నారని ఆమె ఆరోపించారు. అయితే ఏఐ వల్ల ఉన్న ప్రమాదాలను ఎత్తిచూపేందు కు స్వయంగా తన ఎక్స్ అకౌంట్‌లో ఓ నకిలీ ఫోటోను జార్జియా మెలోనీ పోస్టు చేశారు. టెక్నాలజీని దుర్వినియోగం చేసి ఇలాంటి ఫోటోలను రూపొందిస్తున్నట్టు ఆమె పేర్కొన్నారు. ఇది వ్యక్తిగత దాడి కన్నా ఎక్కువ ప్రమాదకర అంశమని తన వార్నింగ్‌లో పేర్కొన్నారు. ఏఐ ఆధారిత డీప్‌ఫేక్‌లతో చాలా ప్రమాదం ఉందని, ఆ విధానంతో ఎవరినైనా మోసం చేయవచ్చు అని, తలకిందలు చేయవచ్చు అని, ఎవరినైనా దాడి చేయవచ్చు అని ఆమె అన్నారు. ఇలాంటి సమస్యలు ఉత్పన్నమైనప్పుడు, తనను తాను సమర్థించుకోగలను. కానీ ఈ పొజిషన్ అందరికీ ఉండదని ఆమె అన్నారు. ఆన్‌లైన్ కాంటెంట్‌ను షేర్ చేస్తున్న సమయంలో అప్రమత్తంగా వ్యవహరించాలని ఆమె సూచించారు. నమ్మడానికి ముందు వెరిఫై చేసుకోవాలని, ఆ తర్వాత షేర్ చేసే ముందు మరోసారి ఆలోచించాలని, ఇలాంటి రూల్ పెట్టుకోవాలని జార్జియా మెలోనీ అన్నారు.

# ప్లే ఆఫ్స్ వేదికలు ప్రకటించిన బీసీసీఐ


ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026 ఉత్సాహభరితంగా కొనసాగుతోంది. ఇప్పటికే సగానికి పైగా మ్యాచ్‌లు ముగిశాయి. ఈ నేపథ్యంలో ఈ సీజన్‌కు సంబంధించి ప్లే ఆఫ్స్ మ్యాచ్‌ల వేదికలను బీసీసీఐ బుధవారం అధికారికంగా ప్రకటించింది. దీంతోపాటు ఫైనల్ పోరుకు బెంగళూరు కాకుండా.. గుజరాత్‌లోని అహ్మదాబాద్‌ను వేదికగా చేస్తూ ప్రకటన విడుదల చేసింది. దీంతో ఫైనల్ మ్యాచ్ వేదికపై కొనసాగుతోన్న అనిశ్చితికి బ్రేక్ పడినట్లు అయింది. ఈసారి దక్షిణ భారతంలో ఒక్క నాకౌట్ మ్యాచ్ నిర్వహణకు కూడా అవకాశం లేకుండా పోయింది. ప్లే ఆఫ్స్ మ్యాచ్‌లకు రెండు వేదికలను మాత్రమే బీసీసీఐ కేటాయించింది. మే 24తో లీగ్ స్టేజ్ మ్యాచ్‌లు ముగియనున్నా యి. 'ఫైనల్ పోరుకు తొలుత బెంగళూరును నిర్ణయించారు. అయితే మా నిర్దేశిత మార్గదర్శకాలు, నిబంధనల పరిధికి లోబడే లా లోకల్ అసోసియేషన్, అధికారుల రిక్వైర్‌మెంట్స్ లేకపోవడంతో వేదికను అహ్మదాబాద్‌కు మార్చడం జరిగింది' అని బీసీసీఐ పేర్కొంది. లీగ్ స్టేజ్ ముగిసే సరికి పాయింట్ల పట్టికలో టాప్ 4లో ఉన్న జట్లు ప్లే ఆఫ్స్‌లో తలపడతాయి. తొలి రెండు స్థానాల్లోని జట్లు మొదటి క్వాలిఫయర్ ఆడతాయి. అందులో గెలిచిన జట్టు నేరుగా ఫైనల్‌కు చేరుకుంటుంది. ఓడిన టీమ్‌కు మరో అవకాశం ఉంటుంది. మూడు, నాలుగు స్థానాల్లో ఉండే జట్లు ఎలిమినేటర్‌లో తలపడతాయి. అందులో గెలిచిన జట్టు రెండో క్వాలిఫయర్‌కు అర్హత సాధిస్తుంది. క్వాలిఫయర్ 1లో ఓడిన జట్టుతో ఎలిమినేటర్ విజేత ఢీ కొడుతుంది. ఇందులో గెలిచిన జట్టు ఫైనల్‌కు చేరుకుంటుంది. అక్కడ ఎవరైతే విజయం సాధిస్తారో ఐపీఎల్ 2026 కప్పు వారి సొంతమవుతుంది.

**షెడ్యూల్ వివరాలు**

క్వాలిఫయర్ 1 మ్యాచ్ ధర్మశాలలో మే 26, ఎలిమినేటర్ మ్యాచ్ చండీగఢ్‌లో మే 27, క్వాలిఫయర్ 2 మ్యాచ్ చండీగఢ్‌లో మే 29, ఫైనల్ మ్యాచ్ అహ్మదాబాద్ నరేంద్రమోదీ స్టేడియంలో మే 31న జరగనున్నాయి.



## ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్.. అగ్రస్థానంలోనే అభిషేక్ శర్మ



*టీ20 ర్యాంకింగ్స్ జాబితాను ఐసీసీ తాజాగా విడుదల చేసింది. టీమిండియా విధ్వంసకర బ్యాటర్ అభిషేక్ శర్మ తన ఆధిపత్యాన్ని కొనసాగిస్తున్నాడు. టీ20 ప్రపంచ కప్ 2026 తర్వాత ఒక్క మ్యాచ్ కూడా ఆడకపోయినప్పటికీ.. 875 పాయింట్లతో తన అగ్రస్థానాన్ని నిలబెట్టుకున్నాడు. అయితే మరో స్టార్ బ్యాటర్ ఇషాన్ కిషన్ రెండో స్థానానికి ఎగబాకాడు. దేశవాళీల్లో సత్తా చాటి టీమిండియాలో అవకాశం దక్కించుకున్న ఇషాన్.. అద్భుత ప్రదర్శనలు చేస్తూ వస్తోన్న సంగతి తెలిసిందే. 871 పాయింట్లతో ఇషాన్ రెండో స్థానంలో కొనసాగుతున్నాడు. అయితే అభిషేక్ కంటే కేవలం 4 పాయింట్లు తేడాతోనే ఉండటం విశేషం. పాకిస్థాన్ బ్యాటర్ ఫర్హాన్(848), ఇంగ్లండ్ ప్లేయర్ ఫిల్ సాల్ట్(792) మూడు, నాలుగో స్థానాల్లో ఉన్నారు. అయితే టాప్ 8 స్థానాల్లో ఎలాంటి మార్పు లేకపోవడం గమనార్హం. శ్రీలంక బ్యాటర్ నిశాంక(766), టీమిండియా ప్లేయర్ తిలక్ వర్మ(742), సూర్యకుమార్ యాదవ్(722), బట్లర్(716) ఆ తర్వాతి స్థానాల్లో కొనసాగుతున్నారు. ఇక న్యూజిలాండ్‌తో టీ20 సిరీస్‌లో బంగ్లా ఆటగాళ్లు అద్భుత ప్రదర్శనలు చేసిన సంగతి తెలిసిందే. దీంతో వారు ర్యాంకింగ్స్‌లో మెరుగైన స్థానాలకు చేరుకున్నారు. ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌గా నిలిచిన తౌహిద్ హృదయ్ రెండు స్థానాలు ఎగబాకి 37వ ర్యాంక్‌కు చేరాడు. బంగ్లా జట్టు కెప్టెన్ లిట్టన్ దాస్ కూడా ఒక స్థానం మెరుగుపర్చుకున్నాడు.*

**బౌలింగ్ విభాగంలో రషీద్‌ఖాన్**

*ఐసీసీ విడుదల చేసిన టీ20 ర్యాంకింగ్స్ జాబితాలో బౌలింగ్ విభాగంలో టాప్ 11 స్థానాల్లో ఎలాంటి మార్పు లేదు. ఆఫ్ఘానిస్థాన్ స్టార్ బౌలర్ రషీద్ ఖాన్ 753 పాయింట్లతో అగ్రస్థానంలో ఉన్నాడు. ఆ తర్వాతి స్థానాల్లో వరుణ్ చక్రవర్తి(740), అబ్రార్ అహ్మద్(736), ఆదిల్ రషీద్(721), బుమ్రా(702) కొనసాగుతు న్నారు. బంగ్లా బౌలర్ మహెది హసన్ 17వ స్థానానికి ఎగబాకా డు. న్యూజిలాండ్ బౌలర్ బెన్ సీర్స్ పది స్థానాలు మెరుగు పర్చుకుని 51వ స్థానానికి చేరుకున్నాడు. ఇష్ సోథీ నాలుగు స్థానాలు ఎగబాకి 88వ స్థానానికి చేరాడు.*

# ముంబై జట్టుతో కలవని హార్దిక్ పాండ్య

**కెప్టెన్సీపై వేటు పడిందా?**

ఐపీఎల్ 2026లో ముంబై ఇండియన్స్ పరిస్థితి సంక్లిష్టంగా మారింది. ఈ క్రమంలో మరో వార్త సోషల్ మీడియాలో సంచల నంగా మారింది. రోహిత్ శర్మను తప్పించి హార్దిక్ పాండ్యకు ఎంఐ కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించినప్పటి నుంచి జట్టు ప్రదర్శన అత్యం త దారుణంగా పడిపోయిన సంగతి తెలిసిందే. దీంతో హార్దిక్‌పై తీవ్ర స్థాయిలో విమర్శలు వచ్చాయి. ఈ సీజన్‌లోనూ ఆడిన పది మ్యాచుల్లో కేవలం మూడింట్లో గెలిచిన ఎంఐ.. పాయింట్ల పట్టికలో 9వ స్థానంలో ఉంది. గత మ్యాచ్‌లో అనారోగ్యం కారణంగా హార్దిక్ ఆటకు దూరమయ్యాడు. అతడి స్థానంలో సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్సీ చేశాడు. పాండ్య గైర్హాజరీలో ఆడిన తొలి మ్యాచులోనే ముంబై అద్భుత విజయం సాధించింది. రోహిత్ శర్మ సూపర్ ఇన్నింగ్స్‌తో జట్టును గెలిపించాడు. సూర్య కెప్టెన్సీ కూడా ఆకట్టుకుంది. దీంతో సూర్యనే ఎంఐ కెప్టెన్‌గా కొనసాగిం చాలనే డిమాండ్లు మొదలైన వేళ..



మరో వార్త చర్చనీయాంశమైం ది. రాయ్‌పూర్ వేదికగా మే 10న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తో ఎంఐ తలపడనుంది. అందులో భాగంగా రాయ్‌పూర్ వెళ్లేందు కు ముంబై ఆటగాళ్లు ఎయిర్‌పోర్ట్‌కు చేరుకున్నారు. కానీ అందులో హార్దిక్ పాండ్య కనిపించలేదు. అతడు ఎప్పుడు జట్టుతోపాటు కలుస్తాడనే దానిపై స్పష్టత లేదు. దీంతో హార్దిక్ కెప్టెన్సీపై వేటు పడిందా? అనే చర్చ మొదలైంది. కెప్టెన్‌గానే కాకుండా ఆటగాడి గా హార్దిక్ పాండ్య పేలవ ప్రదర్శన చేశాడు. ఇప్పటి వరకు ముంబై ఆడిన పది మ్యాచుల్లో తొమ్మిదిం టికి పాండ్య కెప్టెన్. అతడి సారథ్యంలో ఎంఐ కేవలం రెండు మ్యాచుల్లోనూ గెలిచింది. ఇక బ్యాటర్‌గానూ 146 పరుగులు చేయగా.. బౌలింగ్‌లో కేవలం నాలుగే వికెట్లు తీశాడు. దీంతో అతడిపై విమర్శలు, ఒత్తిడి ఒకేసారి పెరిగిపోయాయి. మరోవైపు సూర్య జట్టు పగ్గాలు చేపట్టిన తొలి మ్యాచులోనూ భారీ లక్ష్యాన్ని ఎంఐ ఛేదించేసింది. దీంతో పాండ్యను ఇప్పటికే సారథ్యం నుంచి ముంబై మేనేజ్‌మెంట్ పక్కన పెట్టిందనే వాదన కూడా ఉంది. ఆర్సీబీతో మ్యాచ్‌కు ఇంకా నాలుగు రోజుల సమయం ఉంది. అప్పటికైనా గాయం నుంచి కోలుకుని ఎంఐతో హార్దిక్ చేరాలని అభిమానులు కోరుకుం టున్నారు.

# భారత టీ20 జట్టులో వైభవ్ సూర్యవంశీ!

యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ ఐపీఎల్ 2026లో అద్భుత ప్రదర్శనలు కనబరుస్తున్నాడు. ప్రపంచ మేటి బౌలర్లను కూడా తొలి బంతి నుంచే అటాక్ చేస్తూ సిక్సర్లతో విరుచుకుపడు తున్నాడు. అయితే వైభవ్ సూర్యవంశీని టీమిండియాలోకి తీసుకోవాలంటూ గత కొద్ది రోజులుగా డిమాండ్లు వినిపిస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో వెస్టిండీస్ దిగ్గజ బౌలర్, ప్రముఖ వ్యాఖ్యాత ఇయాన్ బిషప్ భారత ద్వితీయ శ్రేణి టీ20 భారత జట్టును ఎంచుకున్నాడు. అందులో వైభవ్ సూర్యవంశీకి ఓపెనర్‌గా చోటు ఇచ్చాడు. ఐపీఎల్ 2026లో రాజస్థాన్ రాయల్స్ తరఫున అద్భుతంగా రాణిస్తోన్న యశస్వి జైస్వాల్‌ను పక్కన పెట్టి వైభవ్‌ను ఎంచుకోవడం విశేషం. వైభవ్‌తో పాటు ఓపెనర్‌గా స్టార్ బ్యాటర్ శుభ్‌మన్ గిల్‌కు బిషప్ ఛాన్స్ ఇచ్చాడు. బ్యాకప్ ఓపెన ర్‌గా పంజాబ్ కింగ్స్ విధ్వంసకర ప్లేయర్ ప్రభ్‌సిమ్రన్ సింగ్‌కు చోటు దక్కింది. ఈ సందర్భంగా బిషప్ మాట్లాడాడు. 'నా జట్టులో ముగ్గురు ఓపెనర్లను తీసుకుంటాను. లెఫ్ట్- రైట్ కాంబినేషన్ కోసం వైభవ్ సూర్యవంశీని ఎంపిక చేస్తాను. అతడు అంతర్జాతీయ క్రికెట్ అరంగేట్రానికి సిద్ధంగా ఉన్నాడని నమ్ముతున్నాను. ఇక మిడిలార్డర్‌లో శ్రేయస్ అయ్యర్, దేవదత్ పడిక్కల్, రజత్ పాటీ దార్ వంటి స్టార్ ప్లేయర్లు సరిగ్గా సరిపోతారు. ఆల్‌రౌండర్లలో కృనాల్ పాండ్య, నితీశ్‌కుమార్ రెడ్డి, బౌలర్లలో భువనేశ్వర్ కుమార్, ప్రిన్స్ యాదవ్, మొహ్సిన్ ఖాన్, ప్రసిద్ధ్ కృష్ణ, చాహ ల్‌ను ఎంపిక చేస్తాను' అని బిషప్ తెలిపాడు.

**ఐర్లాండ్ టూర్‌కు వైభవ్!**

ఐపీఎల్ 2026 తర్వాత భారత జట్టు ఐర్లాండ్ పర్యటనకు వెళ్లనుంది. అక్కడ రెండు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో తలపడనుం ది. ఈ సిరీస్‌లో సీనియర్ ప్లేయర్లకు బీసీసీఐ విశ్రాంతి ఇవ్వ నున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో వైభవ్ సూర్యవంశీ, ప్రియాంశ్ ఆర్య వంటి యువ ప్లేయర్లకు భారత జట్టులో చోటు దక్కే అవకాశం ఉంది. ఇదిలా ఉంటే, యువ ప్రతిభను వెలుగు లోకి తెచ్చేందుకు బీసీసీఐ.. రెండు టీ20 జట్లను తయారు చేయనున్నట్లు వార్తలు వస్తోన్న సంగతి తెలిసిందే.



# తక్కువ ఫీజుతో క్రీడల్లో శిక్షణ.. కేవీబీఎస్‌లో వేసవి శిబిరం ప్రారంభం

హైదరాబాద్: తక్కువ ఫీజుతో ఆయా క్రీడల్లో తర్ఫీదు ఇచ్చేందుకు తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ కృషి చేస్తోంది. ఇందు లో భాగంగానే కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియంలో 45 రోజుల పాటు నిర్వహించే వేసవి శిక్షణ శిబిరాన్ని ఏప్రిల్ 24న ప్రారంభించింది. ఉదయం 6 నుంచి 9 గంటల వరకు, సాయంత్రం 4 నుంచి 7 గంటల వరకు కోచ్‌లు అందుబాటులో ఉంటున్నారు. ఈ శిబిరానికి తల్లిదండ్రులు, విద్యార్థుల నుంచి అనూహ్య స్పందన వస్తోంది. ఒక్కో క్రీడలో 50 నుంచి 60 మందికిపైగా విద్యార్థులు ఇప్పటికే శిక్షణ తీసుకుంటున్నారు.

**ఆటలకు ఫీజుల వివరాలు ఇలా..**

బాస్కెట్ బాల్ రూ.2 వేలు, బ్యాడ్మింటన్ రూ.2,500, కరాటే రూ.500,



కుస్తీ రూ.500, స్కేటింగ్ రూ.2 వేలు, బాక్సింగ్ 500, జిమ్నాస్టిక్ 500, టేబుల్ టెన్నిస్ రూ.2 వేలు(ఈ ఆటకు కోచ్ అందుబాటులో లేదు). పిల్లలను స్టేడి యానికి తీసుకొస్తున్న తల్లిదండ్రుల కోసం స్పోర్ట్స్ అథారిటీ యోగా, జుంబ డ్యాన్స్, మ్యూజిక్ డ్యాన్స్‌లను అందుబాటులో ఉంచింది.

# సామ్ ప్రాజెక్టుపై కొత్త అప్డేట్

స్టార్ బ్యూటీ సమంతనుంచి తెలుగులో ప్రాజెక్టు కోసం ఆమె అభిమానులు చాలాకాలంగా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. అయితే సామ్ నటించిన ఆ సినిమానే 'మా ఇంటి బంగారం'. తన భర్త రాజ్ నిడుమోరు కథతో దర్శకురాలు నందినిరెడ్డి తెరకెక్కించిన సాలిడ్ యాక్షన్, ఫ్యామిలీ ఎంటర్టైనర్‌ని మేకర్స్ ఇదివరకే మే 15కి లాక్ చేసిన సంగతి తెలిసిందే. కానీ సమయం దగ్గరకి వస్తున్నప్పటికీ చిత్ర యూనిట్‌నుంచి ఎలాంటి మూమెంట్ కనిపించడం లేదు. దీంతో సినిమా వాయిదా పడొచ్చు అనే టాక్ వినిపించింది. అయితే ఇప్పుడు అఫీషియల్‌గా సినిమా వాయిదా కన్ఫర్మ్ అయ్యిపోయింది. దీనితో కొత్త డేట్‌గా మేకర్స్ జూన్ 19న సినిమా వస్తున్నట్టు టాక్. ఇక దీనిపై అధికారిక క్లారిటీ అతి త్వరలోనే రానుంది. ఇక ఈ చిత్రానికి సంతోష్ నారాయణన్ సంగీతం అందిస్తుండగా శ్రీముఖి, సత్యరాజ్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. అలాగే సమంతానే ఈ సినిమాకి నిర్మాణం వహించింది.




# ఫస్ట్‌టైం.. అసౌకర్యం ఫీలయ్యాను



'చిన్నారి పెళ్లికూతురు' సీరియల్‌తో విశేష ఆదరణ దక్కించుకుని, 'ఉయ్యాలా జంపాలా', 'సినిమా చూపిస్త మావ'లాంటి సినిమాలతో అలరించిన నటి అవికా గోర్. కొత్త సినిమా 'అగ్లీ స్టోరీ'తో మరోసారి తెలుగు ప్రేక్షకులను పలకరించనున్నారు. బుధవారం నిర్వహించిన మూవీ ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో మాట్లాడుతూ.. కెరీర్‌లోనే తొలిసారి అసౌకర్యంగా ఫీలయ్యానని అన్నారు. ఈ సినిమాలోని పాత్రలను ఉద్దేశిస్తూ ఇలా మాట్లాడారు. "ఈ సినిమాలో నందు తన బెస్ట్ పెర్ఫామెన్స్ ఇచ్చారు. మేం ఆశించినట్టే.. ప్రేక్షకులు ద్వేషించేలా పాత్రలో జీవించారు. ఆయనతో కలిసి నటిస్తున్నప్పుడు ఆ క్యారెక్టర్‌ను నేనూ ద్వేషించా. నిజ జీవితంలో ఇలాంటి అనుభవాలు ఎవరో ఒకరికి ఎదురవుతూనే ఉంటాయి. ఈ సినిమాతో వాస్తవాన్ని తెరపైకి తీసుకొస్తున్నాం. వినోదమే ప్రధానంగా చాలా సినిమాలు వస్తుంటాయి. కొన్ని సందేశాత్మక చిత్రాలు రూపొందుతుంటాయి. మా సినిమాలో ఈ రెండూ ఉంటాయి. ఈ చిత్ర కథ, దర్శకుడిపై నాకు ఎంతో నమ్మకం ఉంది" అని పేర్కొన్నారు. నందు, అవికాగోర్, రవితేజ మహాదాస్యం ప్రధాన పాత్రల్లో ప్రణవ స్వరూప్ తెరకెక్కించిన ఈ రొమాంటిక్ సైకలాజికల్ థ్రిల్లర్ మూవీ మే 22న విడుదల కానుంది.

# సినిమా.. ఫుల్ ఎంటర్‌టైనింగ్

లావణ్య త్రిపాఠి టైటిల్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం సతీలీలావతి. తాతినేని సత్య దర్శకుడు. మే 8న సినిమా విడుదలవుతున్న నేపథ్యంలో.. ప్రమోషన్స్‌లో భాగంగా లావణ్య త్రిపాఠి అనేక విషయాలు మీడియాకు షేర్ చేశారు. "సతీ లీలావతి"ని ఇప్పటికే చూశా. సినిమాపై నాకు నమ్మకముంది. ప్రేక్షకులు ఎలాంటి ఫలితాన్నిస్తారో చూడాలి. సినిమా షూటింగ్ టైంలో నేను ప్రెగ్నెంట్. టీం ఇచ్చిన సపోర్ట్‌తో సులభంగా షూటింగ్ పూర్తి చేశాను. కానీ –ఈసారి అలాంటి పరిస్థితుల్లో మాత్రం షూటింగ్స్‌కు బ్రేక్ ఇస్తా"నన్నారు. సతీలీలావతిలో డైరెక్టర్ రోల్‌లో కనిపిస్తానని.. సినిమా చాలా ఎంటర్‌టైనింగ్‌గా సాగుతుందని చెప్పారు



లావణ్య త్రిపాఠి. సతీ లీలావతిలో చూపించినట్టుగా రిలేషన్స్ బయటిప్రపంచంలో ఉండవు. అలాంటి పరిస్థితి ఏ మహిళకు రాకూడదు. నేను ప్రెగ్నెంట్ కదా అని మూవీ స్క్రిప్ట్‌లో ఎలాంటి మార్పులు చేయలేదు. కానీ యాక్షన్ సీక్వెన్స్‌లో మార్పులు చేశారు. తొలిసారి నేను యాక్షన్ సీక్వెన్స్ చేశాను. సినిమాలో కాలితో కొట్టే సీన్ ఒకటి చేసినప్పుడు ఇబ్బందిగా అనిపించిందని చెప్పుకొచ్చింది. సీనియర్ నరేశ్, వీటీవీ గణేశ్ అద్భుతమైన పాత్రలు పోషించారు. వినోదాత్మకంగా ఉంటుంది. ఈమూవీని కమల్ హాసన్ సతీ లీలావతితో పోల్చలేం కానీ ఎంటర్‌టైనింగ్‌గా సాగుతుంది అన్నారు లావణ్య. సతీలీలావతి చిత్రాన్ని దుర్గాదేవి పిక్చర్స్, ట్రియో స్టూడియోస్ బ్యానర్లపై నాగమోహన్ బాబు ఎం, రాజేష్ టి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. మిక్కీ జె మేయర్ సంగీత దర్శకుడు.

# 'సియోన్'నుంచి భాగ్యశ్రీ



కోలీవుడ్ స్టార్ హీరో శివకార్తికేయన్ కథానాయకుడిగా నటిస్తున్న ప్రతిష్టాత్మ క చిత్రం 'సియోన్' నుంచి తాజాగా అదిరిపోయే అప్‌డేట్ వచ్చింది. చిత్రం లో కథానాయికగా నటిస్తున్న భాగ్యశ్రీ బోర్సే పుట్టినరోజు పురస్కరించుకుని, చిత్ర బృందం ఆమెకు శుభాకాంక్షలు తెలుపుతూ స్పెషల్ ఫస్ట్ లుక్ పోస్టర్ విడుదల చేసింది. పోస్టర్‌లో భాగ్యశ్రీ అచ్చమైన గ్రామీణ యువతిగా, నీలి రంగు చుడిదార్ ధరించి, నుదుట కుంకుమ, జడలో మల్లెపూలతో ఎంతో సహజంగా కనిపిస్తోంది. ముఖ్యంగా ఆమె చేతిలో నెమలి ఈక పట్టుకుని సీరియస్ లుక్‌తో ఎవరినో హెచ్చరిస్తు న్నట్టుగా ఉన్న హావభావాలు సినిమాపై ఆసక్తిని పెంచుతున్నాయి. గాజుల దుకాణం నేపథ్యంలో ఉన్న ఈ లుక్ చూస్తుంటే ఇది పక్కా విలేజ్ బ్యాక్‌డ్రాప్ మాస్ ఎంటర్‌టైనర్ అని స్పష్టమవు తోంది.లెజెండరీ నటుడు కమల్‌హాసన్ తన సొంతబ్యానర్ రాజ్‌కమల్ ఫిలిమ్స్ ఇంటర్నేషనల్‌పై ఆర్ మహేంద్రన్‌తో కలిసి నిర్మిస్తున్న చిత్రా నికి శివకుమార్ మురుగేశన్ దర్శ కత్వం వహిస్తున్నారు. స్టార్ కంపోజర్ సంతోష్ నారాయణన్ సంగీతం అందిస్తున్న చిత్రం.. శివ కార్తికేయన్ కెరీర్‌లో మరో విభిన్నమైన ప్రయత్నం గా నిలవనుంది. తెలుగులో 'మిస్టర్ బచ్చన్' సినిమాతో గుర్తింపు పొందిన భాగ్యశ్రీ బోర్సేకు ఇది కోలీవుడ్‌లో భారీ ప్రాజెక్ట్ కాగా, ఈ చిత్రం 2026 అక్టోబర్‌లో ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశం ఉంది.

# బాలయ్యతో బాలన్ జోడీ

నందమూరి బాలకృష్ణ, స్టార్ డైరెక్టర్ కొరటాల శివ కాంబినేషన్‌లో రూపొందుతున్న భారీ యాక్షన్ ఎంట ర్టైనర్ ఎన్బీకె 112గురించి ఆసక్తికరమైన వార్త ఫిలిం నగర్ వర్గాల్లో చక్కర్లు కొడుతోంది. ఈ చిత్రంలో పవర్ ఫుల్ పాత్ర కోసం బాలీవుడ్ నటి విద్యాబాలన్‌ను సంప్ర దించినట్టు తెలుస్తోంది. గతంలో 'ఎన్టీఆర్ బయో పిక్' (కథానాయకుడు, మహానాయకుడు) చిత్రాలలో బసవతా రకం పాత్రలో బాలయ్య సరసన మెరిసిన విద్యా బాలన్, దాదాపు ఏడేళ్ల విరామం తర్వాత మళ్లీ ఆయనతో స్క్రీన్ షేర్ చేసుకోబోతుండటం విశేషం. ఈ సినిమాలో మాఫి యా నేపథ్యంలో సాగే ఒక హై-వోల్టేజ్ ఫ్లాష్‌బ్యాక్ ఎపి సోడ్ ఉంటుందని, అందులో బాలయ్య 'ఊరమాస్' అవ తారంలో కనిపిస్తారని సమాచారం. ఆ ఎపిసోడ్‌లో ఆయ నకు జోడీగా విద్యాబాలన్ పాత్ర అత్యంత కీలకంగా ఉంటుందని టాక్. యువసుధ ఆర్ట్స్ బ్యానర్‌పై నిర్మితమ వుతున్న చిత్రానికి అనిరుధ్ రవిచందర్ సంగీతాన్ని అంది స్తుండగా,బాలీవుడ్ నటుడు సంజయ్‌దత్ విలన్ పాత్రలో నటిస్తున్నట్టు సమాచారం.ఈ ఏడాది ఆగస్టులో షూటింగ్ ప్రారంభించి, 2027 సంక్రాంతి కానుకగా ఈ సినిమా ను విడుదల చేసేందుకు చిత్ర బృందం ప్లాన్ చేస్తోంది.





# ఎల్లమ్మకు మృణాల్ ఓకే చెప్తుందా?

సంగీత దర్శకుడు దేవిశ్రీ ప్రసాద్ ప్రధాన పాత్రలో 'బలగం' ఫేం వేణు ఎల్దండి తెరకెక్కిస్తోన్న చిత్రం 'ఎల్లమ్మ'. ప్రముఖ నిర్మాత దిల్ రాజు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సినిమాకు సంబంధించిన ఓ తాజా అప్డేట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇందులో కథానాయికగా మృణాల్ ఠాకూర్ నటించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. గతంలో దేవిశ్రీకి జోడీగా సాయిపల్లవి, కీర్తి సురేశ్ నటిస్తారని జోరుగా ప్రచారం జరిగింది. ఇప్పుడు తెరపైకి మృణాల్ పేరు వచ్చింది. ప్రస్తుతం మేకర్స్ ఆమెతో చర్చలు జరుపుతున్నట్టు సమాచారం. ఒకవేళ ఆమె ఈ ప్రాజెక్టుకు గ్రీన్ సిగ్నల్ ఇస్తే, సినిమాపై అంచనాలు మరింత పెరుగుతాయి. మొదట 'ఎల్లమ్మ'లో హీరోలుగా నాని, నితిన్ పేర్లు వినిపించినప్పటికీ, చివరికి విభిన్నమైన పాత్ర కోసం డీఎస్పీని ఎంపిక చేశారు. ఈ సినిమాకు దేవిశ్రీనే స్వరాలు అందిస్తున్నారు. ఇప్పటికే సంక్రాంతికి విడుదలైన ఫస్ట్ గ్లింప్స్ ప్రేక్షకుల్లో అంచనాలు పెంచింది. త్వరలోనే ఇందులోని హీరోయిన్‌కు సంబంధించిన అధికారిక ప్రకటన రానుంది.

# నితిన్, రితిక జోడీగా...

టాలీవుడ్ యూత్ స్టార్ నితిన్ హీరోగా సాలిడ్ హిట్ కొట్టాలని చూస్తున్నాడు. తన గత చిత్రం తమ్ముడు డిజప్పాయింట్ చేయడంతో తరువాతి సినిమాల కోసం అభిమానులు ఎదురు చూడడం మధ్యలో నితిన్ పలు సినిమాలు వదిలేయడం జరిగిపోయాయి. అయితే ఫైనల్‌గా నితిన్‌నుంచి కొత్త సినిమా ఇప్పుడు అధికారికంగా ముహూర్త కార్యక్రమాలతో లాంఛ్ అయ్యింది.

నాగవంశీ, సాయి సౌజన్య నిర్మాతలుగా సోమశేఖర్, నారి సిరిస్వాద అనే కొత్త



దర్శకులతో నేడు మేకర్స్ ముహూర్త కార్యక్రమాలతో సినిమాని లాంచ్ చేసిన ఫోటోలు ఇపుడు వైరల్‌గా మారాయి. అంతేకాకుండా యంగ్ హీరోయిన్ రితికా నాయక్ కూడా ఇందులో పాల్గొనడంతో హీరోయిన్ ఎవరు అనేది కూడా తేలిపోయింది. ఇక ఈ చిత్రాన్ని మేకర్స్ మే రెండోవారం నుంచే పట్టాలెక్కినునున్నట్టు కూడా ఖరారు చేశారు. మరి ఇంత గ్యాప్ తర్వాత నితిన్ ఎలాంటి ట్రీట్ అందిస్తాడో చూడాలి.